సీఎం సభకు 'దొంతి' డుమ్మా..!

నవతెలంగాణ -వరంగల్



'ప్రజాపాలన' విజయోత్సవ సభకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి డుమ్మా కొట్టారని నర్సంపేట సీనియర్ కాంగ్రెస్ నాయకులు చర్చించు కుంటున్నారు. మంగళవారం హనుమకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రజాపాలన' విజయోత్సవ సభకు సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర యావత్ క్యాబినేట్ మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు హాజరైనా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాత్రం రాకపోవడంపై హాట్ టాపిక్ గా మారిందని గుసగుసలు వినిపిస్తున్నాయి. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మొదటి నుంచి రూటే సపరేట్ లా ముద్రను అడ్రస్‌గా చేసుకున్నారని అనుకునే వారు లేక పోలేదు. నాటి తెలుగు దేశం పార్టీ నుంచి కాంగ్రెస్ వరకు ఇతర అగ్ర నేతలకు భిన్నంగా తాను మాత్రమే ఎంచు కున్న దారిలో పయనించడం 'దొంతికే సాధ్యమైందనే అభిప్రాయాలు వ్యక్తమ వుతున్నాయి. సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు మార్లు వరంగల్ ఉమ్మడి జిల్లా పర్యటనకు వచ్చినా, ఏకంగా నర్సంపేట మీదుగా ప్రయాణించినా దొంతి బేఖాతర్ చేయడంపై అప్పట్లో చర్చనీయాంశమైంది. తాజాగా ఈరాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలనలో సంక్షేమానికి పెద్దపీట వేసి గత ప్రభుత్వానికి ధీటైన సమాధానం చెప్పేం దుకు నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సభకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గైర్హాజరు కావడం పట్ల సొంత పార్టీకి చెందిన కార్యకర్తలే జీర్ణించుకోలేక పోతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఇప్పటివరకు 'దొంతి' కలిసింది లేదు.. పలకరించింది లేదు.. కాంగ్రెస్‌కు జవసత్వాలు నింపి పదేండ్ల తర్వాత అధికారం లోకి తీసుకొచ్చేందుకు రేవంత్‌రెడ్డి చేసిన క్రియాశీలక పాత్ర అధిష్టానం గుర్తించి ఉద్దండులను కాదని సీఎం బాధ్యతలు అప్పగించింది.11 నెలల పాలనలో తనదైన ముద్రను వేసుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డిని సీనియర్ నేతలు, మంత్రులు ఫాలో అవుతూ ఇప్పటి వరకు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గ అభివృద్ధికి నిధులను తెచ్చుకోవడం కనిపిస్తుంది. వరంగల్ నగరం, సమీప పరకాల నియోజకవ ర్గానికి సీఎం నిధుల వర్షం కురిపించడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఈజిల్లాకు చెందిన మంత్రి కొండా సురేఖ, హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సీఎంతో సత్సంబంధాలు కొనసాగించడం ద్వారానే సాధ్యపడిందని చెప్పకనేచెప్పొచ్చు. సభకు నర్సంపేట నుంచి కార్యకర్తలు తరలి వెళ్లారు. అక్కడ తమ ఎమ్మెల్యే కాన రాకపోవడం వల్ల నియోజక అభివృద్ధి కుంటుపడుతుందేమోనని కాంగ్రెస్ నాయకుల్లో సంశయం కలుగుతుంది. సీఎం రేవంత్ రెడ్డితో మొదటి నుంచి దొంతి ఎడమొఖం, పెడమొహంగా వ్యవహరిస్తున్న తీరు నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం లేకపోలేదని పలువురు విశ్లేషిస్తున్నారు.

ధాన్యం రైతు దయనీయం..!

సగానికి తగ్గిన 'సన్నాల' దిగుబడి..
గిట్టుబాటు ధర కోసం ఎదురు చూపు
మిల్లుల కేటాయింపులో జాప్యం..
మార్కెట్‌లో ప్రారంభానికి నోచుకోని కొనుగోళ్లు..



నవతెలంగాణ-నర్సంపేట

సన్న రకం ధాన్యం పండించిన రైతు దయనీయ పరిస్థితి ఎదుర్కొంటున్నాడు..ప్రభుత్వ పిలుపుతో రైతులు గిట్టుబాటు వస్తుందనే ఆశతో దాదాపు 99శాతం సన్న రకం ధాన్యాన్ని పండించారు. డివిజన్‌లో 61,600ల ఎకరాల విస్తీర్ణంలో వరి పంటను సాగు అయింది. దాదాపు 33 రకాల సన్న దొడ్డు రకం ధాన్యాన్ని పండించారు. కాలం సహకరించక దిగుబడి సగానికి సగం తగ్గిపోయింది..మరో వైపు మార్కెట్‌లో గిట్టుబాటు ధర కొరవడి శ్రమకు తగిన ఫలితం చేతికొస్తుందో లేదో అనే దిగులు రైతులను వెంటాడుతుంది. ప్రభుత్వం 2023-2024 ఏడాదికి గాను మద్దతు ధర ఏ-గ్రేడ్ (సన్న రకం) పై క్వింటాపై రూ.2320, సాధారణ రకంపై రూ.2300 కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం సన్నాలపై అదనంగా రూ.500లు బోనస్‌గా ఇస్తామని ప్రకటించింది. కృష్ణా డెల్టాలో పంట సాగు కాక కిందటేడాది సన్న రకం ధాన్యంపై ఓపెన్ మార్కెట్‌లో రైతులకు ఓమోస్తారు ధర చేతికొచ్చింది. బోనస్ ప్రకటించడంతో ఈ సారి కూడా అదే తీరులో ఫలితం చేతికొస్తుందని రైతులు ఆశించారు. తీరా చూస్తే నవంబర్ మెదటి వారం వరకు కూడా నిరవధికంగా కురిసిన వర్షాల కారణంగా వరి పంట దిగుబడి సగానికి సగం పడిపడిపోయిందని రైతులు వాపోతున్నారు. ఎకరాకు సన్న రకం ధాన్యం 15 నుంచి 20 క్వింటాళ్ల వరకు చేతికి రావాల్సి ఉంది. ఈ సారి 12 క్వింటాళ్లకు మించి రావడం లేదని, తరుగు పేరిట తీసేస్తే ఇక 10 క్వింటాళ్లు మాత్రమే వస్తుందని చెప్పారు. పెరిగిన పెట్టుబడితో పోల్చితే అసలు కూడా చేతికొస్తుందనే నమ్మకం లేకుండా పోయిందని ద్వారకపేటకు చెందిన దొంగల మల్లయ్య అనే రైతు ఆందోళన వ్యక్తం చేశాడు.

అమ్మకానికి రైతుల ఎదురు చూపు..



కిందటేడాది ముందే వ్యాపారులు కొనుగోలు చేయడానికి ముందుకు రాగా బోనస్ ప్రకటనతో అధిక భాగం రైతులు ఐకేపీ, పీఏసీఎస్, రైతు సంఘాల కొనుగోలు సెంటర్‌లలో అమ్మకాలు చేసేందుకు ఎదురు చూస్తున్నారు. డివిజన్‌లో ఇప్పటి వరకు 71 కొనుగోలు సెంటర్‌ల కేటాయింపు ప్రకటించారు. 52 సెంటర్‌లలో కొనుగోళ్లు మందకోడిగా సాగుతున్నాయి. ఇప్పటి వరకు వ్యవసాయ మార్కెట్‌లో కొనుగోళ్లు ప్రారంభం కాలేదు. ఏరువాక ఎఫ్‌పోబీ రైతు సంఘానికి కొనుగోలు సెంటర్‌ను కేటాయించినట్లు తెలిసింది. మిల్లుల కేటాయింపుపై సివిల్ సప్లయ్ అధికారులు సెంటర్‌లు, మిల్లుల కేటాయింపులు చేయలేదు. కిందటి రెండేండ్లుగా చాల వరకు మిల్లర్లు బకాయి ఉన్నందున కేటాయి ంపులు చేయడం లేదని తెలిసింది. నెల రోజుల ముందే మేల్కోవాల్సిన సివిల్ సప్లయ్ అధికారులు ఇప్పటికీ ధాన్యం కొనుగోలు చేయడానికి తగిన చర్యలు చేపట్టకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ వ్యాప్తంగా కొద్ది రోజులుగా వరి కోతలు పుంజుకున్నాయి. సన్న రకం పంట అయినందున ప్రతి ఏటా నిర్ణీత గడువుకు ముందే ఈసారి పంట కోతలు మొదలయ్యాయి. దిగుబడిని రైతులు కళ్లాల్లో ఆరబోసి అమ్మకాల కోసం ఎదురు చూస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డు మొత్తంగా ధాన్యం రాసులతో నిండిపోయింది. ఇప్పటి వరకు కొనుగోలు ప్రారంభం కాకపోవడంతో దిగుబడిని కాపాడుకోవడం కోసం కంటి మీద కునుకు లేకుండా పోతుందని రైతులు వాపోతున్నారు. తనకు ఉన్న ఎకరం పొలంలో జైశ్రీరాం రకం సన్నాలు పండించి మార్కెట్‌కు తీసుకొచ్చానని ధాన్యం ఎండినా కొనుగోలు చేసే వారు లేకుండా పోయారని ద్వారకపేటకు చెందిన చెన్నబోయిన కృష్ణ అనే రైతు తెలిపాడు.ప్రభుత్వం రూ.500లు ఇచ్చినా ఫలితం లేకుండా పోతుందని ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ఓపెన్ మార్కెట్‌లో అమ్ముకుంటేనే కనీసం పెట్టిన పెట్టుబడులు మిగులుతాయనే భిన్న ఆశాభావం వ్యక్తం చేశాడు. ఓపెన్ మార్కెట్‌లో సన్న రకం బియ్యం క్వింటాకు రూ.6000లు పలుకుతున్నా ఆరుగాలం చమటోడ్చి పండించినా ఫలితం రావడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మార్కెట్‌లో ఉన్న ధరకు అనుగుణంగా ధరను కేటాయించాలని, ఇచ్చిన హామీ మేరకు బోనస్‌గా ఇచ్చే రూ.500లు కాంటా అయిన ధాన్యంతోనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని సర్వాత్రా రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఇందిరమ్మ రాజ్యం రావాలని నమ్మినది వరంగల్ గడ్డ

వరంగల్ ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-వరంగల్



ఇందిరమ్మ రాజ్యం రావాలని నమ్మిన గడ్డ వరంగల్ గడ్డ అని వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మొట్టమొదటిసారిగా రూ.72 వేల కోట్ల బడ్జెట్‌ను పెట్టడం జరిగిందన్నారు. మహిళా పురోగతి సాధించేందుకు వరంగల్‌కు మొట్టమొదటిసారిగా అవకాశం ఇచ్చారని చెప్పారు. జిల్లాలకు ఇందిరా మహిళా శక్తి భవనాలను శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. మహిళా సభ్యులకు లోన్ భీమా, లోన్ తీసుకున్న కుటుంబంలో ఎవరికన్నా ఏమన్నా అయితే ఇబ్బందులు పడకుండా లోన్ బీమా ఎంతో ఉపయుక్తకరంగా ఉంటుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం హామీలన్ని నెరవేరుస్తామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు కల్పిస్తుందన్నారు. 8 కోట్ల 56 లక్షల మంది ప్రయాణం చేశారని, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ను అందజేస్తున్నామన్నారు. రూ.500 లకే గ్యాస్ సిలిండర్‌ను ఇస్తున్నామన్నారు.

రూ.4601.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..









నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా/ వరంగల్:

నగరంలోని కాళోజీ కళాక్షేత్రాన్ని మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు పోలీసు గౌరవ వందనాన్ని ముఖ్యమంత్రి స్వీకరించారు. అనంతరం హనుమకొండ వరంగల్ జిల్లాలకు సంబంధించిన రూ.4601.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా చేశారు. కాళోజీ కళాక్షేత్రం ప్రారంభం రూ.90 కోట్లు, అండర్ డ్రైనేజీ వ్యవస్థ శంకుస్థాపన రూ.4170 కోట్లు, నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభం రూ.12 లక్షలు, నయింనగర్ బ్రిడ్జి ప్రారంభం రూ.8.30 కోట్లు, వరంగల్ తూర్పు అభివృద్ధి పనుల శంకుస్థాపన రూ.3 కోట్లు, పాలిటెక్నిక్ కళాశాల శంకుస్థాపన రూ.28 కోట్లు, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఆర్ఆర్ లేబొట్, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, శంఖుస్థాపన 863 ప్లాట్లు, రూ.43.15 కోట్లు, ఫ్లడ్ డ్రైనేజీ సిస్టం శంఖుస్థాపన రూ.160.3 కోట్లు, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ టౌన్‌షిప్ ఆవరణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రైమరీ స్కూల్, పశువైద్యశాల శంకుస్థాపన రూ.13 కోట్లు, వరంగల్ పట్టణం రహదారుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన రూ.49.50 కోట్లు, పరకాల నుండి ఎర్రగట్టు గుట్ట రోడ్డు 4 లైన్ల విస్తరణ రూ.65.0 కోట్లు, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ లో మౌళిక సదుపాయాల కల్పనకు శంకుస్థాపన రూ.11.6 కోట్లు, వరంగల్ ఎల్‌బి నగర్‌లో ఉర్దు భవనానికి రూ.1.50 కోట్లతో శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌరసంబం ధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయ తీరాజ్, గిరిజన శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ రాజకీయ సలహాదారు కె.కేశవరావు, తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి అజిత్‌రెడ్డి, ఎంపీలు బలరాంనాయక్, డాక్టర్ కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్.నాగరాజు, యశస్వినీరెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ఎంఏయూడీ ప్రిన్సిపాల్ సెక్రెటరీ దాన కిషోర్, రోడ్ల భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరి చందన, సమాచార శాఖ కమిషనర్ డాక్టర్ హరీష్, విద్యా శాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి, హన్మకొండ, వరంగల్ కలెక్టర్‌లు పి.ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదా, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే తదితరులు పాల్గొన్నారు.

వరంగల్‌ను అద్భుత నగరంగా తీర్చిదిద్దుతాం..

మంత్రి కొండ సురేఖ

నవతెలంగాణ-వరంగల్

30 ఏళ్ల రాజకీయ చరిత్రలో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి తర్వాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని అత్యధికంగా అభిమానిస్తానని మంత్రి కొండా సురేఖ అన్నారు. గత ప్రభుత్వం మాటలు చెప్పి పనులు చేయకపోయేది, ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్‌ను మంచి పట్టణంగా తీర్చి దిద్దాలని చెప్పారు. రూ.4500 కోట్ల నిధులు ఇచ్చి శంకుస్థాపన చేశారన్నారు. దశాబ్దాల కల ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుతో కల నెరవేరుతుందన్నారు. ఎయిర్‌పోర్ట్ నిర్మించుకుంటే కంపెనీలు రావడం వల్ల ఇక్కడి పిల్లలకు ఉద్యోగాలు లభిస్తాయని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కాబోతుందని తెలిపారు. మంత్రి సతీక్క మాట్లాడుతూ మహిళలందరికీ స్ఫూర్తిదాయకంగా ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు రూ.500లకే గ్యాస్‌సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. మహిళలను ప్రగతి పథంలో ఉంచేందుకు కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ఉద్దేశంతో మహిళా సంఘాల్లో కోటి మంది సభ్యులను గ్రూపులో చేర్చుతామన్నారు. ఇప్పటికీ 67 వేల మంది మహిళలను గ్రూపుల్లో చేర్చామన్నారు. రెండు లక్షల వరకు లోను బీమా పాలసీని అమలు చేస్తున్నామని తెలిపారు. 17 రకాల వ్యాపారాలను గుర్తించి మహిళలు వ్యాపారాలు చేసుకునేందుకు మహిళలను ప్రోత్సహి స్తున్నామని తెలిపారు. 22 మహిళా శక్తి భవ నాలను నిర్మించు కుంటా మ న్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభాకర్ మాట్లాడుతూ కుల సర్వే ప్రకారం దేశానికి దిక్సూచి ఇచ్చే విధంగా ఉండా లన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంక టరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ లను అమలు చేయడంతో పాటు చెప్పినవి చెప్పని కార్యక్రమాలు చేసుకుం టూ ముందుకు పోతున్నామన్నారు.. రైతులకు రుణమాఫీ చేస్తుంటే పని లేని నాయకులు అడ్డుపడుతున్నారన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను పక్కగా అమలు చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నాయకత్వంలో నిరంతరం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుటకు ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు.



రాయపర్తి ఎస్‌బీఐ బ్యాంకులో చోరీ..!

ఆందోళన వ్యక్తం చేస్తున్న బంగారం తాకట్టుపెట్టిన బాధితులు
ఈ బ్యాంకులో ఇది రెండవ చోరీ

నవతెలంగాణ-రాయపర్తి



వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సోమవారం రాత్రి చోరీ చోరీ జరిగింది. విశ్వసనీయ సమాచార మేరకు గ్రామ శివారులో ఉన్న ఎస్‌బీఐ బ్యాంకు భవనం కిటికిని దుండగులు ధ్వంసం చేసి లోపలికి వెళ్లారు. కట్టర్ సహాయంతో లాకర్ ఇనుప గ్రిల్స్‌ను కట్ చేశారు. లోపలికి చొరబడి సుమారు 497 బంగారం ప్యాకెట్లను, డబ్బుల కట్టలను చోరీ చేసినట్లు తెలుస్తోంది. మంగళవారం ఉదయం ఉద్యోగానికి వచ్చిన బ్యాంకు ఉద్యోగులు చూసి సమాచారాన్ని బ్యాంకు అధికారులకు, స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. బెనిఫిషర్ సౌకర్యార్థం వర్ధన్నపేట ఎస్‌బీఐ బ్యాంకును సంప్రదించాలని రాయపర్తి బ్యాంకు మేనేజర్ బ్యాంకు ముందు నోటీసును నోటీసు బోర్డులో పెట్టారు. వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్, రాయపర్తి ఎస్సై శ్రావణ్‌కుమార్ క్లూజ్‌టీం సహాయంతో విచారణ చేపట్టారు. సాంకేతికతో కూడిన పూర్తి విచారణ చేబట్టి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

నరకప్రాయంగా మారిన రోడ్లు..?

పట్టించుకోని అధికారులు..!
తక్షణమే రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలి

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని జాతీయ రహదారి నుండి మేడిపల్లి, రాంపూర్ జంట గ్రామా లకు, అక్కడనుండి ఆసరవెల్లి, కొండాపురం, గొల్ల పల్లి ఇతర గ్రామాలను కలు పుతూ నిర్మించిన రోడ్డు, మం డల కేంద్రం నుండి నందిగామ, రేలకుంట మీదుగా గౌస్ పల్లె వెళ్లే రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా మారి భారీ గుంతలతో నరకప్రాయంగా మారినా అధికారులు చోద్యం చూస్తున్నట్లు చూస్తున్నారు కాని పట్టించుకోవడంలేదని మండల ప్రజలు వాపోతున్నారు. అడుగడుగునా భారీ గుంతల మయంగా మారిన రోడ్లు అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీ స్త్రీలు, వద్దులు ప్రయాణం చేయలేక అనేక అవస్థలు పడుతూ ఇబ్బందులు పడుతున్నామని, వైద్యం మాట దేవుడెరుగు మార్గ మధ్యలోనే ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు ఎంత జాగ్రత్తగా ప్రయాణం తెలిపినప్పటికీ గుంతలు ఏర్పడడంతో, వర్షాలకు రోడ్లు కోతలు ఏర్పడి ప్రమాదాలు జరిగి కాళ్లు, చేతులు విరిగిన సంఘటనలు జరుగుతున్నా అధికారులు ఈ రోడ్డు వైపే చూడడం లేదని మండల ప్రజలు మండిపడుతున్నారు. మండలంలో నూతనంగా రోడ్లు నిర్మించాలనే ఉద్దేశంతో గ్రామాలను కలుపుతూ రోడ్డు పనులు ప్రారంభించి కంకర పోసి వదిలేసి సంవత్సరం గడుస్తున్నా ప్రజలు నానా తంటాలు పడుతూ ఆ కంకర రోడ్లపై నుండి గమ్యానికి చేరుకోవడానికి అనేక అవస్థలు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి మండలంలోని రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేసి తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి, జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామిలు డిమాండ్ చేశారు. మంగళవారం వరంగల్ బస్ స్టాండ్ వద్ద సీఐటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మాలోతు సాగర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాసు మాధవి, ముక్కెర రామస్వామిలు మాట్లాడుతూ 2019 డిసెంబర్ నుండి ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధిస్తున్న ఆంక్షలు ఎత్తివేయాలన్నారు. ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని, సామాజిక భద్రత పథకాలకై పీఎఫ్, ఎస్ఆర్‌బి, ఎస్‌బిటి ట్రస్టులకు కార్మిక సంఘాల ప్రతినిధులను భాగస్వామ్యంతో బోర్డు అఫ్ ట్రస్టీలను నియమించాలని, ప్రజాతంత్ర హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ డిపోల ముందు ధర్నా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆర్టీసీ కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మిక ఉద్యమాలపై ఆంక్షలు విధించి కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేసిందన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీని ఇష్టానుసారంగా నడిపి కార్మికులను సంస్థను ఇబ్బందుల పాలు చేసిందన్నారు. ఈ అవకాశాన్ని ఆసరాగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నత అధికారులు డిపో మేనేజర్ నుండి పై అధికారుల వరకు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అధిక పని గంటలు, పని వేళలు పని భారం మోపుతూ వారం రోజులపాటు సింగల్ క్రూ డ్యూటీ వేస్తున్నారన్నారు. సిబ్బంది కొరత పేరుతో పని వారాలు విపరీతంగా పెంచుతూ డబుల్ డ్యూటీ చేయాలని ఒత్తిడి చేయడం కాకుండా మహిళ కార్మికులు అని కూడా చూడకుండా అర్ధరాత్రి వరకు డ్యూటీలు వేస్తున్నారన్నారు. కొంతమంది కార్మికులు డబుల్ డ్యూటీ చేయడం లేదని నెలకు నాలుగు డబుల్ డ్యూటీలు చేయాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అలా చేయని పక్షంలో వారికి సెలవు ఇవ్వమని, చర్యలు తీసుకుంటామని బెదిరించడం సరికాదన్నారు. పర్మినెంట్ డ్యూటీ చార్ట్‌ల్లో మార్పులు చేస్తామని డిపో మేనేజర్లు చేస్తున్న బెదిరింపులు మానుకోవాలన్నారు. అత్యవసరమైన పరిస్థితుల్లో కూడా సెలవు ఇవ్వడం లేదన్నారు. అవసరమైన సిబ్బందిని రిక్రూట్ చేయకుండా, ఉన్న కార్మికులను వేధించడం సరైన పద్ధతి కాదన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం ఇటువంటి పద్ధతులు మానుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఆర్టీసీ కార్మికులు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన వెల్ఫేర్ కమిటీలను ఈప్రభుత్వం కొనసాగిస్తూ ఆర్టీసీ కార్మిక ఉద్యమాలపై ఆంక్షలు ఎత్తివేసే పరిస్థితి కనిపించడం లేదన్నారు. రవాణా శాఖ మంత్రి ఆర్టీసీ కార్మికుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి న్యాయం చేయాలన్నారు. బస్సుల సంఖ్యను, సిబ్బంది సంఖ్యను పెంచాలని లేనియెడల పెద్ద ఎత్తున సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గున్నాల ప్రభాకర్, ఓదెలు, ఉపేందర్, షాజీయా, అప్పాజీ, వాణి, ఇస్మాయిల్, సరిత, రాఘవరెడ్డి, జుబేదా, సూరయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

అవిశ్వాస తీర్మానానికి అధికారులు సహకరించాలి

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని చౌటపల్లి సొసైటీలో అవిశ్వాస తీర్మానంపై బుధవారం (నేడు) జరగబోయే సమావేశానికి వచ్చే విధంగా సహకరించాలని చౌటపల్లి పీఏసీఎస్ సొసైటీ డైరెక్టర్లు పోలీసు అధికారులను కోరారు. ఇటీవల చౌటపల్లి సొసైటీ లో భారీ అక్రమాలు జరిగాయని చైర్మన్, వైస్ చైర్మన్ లు ఇరువురు రైతుల దగ్గర నుండి క్రాఫ్ లోన్ ల కోసం డబ్బులు వసూలు చేశారని, పీఏసీఎస్ భవన, గోదాముల నిర్మాణంలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపణ చేస్తూ అవిశ్వాస తీర్మానం కోరుతూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈసమావేశంలో డైరెక్టర్‌లు రంగయ్య శ్రీనివాస్, సుధీర్ రావు, భిక్షపతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబ్రాయిడింగ్ మిషన్‌తో సీఎం చిత్రపటం బహుకరణ

నవతెలంగాణ-వర్ధన్నపేట



కుట్టుశిక్షణలో నైపుణ్యత పొందిన మహిళ మహిళా సంఘాలలో పనిచే యడంతో పాటు స్వయం ఉపాధిలో రాణిస్తున్న కొంగ రజిత కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ద్వారా సీఎం చిత్ర పటాన్ని అల్లిక ద్వారా తయారుచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుకరించారు. ఎంబ్రాయిడింగ్ ద్వారా సీఎం చిత్రపటాన్ని తయారు చేయాలని సంకల్పించి అనుకున్న ఆలోచనలతో మహిళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని ఎంబ్రాయిడింగ్ ద్వారా తయారు చేశారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన కొంగ రజిత కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడింగ్ మిషిన్‌పై ఆరు గంటల పాటు శ్రమించి తెలుపు నలుపు నూలు దారాలతో సీఎం చిత్రపటాన్ని తయారు చేసి హన్మకొండ ఆర్ట్స్ కళాశాలలో జరిగిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుకరించారు. చిత్రపటం అల్లిక ద్వారా చేసి బహుకరించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

నార్కోటిక్స్ పోలీస్‌స్టేషన్ ప్రారంభించిన సీఎం

నవతెలంగాణ-వరంగల్



హన్మకొండ లోని కాళోజీ కళాక్షేత్రంలో మంగళ వారం వర్చువల్ విధానంలో రాష్ట్రంలో మత్తు పదార్థాల కట్టడికోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలల్లో భాగంగా వరంగల్ నగరంలో నూతంగా ఏర్పాటు చేసిన నార్కోటిక్ పోలీస్‌స్టేషన్‌ను తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నార్కోటిక్ విభా గం డైరెక్టర్ సందీప్ శాండిల్య, శాంతిభద్రతల అదనపు మహేష్ భగవత్, ఎస్పీ సాయి చైతన్య ముఖ్యమంత్రికి పుష్పాగుచ్చాలను అందజేశారు.

సర్వే ను సమర్ధవంతంగా నిర్వహించాలి

ఎంపీవో పాక శ్రీనివాస్

నవతెలంగాణ-పర్వతగిరి



కుల గణన సర్వే ను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీవో పాక శ్రీనివాస్ సూచించారు. పర్వతగిరి పట్టణ కేంద్రంలో మంగళవారం ఎంపీవో పాక శ్రీనివాస్ జరుగుతున్న సమగ్ర, సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ సర్వేను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి ఎన్యుమరేటర్లకు తగు సూచనలు జారీ చేశారు. సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. సర్వే ఫామ్ లో ఉన్న అన్ని కాలంలను నింపాలని సూచించారు. ఎన్యూమరేటర్లు అందరూ నిర్దేశించిన సమయంలో వారికి కేటాయించిన ఇళ్లను ప్రతి రోజూ 15 ఇళ్లను సర్వే చేయవలసిందిగా ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఏపీఓ సుశీల్ కుమార్, ఎన్యూమరేటర్, అనిల్ కారోబార్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల నాయకుల అరెస్ట్ అక్రమం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హన్మకొండ జిల్లా పర్యటన సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్, పరకాల ఎస్ఎఫ్ఐ మండల నాయకులు బొచ్చు ప్రశాంత్, ఇతర ప్రజాసంఘాల నాయకులను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్లచక్రపాణి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒకపక్క ప్రజాపాలన పేరు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాకు వచ్చిన ప్రతీసారి పార్టీ ప్రజా సంఘాల నాయకు లను అరెస్టులు చేయడమంటే భావప్రకటన స్వేచ్ఛను హరించడమే అవుతుం ది తప్ప ప్రజాపాలన ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జి ల్లా పర్యటనకు వచ్చిన ప్రతి సందర్భంలో పార్టీ,ప్రజా సంఘాల నాయకులను అర్ధరాత్రి అరెస్టులు చేయడం ఆనవాయితీగా మారిందన్నారు. గత ప్రభుత్వ నిరంకుశ విధానాలనే ప్రజా ప్రభుత్వం పేరుతో కొనసాగిస్తుందన్నారు.

బాధితుడికి దాతల ఆర్థిక చేయూత

- 'నవతెలంగాణ కథనం'పై స్పందించిన మానవతావాదులు



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన యువకుడు ఐరబోయిన రాజ్ కుమార్‌కు రెండు కిడ్నీలు ఫెయిల్యూర్ కావడంతో మానవతవాదులు స్పందించి ఆపన్న హస్తాన్ని అందిస్తున్నారు. 'నిరుపేద కుటుంబానికి పెద్ద కష్టం, ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు' అనేకథనం 'నవతెలంగాణ'లో ప్రచురితమైన విషయం విధితమే. ఈ కథనంపై స్పందించిన రిటైర్డ్ జైలర్ పోరండ్ల శంకర్ లింగం మంగళవారం బాధిత కుటుంబాన్ని సందర్శించి చికిత్స నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. శాయంపేట మండల వ్యవసా య అధికారి క్యాతం గంగా జమున రూ.5వేలు, మామిడిదయాకర్ రూ.500 లు, ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలీ మారుతి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. తన ఆరోగ్య సమస్యను తెలుసుకొని, తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని గుర్తించి వైద్యచికిత్స కోసం ఆపన్నహస్తం అందిస్తున్న మానవతావాదులకు రాజ్‌కుమార్, తండ్రి బిక్షపతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి



నవతెలంగాణ-శాయంపేట

ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి డిమాండ్ చేశారు. మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా తిరుపతి పాల్గొని మాట్లాడారు. అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం అవుతున్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని, రైతు రుణమాఫీ, రైతుబంధు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ప్రకటనలతోనే పబ్బం గడుపుతుందని అన్నారు. హామీలే కాదు ఆచరణలో నెరవేర్చాలని, కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజల ఆశలు నిరాశ చేయవద్దన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి మాట నిలుపుకోవాలని కోరారు. హామీల అమలులో కాలయాపన చేయొద్దని, ప్రభుత్వ హామీల అమలుపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శిగా చిలకల కొమరయ్య



సీపీఐ(ఎం) శాయంపేట ప్రగతి సింగారం శాఖ కార్యదర్శిగా మాజీ సర్పంచ్ చిలకల కొమరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి తెలిపారు. గత 40 ఏళ్ల నుంచి సీపీఐ(ఎం)లో పనిచేస్తూ ప్రజల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి, పార్టీలో నీతి నిజాయితీకి కట్టుబడుతూ, పార్టీ సిద్ధాంతానికి లోబడి పనిచేస్తున్న కొమురయ్యను కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు తిరుపతి తెలిపారు. కమిటీ సభ్యులుగా మాదాసు తిరుపతి, బల్ల రవి, కొమురయ్య, ఎల్లయ్యను ఎన్నుకున్నట్లు తెలిపారు.

విద్యార్థులు లక్ష్య సాధన దిశగా కృషి చేయాలి

- చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ కే.దామోదర్



నవతెలంగాణ-వేలేరు

విద్యార్థులు పట్టుదలతో తమ లక్ష్యసాధన దిశగా కృషి చేయాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ కే.దామోదర్ సూచించారు. వేలేరు మండల కేంద్రంలోని టీజీఆర్ఎస్ లో జరిగిన సంస్కార వికాస్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణాయుతమైన జీవితం ఆలవర్చుకోవాలన్నారు. ధూమపానం మద్యపానం డ్రగ్స్ లాంటివాటికి దూరంగా ఉండాలని హితవు పలికారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి యుగంధర్ మాట్లాడుతూ వృద్ధుల పట్ల పిల్లలు గౌరవభావాన్ని కలిగిఉండి వారికి సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు. ఎంఈఓ చంద్రమౌళి మాట్లాడుతూ సమాజం, కుటుంబం, దేశం పట్ల ఒక సహానుభూతిని కలిగి ఉండి మంచి విలువలు కలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉపాధ్యాయులకు ఎంతో ఉందని ఉద్బోధించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ రౌతు అజయ్ కుమార్ అధ్యక్షత వహించగా అసిస్టెంట్ ప్రిన్సిపాల్ మహేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాళోజి కళాక్షేత్రం ఆవిష్కరణ వద్దని విద్యార్థుల ధర్నా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం హనుమకొండ నగరానికి వస్తున్న సందర్భంగా కాళోజీ కళాక్షేత్రం కళాకారుల విగ్రహాలను పెట్టకుండా, కళాకారుల పేర్లు నామకరణం చేయకుండా కళాక్షేత్రం ఆవిష్కరణ చేయొద్దని రేవంత్‌రెడ్డి పర్యటనను నిరసిస్తూ విద్యార్థులు ధర్నా చేపట్టారు. రేవంత్ రెడ్డి పర్యటనను నిరసిస్తూ ధర్నానిర్వహిస్తుండగా సౌత్ ఇండియా స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు దూడపాక నరేశ్, తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునీల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

సీతారాంపురంలో తాటి చెట్లు దగ్ధం



నవతెలంగాణ-పరకాలటౌన్

పరకాల పట్టణంలోని రాజుపేట (సీతారాంపురం)లోమంగళవారం ప్రమాదవశాత్తు తాటి చెట్లకు నిప్పు అంటుకొని మంటల్లో కాలిపోతుండగా స్థానికులు సంబంధిత ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేసి సమాచారం తెలపడం జరిగింది. వెంటనే ఫైర్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ పి.సత్తయ్య ఫైర్‌ఇంజన్‌తో వచ్చి మంటలను ఆర్పివేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది, ఆపరేటర్ శంకర్, నరేందర్, కళ్యాణ్‌లు పాల్గొన్నారు.

విద్యార్థి నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో విద్యార్థి నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం సిగ్గుచేటని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ప్రభుత్వాన్ని విమర్శించారు. వరంగల్ జిల్లాలో మంగళవారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు, ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాలు కార్యక్రమాన్ని చేపట్టగా, సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను పురస్కరించుకొని సోమవారం అర్ధరాత్రి రెండు గంటలకు పోలీసులు తనను అరెస్టు చేసి కస్టడీలో ఉంచుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలల కాలంలో విద్యార్థి నాయకులకు భయపడి ముందస్తు అరెస్టులు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనమనీ అన్నారు. విద్యార్థి సంఘాల నాయకులను ఉద్యమకారులను అరెస్టులు చేసి రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తే ప్రజల చేతుల్లో ప్రజా పాలన అంతమవుతుందని శివ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి కాంగ్రెస్ నేతల ఘన నివాళి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దేశ తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 107వ జయంతిని హనుమకొండ డీసీసీభవన్‌లో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు . ముఖ్యఅతిథులుగా మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, నాగరాజు, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య, జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డిలతో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ అంటరానితనాన్ని, పేదరికాన్ని నిర్మూలించడానికి విశేషంగా కృషిచేసిన నాయకురాలు, దేశం కోసం తన ప్రాణాలర్పించిన గొప్ప నాయకురాలు ఇందిరా గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలోటీ పీసీసీ సెక్రెటరీ నమిండ్ల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్ట రఘుపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి, వీసం సురేందర్ రెడ్డి, రహీమున్నీసా బేగం, వంశి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండలో మంగళవారం కాళోజీ నారాయణరావు కళాక్షేత్రం ప్రారంభించడానికి ఇందిర మహిళశక్తి విజయోత్సవాల సభకి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు హెలిప్యాడ్ వద్ద ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, సీతక్క, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజ్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విరెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, మురళీనాయక్, కూడా చైర్మన్ వెంకట్రాం రెడ్డిలు పుష్పగుచ్ఛం అందజేయగా రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ జిల్లా కార్పొరేషన్ చైర్మన్ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు.

అనంతరం నేరుగా కాళోజీ కళాక్షేత్రానికి వెళ్లి కాళోజీ నారాయణరావు విగ్రహావిష్కరణ చేసి ఆయన జీవిత చరిత్రను తెలుసుకున్నారు కాళోజి కళాక్షేత్రంలో ప్రతీ గదిని పరిశీలించారు. జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో చేయడం జరిగింది. అక్కడి నుండి నేరుగా బహిరంగ సభకు వెళ్లారు.

సమగ్ర కులగణనతో అన్నివర్గాలకు సమన్యాయం

- రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు పిఎల్.విశ్వేశ్వరరావు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దేశంలో 76 ఏళ్లుగా అన్ని రంగాల్లో వెనుకబాటు తనానికి ఉన్నత వర్గాల ఆధిపత్య ధోరణే కారణమని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్ విశ్వేశ్వరరావు అన్నారు. పూలే ఆశయ సాధన సమితి (పాస్) ఆధ్వర్యంలో మంగళవారం కాకతీయ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం కాన్ఫరెన్స్ హాల్ లో "కులగణన-సామాజిక న్యాయం" అనే అంశంపై నిర్వహించిన రాష్ట్ర స్థాయి సదస్సులో ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సదస్సుకు పాస్ రాష్ట్రఅధ్యక్షులు జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ కులగణన మూలంగా రాష్ట్రంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసి వర్గాల జనాభా, వారి ఆర్థిక పరిస్థితి, ఆదాయ వనరులు, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు బహిర్గతం అవుతాయన్నారు. రాష్ట్రంలో ఉన్న జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాల్లో అత్యధిక జనాభా ఉన్న తమ హక్కులను పొందాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ సమగ్ర కులగణన నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ దేశంలో 20 ఆధిపత్య ఉన్నత కులాలు,136 బీసీకులాలు, 34 ఎస్సీ కులాలు, 26 ఎస్టి కులాలు ఉన్నాయని, మొత్తం దేశంలో 140 కోట్ల మంది జనాభా ఉంటే, రెండు వేల రాజకీయ పార్టీలు ఉన్నాయని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బీసీ కులగణనతో వెనుకబడిన వర్గాల్లో సామాజిక మార్పు రానున్నదని, అన్ని వర్గాలకు ప్రయోజనం కలుగుతుందని మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. బ్రిటిష్ పరిపాలన కాలంలోనే దేశంలో కులగణన జరిగిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీమేరకు కులగణన చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. రాజకీయం లేకుండా ప్రజాస్వామ్యం లేదని మంచి చెడు ఆలోచించి ప్రజల మనోభావాల కనుగుణంగా ప్రభుత్వాలు పనిచేయాలన్నారు. మత, కులరహిత సమాజాన్ని ఆశించేవాన్ని నేనని, కానీ నేడు వాటి ఆధిపత్యమే కొనసాగుతున్నదన్నారు.

డాక్టర్ కంకటి రాజారామ్ మాట్లాడుతూ సమగ్ర కులగణన సర్వే పూర్తయితే బీసీలకు నిజమైన న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 50శాతం ఉన్న బీసీలలో ఒక్కరికి ఉపముఖ్యమంత్రి పదవి దక్కలేదని రాజారాం ఆవేదన వ్యక్తం చేసారు. సభాధ్యక్షులు పాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం ప్రకారం దేశంలోని అన్ని వర్గాలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం జరగలేదన్నారు. రిజర్వేషన్లు అందడం లేదన్న అభిప్రాయంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల సర్వే విద్యా ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాలకు క్రాంతిరేఖ అని కొనియాడారు. రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సమగ్ర కులగణన సర్వే చేపట్టడం చారిత్రాత్మకమని ప్రశంసించారు. ఈ సర్వే ద్వారా ఆయా కులాల, స్థితిగతులు బహిర్గతమవుతాయన్నారు.పాస్ ఆధ్వర్యంలో కేయూకు విచ్చేసినటువంటి తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి, విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పిఎల్.విశ్వేశ్వరరావుకు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తాడూరి శాస్త్రి, డాక్టర్ చందా మల్లయ్య, డాక్టర్ నల్లాని శ్రీనివాస్, డాక్టర్ డి శ్రీకాంత్‌యాదవ్, డాక్టర్ వంగాల సుధాకర్, కంజర్ల నరసింహారాములు, పి.వెంకటేశ్వర్లు, డాక్టర్ మోటె చిరంజీవి, ఈర్ల సురేందర్, పాస్, వివిధ బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్‌పరం చేస్తున్న కేంద్రం

- సీపీఐ(ఎం) రెండో మహాసభను విజయవంతం చేయండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్య దర్శి సభ్యులు వాసుదేవరెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్‌పరం చేస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యులు వాసుదేవరెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎస్‌పిఆర్‌ఫంక్షన్‌లో సీపీఐ(ఎం) పార్టీ సమావేశం మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూకేంద్రంలోని బీజేపీప్రభుత్వం 2014 లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని, ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని ఇప్పటివరకు ఊసే లేదన్నారు. ఇల్లులేని నిరుపేదలకు ప్రతీఒక్కరికి ఇల్లు నిర్మించిఇస్తామనిచెప్పి ఇప్పటి వరకు జాడేలేదన్నారు. ప్రభుత్వ ఆస్తులన్నిటిని ప్రైవేటుపరం చేస్తు న్నారని, శ్రీరాముడు పేరు చెప్పి మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారన్నారు.సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి సభ్యులు గాదె ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఆరు గ్యారెంటీలు ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఏఒక్క గ్యారెంటీ కూడా సంపూర్ణంగా నెరవేర్చ లేదని అన్నారు. వితంతువులకు రూ.4వేలపెన్షన్, మహిళలకు రూ.2500లు, రైతులకు మద్దతుధర, గ్రామాల్లోని కూలీకి రూ. 12 వేలు ఇస్తాననిహామీ ఇచ్చి ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని ఇప్పటివరకు సగమే చేశారన్నారు. మిగతా రుణమాఫీ కూడా చేయాలని సీపీఐ(ఎం) పా ర్టీగా డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుమ్మడి రోజుల రాములు పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్14,15 తేదీల్లో జరుగబోయే సీపీఐ (ఎం) జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఇల్లులేని నిరుపేదలకు ఎక్కడ భూ పోరాటం చేస్తున్నారో అక్కడే సర్వే చేసి అరులైన వారికి ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మందు సుచందర్, గబ్బర్, సతీష్, జూకంటి పద్మ, వేలు సుమన్, వేలు రజిత, పిండాల రవి, దేవరకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలి



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

డబుల్ బెడ్ 'హమ్ ఇండ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని లేని పక్షంలో సీపీఐ(ఎం)పార్టీ పేదలకు పంచడానికి సిద్ధం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.చుక్కయ్య అన్నారు. మంగళవారం కాజీపేట సీపీఐ(ఎం) మండల ముఖ్య నాయకుల సమావేశం మండల కమిటీ సభ్యులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చుక్కయ్య మాట్లాడుతూ కాజీపేట మండలంలోని న్యూశాంపేటలో దళితుల అసైన్డ్ భూమిని తీసుకున్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ భూమిలో 1500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లునిర్మించి పూర్తయినా పంపిణీ చేయకుండానే కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకోవాలని ఆలోచనతో మరోసారి ఎన్నికలకు వెళ్లి ఘోరంగా ఓడిపోయి ఇంటిదారి పట్టిందన్నారు. సొంతింటి కల సాకారం చేసుకునేందుకు భూములు కోల్పోయిన దళితులు, ఇల్లు లేనటువంటి నిరుపేదలు ఏళ్లతరబడి ఎదురు చూస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చనిపోయిన శవాలను కూడా అద్దె ఇంట్లో ఉండనీయకపోవడం వలన చనిపోయిన వారి కుటుంబాల బాధలు వర్ణనాతీతం, సొంత ఇల్లు లేకపోవడం వలన మగ పిల్లలకు పెళ్లి సంబంధం కూడా రావడం లేదు, కిరాయికి ఉందామంటే కుల, మతాలవారీగా ఇంటి అద్దెలు కూడా దొరకడం కష్టంగా ఉందన్నారు. ఇన్ని రకాలుగా బాధలు పడుతున్న పేద ప్రజలను అర్థం చేసుకోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు.

నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అర్హులైన పేద ప్రజలకు, భూమి కోల్పోయిన దళితులకు వెంటనే పంపిణీ చేయాలన్నారు. లేనిచో సీపీఐ(ఎం) కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పే దలను సమీకరించి ఆ డబుల్ బెడ్‌రూమ్స్‌ను ఆక్రమించుకోవడానికి మరో పోరాటానికి సీపీఐ(ఎం) పార్టీ సిద్ధంగా ఉందన్నారు. గత ప్రభుత్వానికి పట్టినగతే కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా పడుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. కాజీపేట మండలంలోని ప్రభుత్వ భూములను రక్షించి, మండలంలోని ఇల్లు లేనటువంటి పేద ప్రజలకు పట్టాలిచ్చి పక్క గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు జంపాల రమేష్, సంటి రవి, తుట్టె మల్లేశం, కారు ఉపేందర్, రామంచసారంగపాణి, కలకోటి విమల, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్రులను ఎంబీసీ జాబితాలో చేర్చాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హైదరాబాద్‌లోని జ్యోతిరావుపూలే ప్రజాభవన్‌లో జరిగిన ప్రజావాణిలో తెలంగాణ ప్రణాళిక సంఘం వైస్‌చైర్మన్ ప్రజావాణి ఇన్చార్జి డాక్టర్ చిన్నారెడ్డిని తెలంగాణ గంగపుత్రసంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాదపూర్వకంగాకలిసి గంగపుత్రులను ఎంబిసి జాబితాలో చేర్చాలని వినతి పత్రంఅందించారు. బిసి ఏ సీరియల్ నెంబర్ ఒకటిలో ఉన్న గంగపుత్రులను ఎంబిసి జాబితాలో చేర్చాలని కోరినట్లు తెలిపారు.

స్టాళ్లను ప్రారంభించిన ముఖ్యమంత్రి



నవతెలంగాణ-సుబేదారి

ప్రజాపాలన-ప్రజావిజయోత్సవాల్లో భాగంగా హనుమకొండ జిల్లాలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో వివిధ జిల్లాలకు చెందిన స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించారు. ఈ క్రమంలో పెంబర్తి హస్తకళలు, చెక్క ఎద్దులబండ్లు, చేర్యాల నకాషి పెయింటింగ్స్ అండ్ మాస్క్స్, ఇంటి అలంకరణ వస్తువులు, చేనేత వస్త్రాలు, నారాయణపేట చీరలు, తదితర స్టాళ్లను పర్యవేక్షించి, ఉత్పత్తులకు సంబంధించిన వివరాలను, వారు చేస్తున్న బిజినెస్ లా గురించి, టర్నోవర్ తదితర వివరాలను స్టాళ్లనిర్వాహకులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు రెవెన్యూ, హౌసింగ్, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దేవాదాయ ధర్మాదాయ, అటవీ, పర్యావరణశాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్, గిరిజన శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, సిఎస్ శాంతకుమారి, మేయర్ గుండు సుధారాణి,వరంగల్ ఎంపీ కావ్య,బలరాం నాయక్,శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి,యశస్విని రెడ్డి, ఎమ్మెల్సీలు బస్వారాజు సారయ్య,తీన్మార్‌మల్లన్న,వరంగల్, హన్మకొండ కలెక్టర్ లు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

దళారుల నమ్మి రైతులు మోసపోవద్దు



నవతెలంగాణ-ఆత్మకూరు

వరిధాన్యం విక్రయంలో రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాస్ కోరారు. మండలంలోని కటాక్షపూర్ కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు వరి ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న సన్నరకం వరికి రూ.500 బోనస్ పొంది లబ్ధి చెందాలని ఆయన రైతులకు సూచించారు. వరి సాధరణ రకం రూ.2300 లు, ఏ గ్రేడ్ రూ.2320లు మద్దతుధర ఇవ్వడం జరుగుతుంది. బోనస్ విషయంలో రైతులకు అపోహలు వద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఇఓ సాధన, సీఇఓ లక్ష్మయ్య రైతు శీరంసెట్టి సుమన్, రైతులు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలి



నవతెలంగాణ-ఆత్మకూరు

ప్రతి ఒక్కరూ వ్యాధి నిరోధకశక్తిని పెంచుకోవాలని, పరిశుభ్రతను పాటించాలని ఆత్మకూరు మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన పిలుపునిచ్చారు. మంగళవారం ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎంఆర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా డాక్టర్ స్పందన మాట్లాడుతూ యాంటి బయాటిక్స్ మందుల వినియోగం విచ్చలవిడిగా కాకుండా న్యాయబద్ధంగా ఉండాలన్నారు. డాక్టర్ సూచించిన యాంటీబయాటిక్ మందులనే పూర్తికోర్సువాడాలన్నారు. ఇన్ఫెక్షన్ల ఆవిర్భావం వ్యాప్తి అరికట్టడానికి తగిన సలహాలు సూచనలు తెలియజేశారు. సూక్ష్మజీవుల వ్యాప్తి నిరోధానికి పరిశుభ్రత ప్రధాన ఆయుధమని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఆర్ అవగాహన కార్యక్రమం పై వైద్య సిబ్బంది రోగుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డాక్టర్ పుష్పలీల, డాక్టర్ చైతన్య, సిహెచ్ జునైది, వైద్య సిబ్బంది,కందకట్ల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యావిధానం రద్దుకై పోరాటం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ (డిఎస్ఎ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'విద్యారంగ సమస్యలు - భవిష్యత్ కార్యాచరణ' అనే అంశంపై విద్యార్థుల సదస్సును మంగళవారం కాకతీయ యూనివర్సిటీలోని బోటనీ సెమినార్ హాల్‌లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డీఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ అధ్యక్షత వహిస్తూ డాక్టర్ బీఆర్. అంబేద్కర్, జ్యోతిరావుపూలే స్ఫూర్తితో నూతన జాతీయ విద్యావిధానం (ఎన్ఈపి)-2020 రద్దుకై పోరాడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ముఖ్య వక్తలుగా విచ్చేసిన డాక్టర్ ఎంఎఫ్.గోపినాథ్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటదాస్‌లు హాజరై మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల రాకతో ప్రభుత్వ విద్య పూర్తిగా నిర్వీర్యం అవుతుందనీ కామన్ స్కూల్ విద్యా విధానం, శాస్త్రీయ విద్య, ఉచిత నిర్బంధ విద్యను ప్రభుత్వం అమలు చేయాలన్నారు. డిఎస్ఎ రాష్ట్ర కో-కన్వీనర్లు గణేష్, శివలు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ లను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ విద్యారంగసంస్థలలో మౌలిక వసతుల కల్పనకై ఉద్యమిస్తూ, విద్యా ప్రైవేటీకరణ, కాషాయికరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఏ విద్యార్థి సభ్యులు, వివిధ విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బస్సుల కొరతతో ప్రయాణీకుల ఇక్కట్లు

- ప్రైవేటు వాహనాలను ఆశ్రయించిన ప్రయాణికులు

నవతెలంగాణ-శాయంపేట

వరంగల్ జిల్లాలో పలు అభివద్ధి కార్యక్రమాల ప్రారంభానికి, ప్రజా పాలన విజయోత్సవాల సంబరాలలో పాల్గొంటున్న సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకొని ఆర్టీసీ బస్సులను డ్వాక్రా మహిళలను తరలించడానికి కేటాయించడంతో మంగళవారం ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో వివిధ రూట్లలో నడిచే బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు బస్సు షెల్టర్ ల వద్ద బస్సుల కోసం పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొంది. పరకాల హనుమకొండ ప్రధాన రహదారిలోని మాందారి పేట స్టేజి వద్ద ఉదయం నాలుగు గంటల నుండి హైదరాబాదుకు వెళ్లడానికి విద్యార్థులు బస్సు కోసం వేచి చూడగా ఎట్టకేలకు 5:45 గంటలకు ఒకే బస్సు రావడం అందులో ప్రయాణికులు రద్దీగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆర్టీసీ బస్సులన్నీ సీఎం సభకు మహిళలను తీసుకెళ్లడానికి కేటాయించడంతో బస్సు షెల్టర్‌ల వద్ద బస్సుల కోసం వేచి చూసిన ప్రయాణికులు విసుగు చెందిన చివరికి ప్రైవేట్ ఆటోలను, టాటా మ్యాజిక్ వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది. సీఎం సభకు ప్రైవేటు కళాశాలల, పాఠశాలల బస్సులను వినియోగించుకోవాల్సి ఉందని, ఆర్టీసీ బస్సులను వినియోగించాల్సి రావడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.

సీపీఐ(ఎం) భూపాలపల్లి మహాసభల కోసం కూలి పని

- జిల్లా కార్యదర్శి బంద్ సాయిలు



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని ఒక రైస్ మిల్లులో సిపిఎం జిల్లా కార్యదర్శి బంద్ సాయిలు సిపిఎం మూడవ మహాసభల కోసం కూలీ పని చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 21.22 తేదీలలో సీపీఐ(ఎం) తృతీయ మహాసభలు జరగనున్నాయి. దీంతో విరాళాల సేకరణలో భాగంగా రజాక్ రైస్ మిల్‌లో పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు హమాలీ పని చేసి విరాళాలు సేకరిస్తున్నారు. 3వ మహాసభలను జయప్రదం కోసం విరాళాలు ఇచ్చి మహాసభల జయప్రదానికి కృషి చేయాలని జిల్లా ప్రజలకు బందు సాయిలు విజ్ఞప్తి చేశారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య



నవతెలంగాణ-మల్హర్‌రావు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు. మంగళవారం మండలంలోని తాడిచెర్ల, పెద్దతూండ్ల గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొను గోలు కేంద్రాలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. రైతు వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. గ్రేడ్ ఏ రకం క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2,320 ఇస్తుందని, సాధారణ రకానికి రూ.2,300 ఇస్తున్నట్లు తెలిపారు క్వింటా సన్న ధాన్యానికి అదనంగా మరో రూ.500 బోనస్ కూడా ఇస్తున్నటు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, పీఏసీఎస్ సీఈఓ సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు నాయక్, జక్కు వెంకట స్వామి యాదవ్, ఇందారపు చెంద్రయ్య, అడ్వాల మహేష్, కేశారపు చెంద్రయ్య, బండి స్వామి, మెరుగు రాజయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-గణపురం

నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం గణపురం మండలంలోని గాంధీనగర్, మైలారం, కర్కపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఇంటింటి సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని మాయిశ్చర్ మీటర్ ద్వారా తేమ శాతాన్ని పరిశీలించారు. రైతులు దాన్యం విక్రయాలకు వచ్చే ముందు తాలు, చెత్త, రాళ్ల లేకుండా పరిశుభ్రం చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. ధాన్యం వచ్చిన వెంటనే ఓపిఎంఎస్ ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని తెలిపారు. టార్పాలిన్లు, గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ట్యాగింగ్ చేసిన మిల్లులకు ధాన్యాన్ని సకాలంలో తరలించేందుకు లారీలను సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. ఇంటింటి సర్వేలు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మంగీలాల్. తాసిల్దార్ సత్యనారాయణస్వామి ఎంపీడీవో భాస్కర్ పాల్గొన్నారు.

గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని వెయ్యి క్వార్టర్స్ వద్ద గంజాయి అమ్ముతున్న పున్నం అజయ్ కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై రేఖ అశోక్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒరిస్సా రాష్ట్రంలోని మల్కానగిరిప్రాంతం నుండి తక్కువ ధరకు గంజాయి తీసుకుని వచ్చి అవసరమున్న వ్యక్తులకు అధిక ధరకు అమ్ముతున్నాడన్నారు. పక్కా సమాచారంతో తన సిబ్బందితో కలిసి వెళ్లి వెయ్యి క్వార్టర్స్ బస్సు షెల్టర్ వద్ద పున్నం అజయ్ కుమార్ ని తనిఖీ చేశామన్నారు. అతని వద్ద 230 గ్రాముల ఎండు గంజాయి దొరకగా సీజ్ చేసి నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

సమస్యల పరిష్కారం కోసమే వేదిక

- టీజీ ఎన్పీడీసీఎల్ చైర్మన్ ఎన్.వి వేణుగోపాల చారి



నవతెలంగాణ-గణపురం

విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కారం కోసమే ఈ వేదికను ఏర్పాటు చేసినట్లు టీజీ ఎన్పీడీసీఎల్ చైర్మన్ ఎన్.వి వేణుగోపాల చారి అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాల యంలో విద్యుత్‌శాఖ ఏఈ వెంకటరమణ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగ దారుల కోసం లోకల్ కోర్టు ఏర్పాటు చేశారు. విద్యుత్ పునరుద్ధరణ, కాలిపో యిన ట్రాన్స్‌ఫార్మర్ మార్చటం, లో-ఓల్టేజ్ ఎచ్చు తగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ పెంపుదల, లోపాలు వున్న మీటర్లు మార్చటం, నూతన సర్వీసెస్ మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, బిల్లులు, కేటగిరీ మార్పు, సర్వీస్ రద్దు తదితరవాటికి ఫిర్యాదులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎంపీడీసీఎల్ టెక్నికల్ రమేష్, చరణ్ రాజ్, చరణ్‌దాస్, రామారావు, పాపిరెడ్డి, నాగరాజు, రాజ్‌కుమార్, విశ్వాస్ రెడ్డి, సురేష్, సబ్ ఇంజనీర్ రజనీకాంత్. తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి జీఎం కార్యాలయ ఆవరణలో సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీ స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. స్థల పరిశీలన, విగ్రహ ఏర్పాటుకు జీఎం ఏ. రాజేశ్వర్‌రెడ్డితో పాటు ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం నాగేశ్వరరావు తన భూపాలపల్లి ఏరియా కార్యవర్గాన్ని జీఎం రాజేశ్వర్ రెడ్డికి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో డిజిఎం(సివిల్) రవికుమార్, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, సీనియర్ పీఓ శ్రావణ్ కుమార్, అసోసియేషన్ వ్యవస్థాక ఉపాధ్యక్షులు ఎంపీ రావు, బ్రాంచ్ సెక్రటరీ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

సీసీఎఫ్‌ను కలిసిన జీఎం రాజేశ్వర్‌రెడ్డి




నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్(సిసిఎఫ్) బి ప్రభాకర్‌ను సింగరేణి భూపాలపల్లి ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీఎం సిసిఎఫ్ ప్రభాకర్‌కు పూల మొక్క బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎం (ఎక్స్ ప్లోరేషన్) బి శ్రీని వాసరావు, ఏజీఎం(జియాలజీ) యు శివ నారాయణ, అడిషనల్ మేనేజర్ పోషమల్లు, ఎస్టేట్ అధికారి సాగర్, తదితరులు పాల్గొన్నారు.

'బిడ్డలకు తల్లిపాలు మాత్రమే పెట్టాలి'

నవతెలంగాణ-మహదేవపూర్

పాలిచ్చే బాలింతలు బిడ్డలకు తల్లిపాలే పట్టాలని అంబటిపెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ మసుకలి పేర్కొన్నారు. మహదేవపూర్ మండలంలోని సూరారం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎం శైలజ, అంగన్‌వాడీ టీచర్లు ఎం చంద్రిక, పి శాంత, ఆశ వర్కర్లు శ్రీదేవి, సారక్క, తదితరులు పాల్గొన్నారు.



జ్ఞానాన్ని ప్రసాదించే దేవాలయాలే గ్రంథాలయాలు

- స్థానిక లైబ్రరీని మోడల్ లైబ్రరీగా తీర్చిదిద్దుతాం
- మంత్రి దనసరి అనసూయ సీతక్క
- ముగిసిన 57వ జాతీయ గ్రంథాలయ ఉత్సవాలు







నవతెలంగాణ - ములుగు

జ్ఞానాన్ని ప్రసాదించే దేవాలయాలే గ్రంథాలయాలని, ములుగు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని త్వరలోనే మోడల్ గ్రంథాలయంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ -శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క అన్నారు. మంగళవారం 57వ జాతీయ గ్రంథాలయ ఉత్సవాల ముగింపు సమావేశానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా కలెక్టర్ దివాకర్‌తో కలిసి మంత్రి హాజరై గ్రంథాలయంలో చదువుకుని ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించారు. అనంతరం నూతన టాయిలెట్స్ ని ర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని గ్రంథాలయ ఉత్సవాలలో పాల్గొనడం సంతోషకరంగా ఉందని అన్నారు. బ్యాంకులను జాతీయ చేసిన ఘనత ఇందిరాగాంధీకే దక్కుతుందని కొనియాడారు. ప్రతి గ్రామంలో విద్యాలయంతో పాటు గ్రంథాలయం కూడా ఉండాలని అన్నారు. కుటుంబాల భవిష్యత్తు, దేశ భవిష్యత్తు బడిలోనే ని ర్మితం అవుతుందని అన్నారు. గ్రామాలలో ఉండే గ్రంథాల యాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. యువతకు ఉపాధి ఉద్యోగాలలో రాణించడంలో గ్రంథాలయాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు కాగానే 10 నెలల కాలంలో 54,000మందికి ఉద్యోగాలు నియామక పత్రాలు అందించామని తెలిపారు. ఈ గ్రంథాలయాల్లో చదివిన యువత తొమ్మిది మంది టీచర్ ఉద్యోగాలు సాధించడం సంతోషం అన్నారు. రాబోయే రోజుల్లో ఈ గ్రంథాలయంను మరింత అభివృద్ధి చేయడం కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. గ్రంథాలయం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించి, మొక్కలు నాటాలని సూచించారు. ములుగు టౌన్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని అన్నారు. త్వరలోనే స్థానిక బస్ స్టేషన్ ఆవరణలోనే మోడల్ బస్టాండ్ నూతన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామన్నారు. పెండింగ్ పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ములుగు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని యువత, నిరుద్యోగులు ఉపయోగించుకుంటున్నారని అన్నారు. గ్రంథాలయానికి వచ్చే వారికి మధ్యాహ్నం భోజనం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాఠకులకు కావలసిన నూతన పుస్తకాలు ఉపాధి, విద్య ఉద్యోగాలకు అవసరమయ్యే వనరులను కూడా అందిస్తామని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, డి డబ్ల్యూ ఓ శిరీష తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం : మంత్రి సీతక్క



నవతెలంగాణ - ములుగు

ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని, మారుమూల ప్రాంతాల లోని చిన్న చిన్న తండల అనుసం ధానం కోసం లింకు రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి ధనసరి సీతక్క అన్నారు. మంగళవారం ములుగు మండలంలో రూ.2కోట్ల20లక్షలతో నిర్మిస్తున్న జాకారం నుండి ఇంచేర్ల్యపల్లి బీటీ రోడ్డు, రూ.80 లక్షలతో నిర్మిస్తున్న వెంకటేశ్వర్ల పల్లె నుండి మాడా లక్ష్మారెడ్డిపల్లె బీటీ రోడ్డు, రూ.80 లక్షలతో నిర్మిస్తున్న ఆర్అండ్‌బి రోడ్ నుంచి ఏసునగర్ బీటీ రోడ్డు, రూ.కోటి20లక్షలతో నిర్మిస్తున్న ఆర్అండ్‌బి రోడ్ నుంచి దేవనగర్ వయా యపలగడ్డ బీటీ రోడు పనులకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా కలెక్టర్ దివాకంలతో కలిసి శంకుస్థాపన చేశారు. పనులనునాణ్యతతో పూర్తి చేయాలని, నాసిరకంగా చేసే కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటాలని అన్నారు. మల్లంపల్లిలోని ఉమర్ ఖాన్‌కు చెందిన భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేస్తామని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు రూ.500 బోనస్ అందిస్తున్నదని, రైతు పండించిన ధాన్యం మొత్తం కొని, రైతు భరోసా అమలు చేస్తామని అన్నారు. అంతకు ముందు జాతీయ రహదారి డివైడర్ మధ్యలో ఎవెన్యూ ప్లాంటేషన్ మొక్కలను నాటి నీరు పోశారు. పంచాయతీరాజ్ ఎస్ఈ అజయ్‌కుమార్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, జిల్లా సంక్షేమ అధికారి శిరీష, ఎంపీడీఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



హెల్ప్ లైన్ నంబర్‌కు కాల్ చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్యా ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేలో ఇప్పటి వరకు సర్వే చేయబడని కుటుంబాలు తమ వివరాలను నమోదు చేయించుకునేందుకు హెల్ప్ లైన్ నంబర్ 897 8180036కు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధి రెండు పడక గదుల ఇండ్ల సముదాయంలోని 23వ బ్లాకులో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూక్యా కవిత, కుమార్ నివాసాల్లో సర్వే కార్యకలాపాలను పరిశీలించి, సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్ కార్తీక్ నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు. 23వ బ్లాకు పరిధిలో మొత్తం 208 ఇండ్లు ఉండగా, ఇప్పటి వరకు 180 ఇండ్ల సర్వే పూర్తయిందని ఎన్యూమరేటర్ వివరించారు.రానున్న రెండు రోజుల్లో మిగిలిన ఇండ్ల సర్వే పూర్తి చేయాలని సూచించారు. సర్వే నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎన్యూమరేటర్ కార్తీక్‌ను అభినందించారు. వేశాలపల్లి డబుల్ బెడ్ రూమ్‌లో నీటి సమస్యలపై స్థానికులు చేసిన విజ్ఞప్తికి కలెక్టర్ స్పందించి నీటి నిల్వ ట్యాంక్ పరిశీలించారు. విద్యుత్ అధికారులతో చర్చించి, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నోడల్ అధికారి సిద్ధార్థ, ఆర్డీఓ మంగిలాల్, తహసీల్దార్ శ్రీనివాసరావు, డబుల్ బెడ్‌రూమ్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మేర సురేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కళాయాత్ర కార్యక్రమాల ముమ్మరంగా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజాపాలన ప్రజా విజయోత్సవ వేడుకల సందర్భంగా, తెలంగాణ సాంస్కృతిక సారథి (టీఎస్సెస్) కళాకారులు ప్రజాపాలన కళాయాత్ర కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో సమాచార పౌర సంబంధాల శాఖ, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుండి వచ్చే నెల 7వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజపాలన కళాయాత్ర వాహనాలను ఆయన జెండా ఊపి ప్రా రంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గ్రామ, మున్సిపల్ వార్డుల్లో విస్తతం గా టీఎస్సెస్ కళాకారులు ఆటా.. పాట ద్వారా అవగాహన కల్పించడం ఈ కళా యాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి రోజు మూడు గ్రామాల్లో ఆటపాటలు ప్రదర్శనలు నిర్వహించాలని అన్నారు. ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను చేరువ చేసే విధంగా కళా ప్రదర్శనలు జరగాలని పేర్కొన్నారు. ప్రజాపాలన కళా యాత్రలో ప్రజలు, అధికారులు, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పర్యవేక్షణ చే యాలని సూచించారు. అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్వో శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జీఎం సిద్ధార్థ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు పాల్గొన్నారు.

బుగులోని వెంకటేశ్వర స్వామి ఆదాయం రూ.12లక్షల24వేలు : ఈఓ బిల్ల శ్రీనివాస్



నవతెలంగాణ-రేగొండ

మండలంలోని తిరుమలగిరి శివారు బుగులోని గుట్టల్లో ఈ నెల 14 నుండి 18 వరకు జరిగిన వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులు సమ ర్పించిన కానుకలను మంగళవారం దేవస్థానం ఆధ్వర్యంలో లెక్కించారు. నోట్లు ద్వారా రూ. 5,16,825, నాణెముల ద్వారా రూ.31620 మొత్తం రూ. 5,48, 445, మిశ్రమ వెండి 220 గ్రాములు ,టికెట్ బుక్స్ ప్రత్యేక దర్శనం ద్వారా రూ. 2,73,200, గండా దీపం రూ.8760, కేశఖండన రూ.9580, అర్చన రూ. 15550, తైబజార్ రూ. 18000, టెండర్స్ ద్వారా రూ.3,50,500 మొత్తంగా జాతర ఆదాయం రూ.12,24,034 వచ్చినట్టు అలయ ఈవో బిల్ల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ రొంటాల వెంకటస్వామి తెలిపారు. గత సంవత్సరం కన్నా రూ.2,46,000 అధికంగా వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశీలికులు కవిత, ధర్మకర్తలు, ఆలయ అర్చకులు కుర్మచలం వెంకటేశ్వర్లు, బిక్షపతి, స్థానికులు నిమ్మల విజేందర్, గంట గోపాల్, పొనగోటి బ్రహ్మం, పల్నాటి శ్రీను, సమితి సభ్యులు, పోలీస్ సిబ్బంది, గ్రామ కార్యదర్శి పాల్గొన్నారు.



గ్రంథాలయాలు సమాజాభివృద్ధికి సోపానాలు

- జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ లత

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

గ్రంథాలయాలు సమాజాభివృద్ధికి సోపానాలు అని జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టి శ్రీలత అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం లో నిర్వహిస్తున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో మంగళవారం విద్యార్థిని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శ్రీలత పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థుల ఉన్నత లక్ష్యాల సాధనలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యార్థి దశ నుంచే పుస్తకాలు, దినపత్రికలు పఠనం అలవర్చుకోవాలన్నారు.శాస్త్ర సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు అధునాతనమైన,సైన్స్ పరిశోధనలు వంటి అనేకమైన సమాచారం గ్రంథాలయంలో నిక్షిప్తమై ఉందని అనానరు. అనంతరం ముగ్గులు వేశారు పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు నేడు బహుమతులు ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు టి.చంద్రమౌళి, గ్రంథాల సిబ్బంది టీచంద్రమౌళి, పి.రవీందర్,బి .రాకేష్, మంజుల, వివిధ పాఠశాలల విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.



తాడ్వాయి మండలంలో 100శాతం సర్వే

నవతెలంగాణ -తాడ్వాయి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఇంత సమగ్ర కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సర్వే) మండలంలో 100శాతం పూర్తయినట్లు మండల అభివృద్ధి అధికారి సుమన వాణి తెలిపారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో 67మంది ఎన్యూమరేటర్లు, 9 మంది సూపర్వైజర్లు 7600 కుటుంబాలను పూర్తిస్థాయిలో సర్వే చేసినట్లు తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వేలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు పడ్డ కష్టం వర?తీతం అని ఎంపీడీవో సుమనవాని, తాసిల్దార్ గిరిబాబు, ఎంఈఓ కేశవరావు వారిని అభినందించారు. ఈనెల 20 నుండి 30 వరకు డాటా ఎంట్రీ చేపట్టనున్నట్లు తెలిపారు.

గంజాయి నిర్మూలనే లక్ష్యంగా డాగ్ స్క్వాడ్ తనిఖీలు : ఎస్ఐ అచ్చ కమలాకర్



నవతెలంగాణ-గోవిందరావుపేట

గంజాయి నిర్మూలనే లక్ష్యంగా డాగ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టినట్లు పస్రా ఎస్ఐ ఏ కమలాకర్ తెలిపారు. మంగళవారం మండలంలో ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశానుసారం జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాలు లేకుండా చేయాలి అనే లక్ష్యంతో పస్రా పోలీసు స్టేషన్ పరిధిలో సివిల్ పోలీస్‌లు, డాగ్ స్క్వాడ్ టీమ్‌తో ప్రతి కిరణం షాప్, పాన్ షాప్‌ను తనిఖీ చేశారు. గంజాయి కాని ప్రభుత్వం నిషేధించిన మత్తు పదార్థాలు వినియోగించినా, అమ్మినా వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరికైనా గంజాయి, నిషేధించిన మత్తు పదార్థాల సమాచారం ఉటే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై తెలిపారు.

కాళేశ్వరం ఆలయంలో సామూహిక దీపోత్సవం



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో దేవాదాయ ధర్మాదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారం కార్తీక మాసం ప్రతిరోజు సామూహిక దీపోత్సవ కార్యక్రమం, ఆకాశదీపం వెలిగించు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం సాయంత్రం ప్రధాన అర్చకులు టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సామూహిక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు దేవస్థానం నుండి పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు ఆలయ కార్యనిర్వహణాధికారి ఏ మారుతి అందజేశారు. ఈ కార్యక్ర మంలో పర్యవేక్షకులు బి శ్రీనివాస్‌గౌడ్, సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.



మూఢనమ్మకాల ప్రచారాలు నమ్మొద్దు

- రాయినిగూడెం పీహెచ్‌సీ డాక్టర్ ప్రసాద్

నవతెలంగాణ - ములుగు

మూఢనమ్మకాల ప్రచారాలను నమ్మద్దని, ఆరోగ్య సమస్య ఏర్పడిన వెంటనే ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లి చికిత్స తీసుకోవాలని రాయినిగూడెం పీహెచ్‌సీ డాక్టర్ ప్రసాద్ తెలిపారు. ములుగు మండలం రాయనిగూడెంపీహెచ్‌సీ పరిధి జంగాలపల్లి గ్రామంలో 2వ రోజు మంగళవారం ఆరోగ్య శిబిరం, వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యం సిబ్బందిని 10 టీములుగా విభజించి గ్రామంలో ప్రతి ఇంటింటినీ సందర్శించారు. జ్వరం, ఇతరవ్యాధిగ్రస్తులు ఉంటే వైద్య శిబిరాలకు పంపించి చికిత్స అందించారు. అనంతరం గ్రామ పెద్దలకు అవగాహన కల్పించారు. వైద్య బృందాలు 540 ఇండ్లను సందర్శించారు. వైద్య శిబిరానికి 212మందికి ఓపి సేవలు అందించారు. 45 మందికి రక్త నమోనాలను సేకరించారు. 145 మందికి బిపి, 50 మందికి మధుమేహం పరీక్షలు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్. శ్రీకాంత్, ఇన్‌చార్జి మాస్ మీడియా అధికారి సంపత్, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి దుర్గారావు సందర్శించి, మెడికల్ క్యాంపును, ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయినిగూడెం వైద్యాధికారి డాక్టర్ వైశాలి, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్లు నవ్యరాణి, డాక్టర్ నందకిషోర్ డాక్టర్ రవళి డాక్టర్, డాక్టర్. నవ్య, ఆరోగ్య విస్తరణ అధికారి సురేష్ బాబు, సూపర్వైజర్ దేవేందర్, నిర్మల మేరి వసంత ఉమారాణి ,ఆరోగ్య కార్యకర్తలు, సుజాత, నికిత ఊర్మిళ ల్యాబ్ టెక్నీషియన్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

- జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్

నవతెలంగాణ-గోవిందరావుపేట

నిరుపయోగమైన వస్తువుల నుండి ఉపయోగకరమైన వస్తువులను తయారు చేసుకునే విధంగా విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలని జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జిల్లా వి ద్యాశాఖ సైన్స్ విభాగంలోని నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో వేస్ట్ టు వెల్త్, నిరుపయోగ వస్తువులను సద్వినియోగం చేసుకోవడం అనే అంశంపై వి ద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నేషనల్ గ్రీన్ కార్ప్ (ఎన్ జీ సి) రాష్ట్ర ప్రాజెక్టు అధికారి విద్యా సాగర్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు బాల్యదశ నుండే విభిన్న ఆలోచనలు సృజనాత్మకత కలిగి ఉండి వాటిని సద్వినియోగంలోకి తీసుకురావాలన్నారు. అనంతరం అప్పని జయదేవ్ మాట్లాడుతూ ప్రకృతిలో నిరుపయోగ వస్తువంటూ ఏదీ ఉండదని, మనం చూసే కోణాన్ని బట్టి దాన్ని వినియోగించడం జరుగుతుందని అన్నారు. ప్రతి వస్తువులను ఏదోలా వినియోగించుకునేలా కృషి చేస్తే పర్యావరణ కాలుష్యాన్ని నివారించొచ్చన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ కాటం మల్లారెడ్డి, గోవిందరావుపేట మండల విద్యాశాఖ అధికారి గొంది దివాకర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీని వాస్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల నోడల్ అధికారి కుందూరు సోమారెడ్డి, జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షులు శిర్ప సతీష్, డి సి ఈ బి సహాయ కార్యదర్శి విక్రం రాజ్, మండల విద్యా వనరుల కేంద్రం డాటా ఎంట్రీ ఆపరేటర్ విష్ణు, న్యాయ నిర్ణేతలుగా జూనియర్ లెక్చరర్లు బిందు, గణపతి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు

నవతెలంగాణ-పాలకుర్తి



మాజీ ప్రధాని ఇందిరాగాంధీ స్ఫూర్తితో పాలకుర్తి నియోజకవర్గం లో 15 ఏళ్ల రాక్షస పాలనను అతి చిన్న వయసులో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అంతం అందించింది అంటూ సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిపై ప్రశంసల జల్లుకురిపించారు. మంగళవారం హన్మకొండలో జరిగిన ఇందిరా మహిళా శక్తి ప్రజా పాలన విజయోత్సవ సభలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గురించి ప్రజలకు వివరించారు. మహిళా శక్తిని ఏ శక్తిఆపదని, కొండను బద్దలు కొట్టిన ఘనత యశస్విని రెడ్డికి దక్కిందని అభివర్ణించారు. దీంతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వేదికపై నుడి ప్రజలకు అభివాదం చేయడంతో సభలో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు కేరింతలు పెట్టారు.

స్వామివారి ఎదుర్కొల్లు కార్యక్రమం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని జీడికల్ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీరాచల శ్రీరామచంద్రస్వామి దేవాలయం కార్తీక మాసం బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి శ్రీరామచంద్రస్వామి ఎదుర్కొల్ల కార్యక్రమం వేదపండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఆలయ ప్రాంగణంలో సీతమ్మ వారిపై కొందరు, రామచంద్రస్వామి వైపు కొందరు పాల్గొని సంప్రదాయంగా చేపట్టారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏలే నర్సింహులు అలియాస్ మూర్తి, ఈఓలు వంశీ, కెకె.రాములు, డైరెక్టర్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

గర్భకోశ వ్యాధులనుండి గేదెలను కాపాడుకోవాలి

నవతెలంగాణ-పాలకుర్తి

గర్భకోశ వ్యాధులనుండి పాడి గేదెలను, పశువులను కాపాడుకోవాలని మండల పశు వైద్యాధికారి దేవిరెడ్డి అశోక్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని తీగారంలో జిల్లా పశుగణాభివద్ధిసంస్థ, జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మాజీ సర్పంచ్ పోగు రాజేశ్వరి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సోమయ్య, బైకాని ఐలేష్ యాదవ్, జేవివో శివప్రసాద్, వై.రాజేశ్వర్‌రావు, చిక్కుడు సమ్మయ్య, రాగిరి సమ్మయ్య, మధుమోహన్, ఏ.వెంకటయ్య, పశువైద్య సిబ్బంది పాషా, బెల్లి కుమార్, నీలరపు రాములు,బైకాని శ్రీను ,బత్తుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-పాలకుర్తి

వికలాంగుల సమస్యను పరిష్కరించి, సంక్షేమ పథకాల్లో వికలగులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని వికలాంగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి పోలేపాక శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో గల గౌడ సంఘం కమ్యూనిటీ హాల్లో వికలాంగుల సంఘం నాయకులు దిండిగళ్ళ వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో శంకర్ మాట్లాడుతూ వికలాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలైన వికలాంగులకు రూ.6వేలు పెన్షన్‌ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 26న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే బహిరంగసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కునుసోత్ రెడ్డినాయక్, కోతి శ్రీనివాస్, గాదరి శోభ, శివరాత్రి వెంకటేష్, మహమ్మద్ ఇబ్రహీం, సంధ్య బొంకూరు ఉప్పలయ్య నర్ర సోమన్న, యాట లక్ష్మణ్, శివరాత్రి స్వర్ణ, రాంబాబు, కాసోజు భీష్మ చారి పాల్గొన్నారు.

మహిమన్విత క్షేత్రం శ్రీ వీరాచల జీడికంటి

- నేడు స్వామి వారి తిరుక్కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-లింగాలఘణపురం



రెండవ భద్రాద్రి పేరుగాంచిన ప్రతి ఏటా రెండు పర్యాయాలుగా రాములోడి కళ్యాణంతో పావనమైన పుణ్యక్షేత్రం. సీతమ్మ కోరిందని మాయలేడిని వెంటాడుతూ శ్రీరాముడు పాదం మోపిన పవిత్ర ప్రాంతం జీడికల్. బంగారు జింక రూపంలోని మారీచుడు రామబాణంతో ప్రాణాలు వదిలిన ప్రదేశం లేడిబండగా ప్రసిద్ధి గాంచిన ప్రాంతం.రాముడు బాణం ఎక్కుపెట్టిన చోట బండ పై అదిమిన పాదాల గుర్తులు రాముడు చరిత్రకు తరతరాల జాడలయ్యాయి.స్వయంభూ మూలవిరాటుగా దశరథతనయుడు కొలువైన జీడికల్ రామాలయం ప్రస్తుతం బ్రహ్మోత్సవాలకు ముస్తాబువుతుంది. జగన్మతా జానకిదేవితో శ్రీరామ కళ్యాణమహోత్సవానికి ఏర్పాటు పూర్తిచేశారు. కార్తీక పంచమి సంధర్భంగా ఈనెల20 న కళ్యాణానికి సుముహూర్తం సమీపిస్తోంది.ఈఆలయం స్వయంభూ రామచంద్ర మూర్తికి శ్రీరామనవమి, కార్తీకపంచమిరోజుల్లో కళ్యాణం జరిపిస్తుంటారు. రామయ్య మీసాలతో దర్శనమివ్వడం ఇక్కడి ప్రత్యేకత.గర్భాలయంలో 40అడుగు లోతైన పాలగుండంలోని జలంతీర్థమవుతుంది. లేడిబండపై రాముడి బొటనవేలు ముద్రిక నుంచి నీరుఉబికి రావడం విశేషం.నైజాం కాలంలో స్వామి వారిని నమ్ముకున్న నవాబుకు మగసంతానం కలిగిందని ఆ భక్తితోనే కార్తీక మాసంలో జరిగే కళ్యాణానికి పట్టువస్త్రాలు, ముత్యాలతలంబ్రాలు సమర్పించినట్లు చరిత్రాక ఆధారాలున్నాయి. వీరాచలంలో తపస్సు చేస్తున్న వీరుడుకి దర్శనమిచ్చి ఆ వీరుడి కోరిక మేరకు వీరాచలంకొండపైస్వామి కొలువయ్యారని పురణాగాథలు చేపుతున్నాయి.

నేడు శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

జరుగుతున్న స్వామి కళ్యాణమహోత్సవానికి యాదాద్రి శ్రీ లక్ష్మీన రసింహ స్వామి దేవాలయం వారిచే ,ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపి కడియం కావ్యలు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నా రు. భక్తులకు ఇలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ధర్మకర్త మండలి అధికారులు భారీ ఏర్పాట్లను చేపట్టారు ఆలయావరణంలో చలువ పందిర్లు, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించారు. ఆలేరు, జనగామ, మోత్కూర్ బస్టాండ్ నుండి ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు అందుబాటులో ఉన్నాయి

కళ్యాణం ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్

శ్రీ వీరాచల జిడికంటి శ్రీ రామచంద్రస్వామి దేవాలయం లో కార్తీక మాసం బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సందర్శించి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా అధికారులతో అభివద్ధి కార్యక్రమాలపై సౌకర్యాలపై వసతులకు ఏర్పాటు అధికారం అడిగి తెలుసుకున్నారు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వీరితోపాటు ఆర్డీవో గోపి ఇన్చార్జి తాసిల్దార్ అండాలు ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఈవో లు వంశీ కేకే రాములు దేవస్థానం చైర్మన్ ఏలే నరసింహులు మూర్తి ఎంపీఓ రఘురామకష్ణ ధర్మకర్త మండలి సభ్యులు ఆలయ సిబ్బంది అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) బలోపేతానికి ప్రజల సహకారం అవసరం

జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



సీపీఐ(ఎం) బలోపేతానికి ప్రజల సహకారం అవసరమని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో సీనియర్ నాయకులు కుర్ర ఉప్పలయ్య అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సీపీఐ(ఎం) పార్టీ నిర్మాణ మహాసభలు క్షేత్రస్థాయి నుండి అఖిల భారత స్థాయి వరకు మూడేండ్లకోసారి జరుగుతాయన్నారు. నియోజకవర్గ కేంద్రంలో డిసెంబర్ 27, 28 తేదీల్లో స్టేషన్ ఘనపూర్‌లో పార్టీ జిల్లా మహా సభలు జరగనున్నట్లు పిలుపునిచ్చారు. ఇప్పటికే మహాసభలను విజయవంతం చేసేందుకు పార్టీ గ్రామ శాఖలు సన్నద్ధం అవుతున్నాయన్నారు. మహాసభల నిర్వహణకు ప్రజలు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, మేధావులు, సహాయ సహకారాలు అందించి జిల్లా మహాసభలను విజయవంతానికి భాగస్వాములు కావాలన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కొడెపాక యాకయ్య మండల కమిటీ సభ్యులు కుర్ర ఉప్పలయ్య కత్తుల రాజు, చిలుముల్ల భాస్కర్, యార మోహన్, తోడంగల ఐలయ్య, మంద మహేందర్, సముద్రాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రానికి చెందిన ఎదునూరి మల్లయ్య అకాల మరణించగా మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి బియ్యన్ని బిఆర్ఎస్ మండల నాయకులు ఎడ్ల రాజు అందించారు. ఈ కార్యక్రమంలో ఎదునూరి వీరన్న, సోమ నరసయ్య, బాలరాజ్, పెద్దవీరయ్య, బోయిని శ్రీరాములు, ఎదునూరి బాలయ్య, పెద్ద అంజయ్య, కేలపు లక్ష్మీనారాయణ, అంజయ్య, బోయిని యాకు, సత్తయ్య, నరసింహులు, చెన్నూరి లింగరాజు, మల్లేష్, అశోక్‌లు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ స్ఫూర్తితో తెలంగాణలో ప్రజాపాలన : ఎమ్మెల్యే

నవతెలంగాణ-పాలకుర్తి



భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ స్ఫూర్తితో తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రంలో గల గుడివాడ చౌరస్తాలో వరంగల్‌లో జరిగే సీఎం రేవంత్‌రెడ్డి విజయోత్సవ సభకు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ స్ఫూర్తితో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి గౌడ్, ఎర్రబెల్లి రాఘవరావు, వీరమనేని యాకాంతరా వు, గుగ్గిళ్ళ ఆదినారాయణ, గడ్డం యాక సోమయ్య, బొమ్మగాని భాస్కర్‌గౌడ్, నలమాస రమేష్ గౌడ్, మొలుగూరి యాకయ్య గౌడ్, కమ్మగాని నాగన్న గౌడ్, పెనుగొండ రమేష్, బండిపెల్లి మనమ్మ, లావుడియా మంజుల, గోనె మహేందర్‌రెడ్డి, భాస్కర్‌నాయక్, హరీష్, బైకాని ఐలేష్, భాస్కర్‌లు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకూడదు

- పెంబర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-జనగామ

ధాన్యం కొనుగోలులో రైతులకుఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం జనగామ మండలం పెంబర్తిలోని సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్ లతో కలిసి సందర్శించారు.

ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ఎంతమంది రైతుల ధాన్యం కొనుగోలు చేశారు ?, ఓపిఎంఎస్‌లో ఎంతమంది రైతుల వివరాలు నమోదు చేశారు ? అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రంలో 75 మంది రైతులకు గాను 69 మంది రైతుల ధాన్యం కొనుగోలు చేసి మిల్లుకు పంపడం జరిగినదని, అదేవిధంగా 69 మంది రైతుల వివరాలు ఓపిఎంఎస్ నందు నమోదు చేయగా ఆయా రైతుల ఖాతాల్లో డబ్బు జమ కాబడినదని కొనుగోలు కేంద్ర ఇంచార్జ్ వివరించారు. కొనుగోలు కేంద్రంలో పోసిన ధాన్యంకుప్పలను ప్రిన్సిపల్ సెక్రెటరీ కలెక్టర్‌తో కలిసి తేమశాతం పరిశీలించారు. హమాలీలు తూకం వేస్తున్న వివరాలుమ పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ జిల్లాలో ఉన్న కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరును ప్రిన్సిపల్ సెక్రెటరీ కి తెలియజేసారు.

ఈకార్యక్రమంలో జనగామ ఆర్‌డిఓ గోపిరామ్, ఎమ్మార్వో హుస్సేన్, వ్యవసాయ శాఖ అధికారులు, డిఎస్‌ఓ సరస్వతి, డిటిసిఎస్ శ్రీనివాస్, పిఏసియస్ సిఈఓ రాంమోహన్, రైతులు పాల్గొన్నారు.

దోపిడీ వ్యవస్థను రూపుమాపడమే సీపీఐ(ఎం) ఏకైక లక్ష్యం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-దేవరుప్పుల





దేశంలో దోపిడివ్యవస్థ రూపుమాపడమే సీపీఐ(ఎం) పార్టీ ఏకైక లక్ష్యమని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సింగరాజుపల్లిలో సీపీఐ(ఎం) ఐదవ మండల మహాసభ సందర్భంగా ఆ గ్రామంలోని ప్రధాన కూడలిలో పార్టీజెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం రెడ్డిరాజుల నారాయణ అధ్యక్షతన మండల మహాసభను అదే గ్రామంలోని తుమ్మగార్డెన్స్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశంలో పేదవాడి శ్రమదోపిడీ జరుగుతుందని శ్రమకు తగ్గ ఫలితం దక్కే వరకు సీపీఐ(ఎం) ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. శ్రమకు తగినవేతనం దక్కాలంటే అసంఘటిత కార్మికులంతా సంఘటితంగా ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. దేశంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం బడా పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ ప్రజాసంక్షేమాన్ని ఎప్పుడో మరిచారని , రాష్ట్రంలో ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారుగా సంవత్సరం గడుస్తున్న పేదవాడి ఆశలు ఆకాంక్షల దగ్గ కృషి చేయకుండా ప్రభుత్వం మాటలతో కాలమెల్లదిస్తుందన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని రేషన్ కార్డులు, వితంతు పెన్షన్స్ కొరకు ప్రజలు ఎదురు చూస్తున్నారని, అర్హులైన పేదలందరికీ రూ.5లక్షలు ఇచ్చి ఇండ్లు వెంటనే నిర్మించి ఇవ్వాలని ఆయన అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యంపై ఉన్న శ్రద్ధ ప్రజలపై ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, మునిగల రమేష్, చిట్యాల సోమన్న, మాసంపల్లి నాగయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ, సీఐటీయూ నాయకులు బత్తిని వెంకన్న, బస్వ రామచంద్రం, వెంకట్‌రెడ్డి, చింత మైషయ, కొప్పుల ఉప్పలయ్య, ఐలపు రం నరసమ్మ గడ్డం యాదగిరి, పయ్యావుల బిక్షపతి, రాపాక రంగయ్యయాదిరెడ్డి, మాధవరెడ్డి, అయోధ్య పాల్గొన్నారు.

లగచర్లలో బలవంతపు భూసేకరణ నిలిపి వేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి

నవతెలంగాణ-జనగామ



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గం కొడంగల్ పరిధి లోని లాగచర్లలో బడ కార్పొరేట్ ఫార్మా కంపెనీల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న బలవంతపు భూసేకరణ వెంటనే నిలుపుదల చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి డిమాండ్ చేశారు. మంగళవారం సీఎం హనుమకొండ జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా సోమవారం అర్ధరాత్రి నుండి జనగామ జిల్లాకు చెందిన లంబాడా గిరిజన నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్లో నిర్బంధించారు. ఈ విషయం తెలిసి బూడిద గోపి జనగామ పోలీస్ స్టేషన్ వెళ్లి అరెస్టు చేయబడ్డ గిరిజన నాయకులను పరామర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా ప్రజా అనుకూల విధానాలు తీసుకు వస్తారని, వర్గాల ప్రజలకు సముచిత గౌరవం న్యాయం చేస్తారని ప్రజలు ఆశించారన్నారు. కానీ అధికారంలో వచ్చిన రేవంత్ రెడ్డి సర్కారు చేపడుతున్న చర్యలు ప్రజా వ్యతిరేక పాలనవైపు అడుగులు వేస్తుందన్నారు. సమాజంలో అట్టడుగు వర్గాలైన నోరులేని అమాయక గిరిజనుల, దళితుల పేదల భూములను బడా కార్పొరేట్ కంపెనీల కోసం ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో పోలీసుల నిఘా నీడలో బలవంతపు భూ సేకరణకు పాల్పడడం దారుణమన్నారు. మా భూములు ఇవ్వమని అడ్డు తిరిగిన ప్రజలను అక్రమ కేసులతో జైలుపాలు చేస్తూ లగిచర్ల చుట్టూ గిరిజన తండాలలో చుట్టు గ్రామాల్లో పోలీస్ క్యాంపు లతో ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేసే విధానాలను వెనుక తీసుకోని డిమాండ్ చేశారు. వారిపై మోపిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. జనగామ పోలీసులు ముందస్తుగా అరెస్టు అయినవారిలో గిరిజన సంఘం నాయకులు అజ్మీరా స్వామినాయక్, ధరావత్ శంకర్ నాయక్, సేవాలాల్ సేన జనగామ జిల్లా అధ్యక్షులు, వాంకుడోత్ అనిత, కుర్ర కాల్ రామ్ నాయక్, నరేష్ నాయక్,

కొర్ర రాజేందర్ నాయక్, తేజావత్ వినోద్, ధరంసోత్ కొమురెల్లి, బానోతు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్
- గుర్తింపు సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి
- సీఐటీయూ ఆధ్వర్యంలో డిపో ఎదుట ధర్నా



నవతెలంగాణ-జనగామ



2019 డిసెంబర్ నుండి ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధించిన ఆంక్షలను ఎత్తివేసి తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) జనగామ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులోభాగంగా ఆర్టిసి డిపో ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా హాజరైన సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల ఐక్యతను విచ్చినం చేయడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల ఉద్యమంపై ఆంక్షలు విధించిందన్నారు. కార్మికుల నుండి ప్రశ్నలే రాకుండా చేయడం ద్వారా ఆర్టీసీని తమ ఇష్టానుసారంగా నడపడం కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న ఆర్టీసీ అధికారులు, డిపో మేనేజర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పని గంటలు, పనివేళలు పనిభారాలు, విపరీతంగా పెంచుతున్నారన్నారు.

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆర్టీసీలో యూనియన్ కార్యకర్తలకు అనుమతిస్తామని కాంగ్రెస్ పార్టీ కార్మికులకు హామీఇచ్చి అధికారంలోకి వచ్చి 11 నెలలు పూర్తయినా ఇంత వరకు ఆ హామీని అమలు చేయడం లేదన్నారు. పైగా గత ప్రభుత్వం నియమించిన వెల్ఫేర్ కమిటీలను కొత్తవారితో నియమించాలని ఆర్టీసీని ఆదేశించడం ద్వారా ఆర్టీసీ కార్మిక ఉద్యమంపై ఆంక్షలు ఎత్తివేసి ఉద్దేశంలో నేటి కాంగ్రెస్ ప్రభుత్వం లేదని చెప్పకనే చెప్పిందన్నారు. గడిచిన 11నెలల కాలంలో రవాణా మంత్రి గానీ, ఆర్టీసీ యాజమాన్యం గాని ఒక్కసారి కూడా సమావేశం నిర్వహించలేదన్నారు. కార్మిక సంఘాల ఏర్పాటు చేసుకోవడం అనేది పాలకుల బిక్షకాదు, కొన్ని సంవత్సరాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కు అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రజాతంత్ర హక్కులను కాలరాయడం, యూనియన్ కార్యకలాపాలపై ఆంక్షలు విధించడం, కార్మికుల గొంతుక కాకుండా రాష్ట్ర ప్రజల ప్రజాతంత్ర హక్కులను కూడా హరించేప్రమాదం ఉందన్నారు. ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించి ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో కార్మికుల్ని భాగస్వామ్యం చేయాలన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రభావం వలన ప్రయాణికుల సంఖ్య రద్దీ పెరిగి బస్సుల సంఖ్య పెంచాలని వారు డిమాండ్ చేశారు.

వారంలో ఆరు రోజులపాటు సింగిల్ డ్యూటీ చేస్తున్నారని, సిబ్బంది సరిపోను లేరని, ఆఫ్ క్యాన్సిల్ చేసి డబల్ డ్యూటీలు చేయాలని కార్మికులపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. మహిళా కండక్టర్లు అని చూడకుండా అర్ధరాత్రి వరకు డ్యూటీలు చేయిస్తూ పనిభారం పెంచుతున్నారన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ కార్మికుల సమస్యల్ని పరిష్కరించి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

ఈ ధర్నా కార్యక్రమం అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిపో మేనేజర్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా నాయకులు సతీష్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు తాండ్ర ఆనందం, బూడిద ప్రశాంత్, వడ్డేపల్లి బ్లెస్సింగ్ టన్, మల్లేష్‌రాజ్, కచ్చగళ్ల వెంకటేష్, ఎండి మునీర్, ఉపేందర్ గౌడ్, శివ,చీర శ్రీను, రమేష్, మల్లేష్, ఉమేందర్, ఒద్య, ఆర్‌టీసీ కార్మి కులు తదితరులు పాల్గొన్నారు.

వల్మిడి- ముత్తారం మధ్య కూలిన బ్రిడ్జి

- రాకపోకలకు అంతరాయం - వాహనదారులకు తప్పని తిప్పలు



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని వల్మిడీ-ముత్తారం గ్రామాల మధ్య 35ఏళ్ల క్రితం నిర్మించిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరి మంగళవారం ఒక్కసారిగా కూలడంతో ప్రజలు భయాందోళనకుగురయ్యారు. వల్మిడి-ముత్తారం గ్రామాల మధ్య వాగు ఉండడంతో వాహనదారులకు, రైతులకు ఇబ్బందులను తొలగించేందుకు 1990 లో వల్మిడి-ముత్తారం గ్రామాల మధ్య ఉన్న వాగుపై బ్రిడ్జిని నిర్మించారు. భారీ వర్షాలకు వాగు ఉధృతంగా ప్రవహించడంతో పాటు, బ్రిడ్జి పైనుండి వరద నీరువెళ్లేదని స్థానికులు తెలిపారు. బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో పెచ్చులు పెచ్చులుగా భారీశబ్దంతో కూలిందని వివరించారు. బ్రిడ్జి కూలడంతో సంఘటన స్థలానికి చేరుకున్న స్థానికులు భారీగేట్‌ను ఏర్పాటు చేసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టి ఉన్నతాధికారులకు సమాచారాన్ని అందించారు. నిత్యం రద్దీగా ఉండే అర్థదారిపై విద్యార్థిని విద్యార్థులతో పాఠశాల బస్సులు వెళ్లే సమయంలో బ్రిడ్జి ఒక్కసారిగా కూలడం విస్మయానికి గురిచేసింది. వాహనాలు లేని సమయంలో బ్రిడ్జి కూలడంతో వాహనదారులు, పాఠశాలల యజమానులు ఊపిరి పీల్చుకున్నారు.

పాలకుర్తి నుండి వల్మిడి వరకు ఉన్న రోడ్డును డబుల్ రోడ్డు గా గత పాలకులు అభివృద్ధి చేసినప్పటికీ శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిని పునరుద్ధరించేందుకు దృష్టిలేదనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా నూతనంగా బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని,వాహనదారులకు ఎలాంటిఅసౌకర్యాలు కలగకుండా తాత్కాలికంగా రోడ్డు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

జిల్లాలో బెల్ట్ షాపులను అరికట్టాలి

21న ఎక్సైజ్ జిల్లా కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ధర్నా

నవతెలంగాణ-జనగామ



బెల్ట్ షాపులను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21న ఎక్సైజ్‌శాఖ జిల్లా కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి జోగుప్రకాష్ పిలుపునిచ్చారు.మంగళవారం జనగామపట్టణ సీపీఐ(ఎం) కార్యాలయంలో కళ్యాణం లింగం అధ్యక్షతన జరిగిన స మావేశంలో ప్రకాష్ మాట్లాడుతూ ఏరులై పారుతున్న మద్యం అమ్మకాలను తగ్గించడానికి జిల్లాలోని బెల్ట్ షాపులను వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. జనగామ పట్టణంలో విచ్చలవిడిగా నడిపిస్తున్న బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతోందన్నారు. పట్టణంలోని ఆయా వార్డులలో బెల్ట్ షాపులు వైన్ షాపులను తలపిస్తున్నాయన్నారు. బెల్ట్‌షాపులను నియంత్రించవలసిన ఎక్సైజ్ శాఖ వైన్స్ యజమానులు ఇచ్చే మామూళ్ల మత్తులో మునిగిపోతూ -ప్రజల ఆవేదన అర్థం చేసుకోవడం లేదని విమర్శించారు.నియంత్రించవలసిన ఎక్సైజ్‌శాఖ అధికారులు వైన్స్ యజమానులకు సహకరిస్తూ గ్రామాల్లో, జనగామ పట్టణంలో- బెల్ట్ షాపులు నిర్వహించేలా సహకరిస్తున్నారన్నారు. జనగామ పట్టణంతో పాటు జిల్లాలోని బెల్టు షాపులను ఎక్సైజ్ అధికారులు నియంచకు నియంత్రించకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈనెల 21వ తేదీన జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ జిల్లా కార్యాలయం ఎదుట నిర్వహించు ధర్నాలు జిల్లా వ్యాప్తంగా ప్రజలు పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) నాయకులు బండ సౌందర్య ఎర్ర రజిత, అంజమ్మ, కొమ్మ గళ్ళమణి, పద్మ, ఏసుల కమల, రజియా తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రజాప్రతినిధుల అరెస్ట్

నవతెలంగాణ-పాలకుర్తి

సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా మంగళవారం బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులను పోలీసులు ముందస్తుగా అరెస్టుచేసి అదుపులో తీసుకున్నారు. లగచర్ల ఘటనను నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనను అడ్డుకుంటామని బిఆర్ఎస్ అనుబంధ విభాగం ఎస్టీ సెల్ ప్రకటించడంతో అప్రమత్తమైన పోలీసులు జరుకుల బాలునాయక్‌ను, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లావుడియా దేవానాయక్, ముత్తారం మాజీ సర్పంచ్ కల్వల భాస్కర్ రెడ్డిలను అరెస్టు చేశారు.

ప్రజా పాలకుడికి భయమెందుకు

నవతెలంగాణ-లింగాలఘనపురం

అక్రమ అరెస్టులు, నిర్బంధాలు ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్వీర్యానికి సంకేతాలని, మాది ప్రజాపాలన అని చెప్పుకోబడుతున్న ప్రజాపాలకుడికి భయమెందుకని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన దృష్ట్యా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు రాగల్ల ఉపేందర్ మాదిగ, సందన రవీందర్ మాదిగను అదుపులోకి తీసుకొని లింగాలఘనపూర్ పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్రమ నిర్బందాలతో ప్రజాస్వామిక ఆకాంక్షలను అణచివేయలేరన్నారు.

ఆటో కార్మికుల హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, ఏడాదికి రూ.12వేలు అందిస్తామని, ఇందిరమ్మ ఇళ్లకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఆటో కార్మికుల సంఘం అధ్యక్షులు యాకూబ్ పాషా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆటో కార్మికులతో కలిసి మాట్లాడారు.ఈ కార్య క్రమంలో ఆటో యూనియన్ కార్మికులు అందె దివాకర్ , అందే రాజు , లక్ష్మణ్ , కనకయ్య , సురేష్ , రవి, సిద్ధులు , కుమార్ , రమేష్ పలువురు పాల్గొన్నారు.

విజయోత్సవ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-లింగాలఘణపురం

వరంగల్ లో జరిగిన కాంగ్రెస్ విజయోత్సవ సభకు కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు శ్రేణులు ముఖ్య నాయకులు మంగళవారం తరలి వెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి నెల్లుట్ల బైపాస్ వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారి చేరుకొని తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింలు మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ శ్రీలత రాజ రవీందర్ రెడ్డి దేవస్థానం డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి లక్ష్మీనరసింహులు జిల్లా నాయకులు మల్లారెడ్డి బిట్ల బాబు అశోక్ నాగరాజు నాగేందర్ రాజు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నర్సింగ్ రమేష్ సంపత్ అనిల్ బిక్షపతి చంద్రయ్య రాజశేఖర్ అంజనేయులు శ్రీశైలం రవి విజయ మనోహర్ రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా కమిటీలో మండలం నుండి నలుగురికీ చోటు

జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా శ్రీనివాస్ మూడవసారి ఎన్నిక



నవతెలంగాణ-గార్ల:

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా మండల కేంద్రానికి చెందిన కందునూరి శ్రీనివాస్ మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డోర్నకల్ పట్టణంలో బిషప్ అజరయ్య ఫంక్షన్ హాల్ లో వై.వెంకటయ్యనగర్ లో ఇటీవల జరిగిన జిల్లా మూడవ మహాసభలలో శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. శ్రీనివాస్ గతంలో మండల కార్యదర్శిగా నాలుగు సార్లు పని చేశారు. మోటర్ ఫీల్డ్ నుంచి వచ్చిన శ్రీనివాస్ నిరంతరం ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికైనారు. శ్రీనివాస్ ప్రస్తుతం సీఐటీయూ మండల కన్వీనర్‌గా కూడా కార్మికుల ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నిక చేసిన రాష్ట్ర, జిల్లా కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు

జిల్లా కమిటీ సభ్యురాలుగా సత్యవతి ఎన్నిక

జిల్లా కమిటీ సభ్యురాలుగా మండల కేంద్రానికి చెందిన అలువాల సత్యవతి ఎంపికైనట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల పాటు డోర్నకల్ పట్టణ కేంద్రంలో జరిగిన ఆ పార్టీ జిల్లా మూడవ మహాసభలలో ఎంపికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా సత్యవతి మాట్లాడుతూ పార్టీ జిల్లా కమిటీ ఆదేశాల ప్రకారం, రాష్ట్ర కమిటీ ఇచ్చే పిలుపులలో ప్రజలను సమీకరించి అందోళనలు, ధర్నాలను చేపడతామని చెప్పారు. సత్యవతి ప్రస్తుతం ఐద్వా మండల కార్యదర్శి గా, సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా పార్టీలో పని చేస్తున్నారు. తనపై బాధ్యతతో జిల్లా కమిటీ కి ఎంపిక చేసిన సీపీఐ(ఎం) రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులకు కతజ్ఞతలు తెలిపారు.

మూడవ సారి జిల్లా కమిటికి ఎన్నికైన కందునూరి కవిత..

డోర్నకల్ లో ఇటీవల జరిగిన సీపీఐ(ఎం) జిల్లా మహసభలలో జిల్లా కమిటీ సభ్యురాలుగా కందునూరి కవిత మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కవితా ఐద్వా జిల్లా అధ్యక్షురాలుగా పని చేస్తున్నారు. జిల్లా కమిటీకి ఎంపిక చేసిన రాష్ట్ర, జిల్లా కమిటీలకు ధన్యావాదాలు తెలిపారు.

జిల్లా కమిటికి రెండవ సారి ఎన్నికైన హరి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులుగా మండలం లోని ముత్తితండాకు చెందిన భూక్య హరి రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. హరి ప్రస్తుతం తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నారు. జిల్లా కమిటీకి ఎంపిక చేసిన రాష్ట్ర, జిల్లా కమిటీలకు ధన్యావాదాలు తెలిపారు.

టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా జి.లింగానాయక్, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ ప్రభాకర్‌లు ఏకగ్రీవం

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండల టీఎస్ యూటీఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యూటీఎఫ్ ఉద్యమస్ఫూర్తికి, పోరాటపటిమకు ప్రభావితమై వివిధ సంఘాల నుండి ఉపాధ్యాయులు యూటీఎఫ్ చేరారన్నారు.మండల కమిటీ అధ్యక్షులుగా గుగులోత్ లింగానాయక్, ప్రధాన కార్యదర్శిగా చెరుకుపల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా నెహ్రూ, కళ్యాణి, కోశాధికారిగా యాకయ్య, కార్యదర్శులుగా మారెడ్డి, దేవులా, మురళీకృష్ణ, ఐలయ్య, ఉప్పలమ్మ చంద్రశేఖర్‌లు, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా శ్యాంబాబు, అకాడమిక్ కమిటీ కన్వీనర్లుగా లాల్ చంద్, నిర్మల గురుకులాల కమిటీ కన్వీనర్లు గా సుభాషిని, భారతి కేజీబీవీ కన్వీనర్‌గా జ్యోతి, మోడల్ స్కూల్ కన్వీనర్‌గా నాగార్జున, కల్చరల్ కన్వీనర్‌గా నరేష్, జిల్లా కన్వీనర్లుగా నందిగామ. జనార్ధన చారి, గోవర్ధన్, మంగు ఎఫ్ డబ్ల్యూ కన్వీనర్‌గా రామకష్ణలు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా అధ్యక్షులు లింగానాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాడుతున్న ఏకైక సంఘం టీఎస్ యూటీఎఫ్ మాత్రమేనన్నారు. సామాజిక స్పృహతో సమాజంలో ఎన్నో సమస్యలపై పోరాడుతున్న సంఘం చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై తనతోపాటు వివిధ సంఘాల్లో పనిచేస్తున్న వారు టీఎస్ యూటీఎఫ్‌లో చేరడం ఆనందదాయకమని, సంఘ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.తమ ఎన్నిక కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

గ్రంథాలయాలు సమాజానికి తలమానికలు

కవి, రచయిత సంకేపల్లి కీర్తన రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రంథాలయాలు సమాజానికి తలమానికలని కవి రచయిత సంకేపల్లి కీర్తనరెడ్డి అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా, మంగళవారం హైస్కూల్ స్థాయి విద్యార్థినిలకు, ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కవయిత్రి, జీవన వీణ పుస్తకం రచయిత్రి సంకపల్లి కీర్తన రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు సమాజానికి తలమానికాలని, పుస్తకాలు దారి దీపాలు అవి అజ్ఞానపు సమాజానికి వెలుతురని, ఇచ్చే క్రాంతి కిరణాలు అని కొనియాడారు. తెలియని ప్రపంచాన్ని మనకు చూపించి, మన నడవడిక ఆలోచనలు సక్రమమార్గంలో పయనించడానికి పుస్తకానికి మించిన సాధనం ఏది లేదన్నారు. ఇవాళ మహిళలు ఆకాశంలో సగం అనంతకోటి నక్షత్రాల్లో సగం అని చెప్పి అన్ని రంగాల్లో ముందు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్స్ జి.విజయేందర్, సీహెచ్.రవి రుద్రారపు వీరేందర్, బొడ్డుపల్లి భూలక్ష్మి అబ్బ గాని భాస్కర్, హిమబిందు, ఆర్‌పే సూరజ్, బాలాజీ ఆర్‌సీ విజ్ఞాన్, గ్రంథాలయ పాఠకులు, పుస్తక ప్రియులు సాహితీవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా జాటోత్ నరేష్, ప్రధాన కార్యదర్శిగా బోడపట్ల లింగన్న

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మున్సిపల్ పార్కులో జరిగిన సర్వసభ్య సమావేశంలో మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడుగా జాటోతు నరేష్ , ఉపాధ్యక్షులుగా బానోతు రవి, ప్రధాన కార్యదర్శి బోడపట్ల లింగన్న , కోశాధికారిగా రేఖ రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు షేక్ ఫక్రుద్దీన్, సీనియర్స్ రహిమోద్దీన్, నర్సయ్య ఎన్నికల కమిటీ సభ్యులు దశరథ, శ్రీకాంత్, మండల సభ్యులు అభి, రమేష్, అర్జున్ , మధు, ఉమేష్ , సునీల్, మహేష్‌లు పాల్గొన్నారు.



ఎంసీ వైస్ చైర్మన్ భట్టునాయక్‌కు సన్మానం

నవతెలంగాణ-దంతాలపల్లి



మహబూబాబాద్ జిల్లా యువజన అభ్యర్థిగా బరిలో ఉన్న దంతాలపల్లి మండలానికి చెందిన ఆవుల సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక శ్రీబాలాజీ గార్డెన్‌లో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమితులైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు భట్టు నాయక్‌ను మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు అవుల సురేష్ యాదవ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ఎలాంటి అవకాశం వచ్చినా ఎన్నికల బరిలో ఉంటానని, ప్రజాసేవే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు.అనంతరం వరంగల్‌లో జరిగే మహిళ ఆశీర్వాద సభకు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో బయలుదేరారు. ఈకార్యక్రమంలో మండల, జిల్లా నాయకులు కొమ్మినేని సతీష్, లింగారెడ్డి, పోనోటి బాలాజీ, తండ చిన్న రాములు, హరికష్ణ, వెంకట్ రెడ్డి, వాసు, యాకన్నతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం..



మహిళలను లక్షాధికారులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం
ప్రజాపాలన ప్రథమ వార్షికోత్సవంలో..
ప్రభుత్వవిప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్

నవతెలంగాణ- మరిపెడ

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, ఈ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వారిని లక్షాధికారులుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ అన్నారు. మరిపెడ పట్టణ కేంద్రంలోని మంగళవారం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్‌లో ఇందిరాగాంధీ జయంతి సందర్భంలో "ప్రజాపాలన" ప్రథమ వార్షికోత్సవం పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఆయన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యకర్తలు నడుమ అత్యంత ఉత్సాహంగా ఇందిరాగాంధీ జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఉక్కుమనిషి అని ఆమె చేసిన సేవలు దేశానికి ఎంతో మేలు చేశాయన్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే రెండు గ్యారెంటీలను అమలుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. 2024 నవంబర్ 17 నాటికి మొదటి సంవత్సరం పూర్తి చేసుకుందని స్పష్టం చేశారు.109, 80 కోట్ల మహిళలకు 3,710,22 ఆదాయం వచ్చిందని వివరించారు. ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా ఐదేళ్లలో లక్ష కోట్ల రుణాలు ఇచ్చి మహిళలను కోటీశ్వర్లుగా మార్చడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. గృహజ్యోతి ద్వారా 200 యూనిట్లతో జీరో కరెంటు బిల్లు 49,54,834 మంది లబ్ధి పొందుతున్నారని వెల్లడించారు. అంతేగాక వరంగల్ నగరాన్ని రెండో రాజధానిగా అభివృద్ధి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ఈ మేరకు మామునూరు వద్ద ఉన్న విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి ఉత్తర తెలంగాణ జిల్లాలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎస్కే తాజోద్దీన్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్‌నాయక్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలుమల్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ పాంగోత్ రామ్ లాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, కాలం రవీందర్ రెడ్డి, వీసారపు శ్రీపాల్ రెడ్డి, మేంచు అశోక్, పెండ్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌కే.అఫ్జల్, రవినాయక్, కొంపెల్లి సురేందర్‌రెడ్డి, గుగులోత్ శ్రీనివాస్‌నాయక్, సత్యనారాయణ, ఖాదర్, ఖలీల్, కారంపూడి ఉపేందర్, బయ్య లింగయ్య, అమనాయక్, బోడ రమేష్‌నాయక్, చిన్న, డీజే వెంకన్న, తేజావత్ భరత్‌నాయక్, గంధసిరి భిక్షపతి, అలువాల ఉపేందర్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి సంక్షేమం కోసం పోరాటాలకు సన్నద్ధం..

మానుకోట అభివృద్ధిపై పాలకుల వివక్ష
జిల్లా కేంద్రంలో అనేక సమస్యలు
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్



దళిత గిరిజన రైతాంగం కార్మికులు, కర్షకులు అధికంగా ఉన్న మహబూబాబాద్ జిల్లా అభివృద్ధిపై తరతరాలుగా పాలకులు వివక్ష, నిర్లక్ష్యం చూపుతున్నారని, విద్యా వైద్యం, సాగునీరు, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో పారిశ్రామిక అభివృద్ధిలో తీవ్రంగా వెనుకబడిపోతుందని, రాబోయే కాలంలో సీపీఐ(ఎం) ప్రజా సమస్యలపై పోరాటాలకు సన్నద్ధం అవుతున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ ప్రకటించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సాధుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ లోని పెరుమాళ్ల జగన్నాథ భవన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డోర్నకల్‌లో ఈనెల 16, 17న నిర్వహించిన సీపీఐ(ఎం) జిల్లా మహాసభలో తీసుకున్న నిర్ణయాలను, తీర్మానాలను భవిష్యత్తు పోరాటాలను, కర్తవ్యాలను వివరించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ఈప్రాంతం పూర్తిగా వెనుకబడిపోయిందన్నారు. అక్షరాస్యత, విద్యా వైద్యం, ఉపాధి ఉద్యోగాల్లో, పారిశ్రామిక అభివృద్ధిలో వెనుకబడిపోయిన మానుకోట జిల్లా సమస్యలపై అధ్యయనం చేసి దశలవారీగా పోరాటలకు వ్యూహరచన చేసినట్లు తెలిపారు. మానుకోట ప్రాంతం అభివృద్ధిపై గత దశాబ్ద కాలంగా కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్, కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఈ పాంతంలోని దళిత గిరిజనులు మధ్యతరగతి ప్రజల ఓట్లతో గెలిచి మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులుగా ఎదిగిన నాయకులు ఈప్రాంత ప్రజల సంక్షేమాన్ని అభివృద్ధిని పట్టించు కోవడంలేదన్నారు. పార్లమెంట్ జిల్లా కేంద్రమైన మహబూబాబాద్ మున్సిపాలిటీ అనేక సమస్యలతో కొట్టు మిట్టాడుతుందన్నారు. మానుకోట పట్టణం చుట్టూ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు. గత దశాబ్ద కాలంగా ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలి ఇవ్వాలని, శివారు కాలనీలకు తాగునీరు పైపులు వేయాలని, రోడ్లు వీధిలైట్లు నిర్మించాలని కోరారు. రైల్వే క్యాబిన్ వద్ద బ్రిడ్జి నిర్మించాలని కోరారు మానుకోట రైల్వే స్టేషన్‌లో అదనపు రైళ్లకు ఆల్టింగ్ ఇవ్వాలన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం ఆర్టీసీ డిపోను అభివద్ధి చేయాలని, అదనపు బస్సులు కేటాయించాలన్నారు. మహబూబాబాద్ నెహ్రూ సెంటర్ నుంచి రజాలిపేట వరకు నిర్మిస్తున్న రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక ఐటిడిఏ ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో నిరూపయోగంగా ఉన్న కూరగాయల మార్కెట్‌ను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. గాంధీ పార్క్‌ను అభివృద్ధి చేసి సభలు, సమావేశాలకు, పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురా వాలన్నారు. రాబోయే కాలంలో మానుకోట పట్టణ సమస్యలు, జిల్లా అభివద్ధి, సంక్షేమ కోసం దశల వారి పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు ఈవిలేకరుల సమావేశంలో జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, ఆకుల రాజు, అలువాల వీరన్న, కుంట ఉపేందర్‌లు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ ఐదవ మహాసభలు జయప్రదం చేయండి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్

నవతెలంగాణ-బయ్యారం:

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా 5వ మహాసభ డిసెంబర్ 1న కురవి మండలం వీరాభద్ర ఫంక్షన్ హాల్‌లో జరుగుతాయని జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. మంగళవారం జీవీ రమణమ్మ అధ్యక్షతన జరిగిన బయ్యారం మండల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కురవిలో నిర్వహించే జిల్లా మహాసభలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి, విద్యారంగా సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయులు సమస్యలపై, వివిధ విద్యారంగా అంశాలపై చర్చించి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. మహాసభలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవిలు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన విద్యావిధానాన్ని అమలు చేయొద్దని, 1,2 తరగతులను అంగన్‌వాడలో కలుపవద్దని, పూర్వ ప్రాథమిక విద్యను కూడా ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించాలన్నారు. ప్రమోషన్, బదిలీలలో టెక్నీకల్ సమస్యలతో నష్టపోయిన వారికీ వెంటనే న్యాయం చేయాలని, పెండింగ్ లో ఉన్న 5 డీఏ లలో ఒకటి ప్రకటించడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు నిరాశ చెందారని, కనీసం 3 డీఏలైనా ప్రకటించాలని కోరారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెనుశాపంగా మారిన సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిఓ 317 లో స్థానికత కోల్పోయిన వారిని కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే వారిని వారి స్థానిక జిల్లాకు బదిలీ చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు రెగ్యులర్ చేసి మినిమం బేసిక్ పే చెల్లించాలన్నారు. ఈమహాసభలో మండల జిల్లా కార్యదర్శి జి.భద్రునాయక్, మండల ప్రధాన కార్యదర్శి జి.వెంకన్న, సీనియర్ నాయకులు జి.బాలునాయక్, ఆర్‌వీ ప్రసాద్, బి.వెంకన్న, ఉప్పల శ్రీనివాస్, ఉపాధ్యాయులు యూ.సురేష్, అరుణ, దేవి, సాద్విమని, రమేష్, తురసం శ్రీనివాస్, వెంకట్రాం, ఆర్.సురేష్, రామకృష్ణ, బి సునీల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పాలన కళాయాత్ర ప్రారంభం

జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్
డిసెంబర్ 7వ వరకు కొనసాగనున్న కళాయాత్ర ఉత్సవాలు



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్లతో సిద్ధం చేయగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, కే.వీరబ్రహ్మాచారిలు ప్రారంభించారు. ప్రజా విజయోత్సవాలు ఈ నెల 19 నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు జిల్లాలోని మహబూబాబాద్, మరిపెడ, డోర్నకల్, తొర్రూరు మున్సిపాలిటీలు, 18 మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై టీం లీడర్లు గిద్దె రాంనరసయ్య, బండ వెంకన్న, రవీందర్ గౌడ్, నేతృత్వంలో ప్రచారం చేయనున్నారు. మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో, ప్రతి మండలం నుంచి మూడు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈకార్యక్రమంలో డీపీఆర్‌వో పి.రాజేంద్రప్రసాద్, డీసీవో వెంకటేశ్వర్లు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డేబోయిన శ్రీనివాస్, డిహెచ్ఓ మరియన్న, డీఏవో విజయనిర్మల, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చేస్తే జైలుకే..

హెల్త్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం
స్కానింగ్ సెంటర్ల తనిఖీలు..

నవతెలంగాణ-మహబూబాబాద్



గర్భస్థ శిశు ఆరోగ్యం కోసం రూపొందించిన స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ చేస్తే వైద్యులు జైలుకెల్లక తప్పదని మెటర్నల్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్ ఆదేశానుసారం మెటర్నల్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం ఆధ్వర్యంలో మంగళవారం మహబూబాబాద్ పట్టణం లోని స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. ఈసందర్భంగా సారంగం మాట్లాడారు. గర్భస్థలింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, లింగ నిర్ధారణ చేసినట్లయితే, చేపట్టిన వైద్యాధికారికి ప్రోత్సహించిన కుటుంబ సభ్యులకు, పీసీ, పీఎన్‌డీటీ యాక్ట్ 1994–1996 నిబంధనలను అనుసరించి మొదటి తప్పుకు రూ.10 పదివేల జరిమానా మూడు 3 సంవత్సరాల జైలు శిక్ష, రెండవ తప్పుకు ఐదు 5 సంవత్సరాల జైలు శిక్ష రూ.50 వేల జరిమానా విధించబడుతుందన్నారు. డాక్టర్ యొక్క పట్టా రద్దుకు సిఫారసు చేపడుతుందని హెచ్చరించారు, ఆస్పత్రి ఆవరణంలో రిసెప్షనిస్ట్ ఉన్న గదిలో స్కానింగ్ నిర్వహిస్తున్న గదిలో పీసీ అండ్ పీఎన్‌డీటీ సంబంధించిన లింగ నిర్ధారణ చేయబడదని బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు. చట్ట విరుద్ధ మైన అబార్షన్స్ నిర్వహించినట్లయితే అట్టి యాజమాన్యాలపైన, మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ అనుసరించి చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈతనిఖీల్లో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె.ప్రసాద్, యెల్. అరుణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

ఆశీర్వాద సభకు భారీగా బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-దంతాలపల్లి



వరంగల్ లో జరిగే మహిళా ఆశీర్వాద సభకు దంతాలపల్లి మండలం నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ మంగళవారం శ్రేణులు బయలుదేరారు. డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ డాక్టర్ రామచంద్రునాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని ఆర్‌టీసీ బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసారు. అనంతరం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో తొర్రూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుగులోతు భట్టు నాయక్, పీఏసీఎస్ చైర్మన్ సంపేట రాముగౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మినేని సతీష్, జిల్లా నాయకులు సాదు లింగారెడ్డి, మండల నాయకులు పొన్నోటి బాలాజీ, తండా చిన్న రాములు, యువజన నాయకులు ఆవుల సురేష్ యాదవ్, కొడుకుగంటి హరికష్ణ, ఏరుకొండ వెంకయ్య, కారుపోతుల అనిల్, పోల్ దాస్ యాకయ్య, వెంకట్ రెడ్డి, వాసు, నెమ్మది యాకన్న తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌మీటర్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) ధర్నా

వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలో గృహాలు నిర్మించుకుని నివసిస్తున్న పేదలకు విద్యుత్ మీటర్లు బిగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీపీఐ(ఎం)క్మి టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లోని ఎలక్ట్రిసిటీ డీఈ కార్యాలయం ముందు ధర్నా చేసి వినతి పత్రం అందజేశారు ఈసందర్భంగా టూటౌన్ కార్యదర్శి అన్ని శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. పట్టణంలో అనేక సంవత్సరాలుగా విద్యుత్ మీటర్లు ఇవ్వక పోవడంతో పేదలు గుడ్డి దీపాల వెలుగులో నానా ఇబ్బందులు పడుతున్నారని, చదువుకునే విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని, తక్షణమే మీటర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, హేమానాయక్, నక్క సైదులు ఎర్ర శ్రీనివాస్, బానోతు వెంకన్న, ఎమగాని వెంకన్న, గౌని వెంకన్న, ఎస్‌కే. తాజ్జు, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టును పరామర్శించిన ఐజేయూ నాయకులు

రూ.పదివేల ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-గార్ల:

ఇటీవల ప్రమాదానికి గురై ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మండలానికి చెందిన తెలుగు ప్రభ రిపోర్టర్ దువ్వా సతీష్ ను మంగళవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు చింతనూరి శ్రీనివాస్ మండల జర్నలిస్టు లతో కలిసి సతీష్‌ను పరామర్శించారు. అనారోగ్యానికి, ప్రమాణాలకు గురై చికిత్స నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులకు ప్రభుత్వం సంక్షేమ నిధి ఏర్పాటు చేసి జర్నలిస్టు లను ఆదుకోవాలని కోరారు. ధైర్యం గా ఉంటూ చికిత్స పొందాలని, త్వరగా కోలుకోవాలని చెప్పారు. అనంతరం యూనియన్ నుండి రూ.పదివేలు ఆర్థికసాయంగా అందించారు. సతీష్‌ను రామర్శించిన వారిలో జిల్లా సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్, మండల గౌరవ అధ్యక్షుడు తాళ్లూరి కొండల్ రావు, నాయకులు ఎడ్ల రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

సన్నాలకు బోనస్ రూ.500 వెంటనే చెల్లించాలి


బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సమ్మయ్య

నవతెలంగాణ-పెద్దవంగర:



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్నధాన్యం విక్రయించుకున్న రైతులకు ప్రభుత్వం మద్దతు ధరతో పాటుగా, బోనస్ రూ.500 కూడా వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు దుంపల సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సన్నాలకు రూ.500 తర్వాత చెల్లిస్తామని చెప్పడం సరైన విధానం కాదని, బోనస్ ఇస్తామంటేనే రైతులు కేంద్రాలలో ధాన్యం పోసుకున్నారని, ఇప్పుడు మాట మార్చి మాట్లాడడం తగదన్నారు. ట్యాగ్‌లు చేసి సన్నధాన్యాన్ని మిల్లులకు ఎగుమతులు చేసినా దిగుమతులు చేసుకోకపోవడంతో రైతులు, కేంద్రాల నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.. తేమ సాకుతో కొనుగోళ్ళలో ఆలస్యం చేయడం ప్రైవేట్ వ్యాపారస్తులకు వ్యవసాయ మార్కెట్‌లో విక్రయించుకుంటూ ఆర్థికంగా నష్టపోతున్నారరన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకుంటామని చెప్తూ సన్న వడ్లకు కొనుగోళ్లలో ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గత కొన్ని రోజులుగా కేంద్రాలలో కొనుగోళ్లకు సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులు ధాన్యం విక్రయం కోసం రాత్రి దోమలు, చలితో అవస్థలు పడుతున్నా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని, ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి సన్న ధాన్యంను త్వరగా కొనుగోలు చేయాలని కోరారు.

21న చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయాలి



నవతెలంగాణ -మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల పోటీ పరీక్షలు నవంబర్ 21న గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక మరిపెడ మండలం అధ్యక్షులు బయగాని రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి అయినాల నవీన్, చెకుముకి కన్వీనర్ షేక్ సుభాన్‌లు తెలియజేశారు. మంగళవారం మండల అధ్యక్షులు రామ్మోహన్ విలేకరులతో మాట్లాడుతూ మరిపెడ మండలం నుండి ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ విద్యార్థులు మొత్తంగా 90 మంది పైగా చెకుముకి పరీక్ష రాస్తున్నారని తెలిపారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ ద్వారా పిల్లలు శాస్త్రీయ దక్పథం అలవర్చుకుంటారని, విద్యార్థిని విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకొని, సజనాత్మకతను వెలికి తీయడానికి చెకుముకి టాలెంట్ టెస్ట్ దోహద పడుతుందని, అందువల్ల బాధ్యులందరూ చెకుముకి పరీక్షను విజయవంతం చేయాలని కోరారు.

కాళేశ్వరం అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద తనిఖీ

జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్‌కుమార్



నవతెలంగాణ-మహదేవపూర్
మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం అంతరాష్ట్ర చెక్ పోస్టను బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెక్‌పోస్ట్ వద్ద తెలంగాణ రాష్ట్రం నుండి మహారాష్ట్రకు, మహారాష్ట్ర నుండి తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి వరి ధాన్యం గాని, ఇతర నిషేధిత కార్యక్రమాలు అరికట్టాలని ఆదేశించారు. ఆయన వెంట స్థానిక డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ, సిబ్బంది ఉన్నారు .

బాల కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్



నవతెలంగాణ- ములుగు
బాల కార్మికుల చట్టలపై యాజమానులు అవగాహన కలిగి ఉండాలనీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ తెలిపారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అదేశానుసారం ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ కాంపెయిన్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం ములుగు పట్టణంలో ఉన్న పాత సామానుల గోదాంలు, హెూటల్స్, టీ స్టాల్‌లలో యజమానులకు అవగాహన కల్పించారు. బాలకార్మికులను పనిలో చేర్చుకొవద్దని వారితో పని చేయించడంనేరం అన్నారు. బాల కార్మికుల చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ డీలర్లు నిబంధనలు పాటించాలి : వ్యవసాయ సహాయ సంచాలకులు

నవతెలంగాణ-మహదేవపూర్
మహదేవపూర్ మండలంలోని మహదేవపూర్ రైతు వేదికలో బుధవారం మహదేవపూర్, పలిమెలకు సంబంధించిన ఫర్టిలైజర్ డీలర్లకు మహదేవపూర్ వ్యవసాయ సహాయ సంచలకులు శ్రీపాల్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచలకులు మాట్లాడుతూ రెండు మండలాలకు సంబంధిచిన డీలర్లు అం



దరూ స్టాక్ రిజిస్టర్స్, బిల్స్ బుక్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తు ఉండాలన్నారు. అలాగే లైసెన్సులు రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాలకు ఎటువంటి ఎరువులను కూడా సరఫరా చేయరాదన్నారు. సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ యాక్ట్ నిబంధనల ప్రకారం షాపులు నిర్వహించాలన్నారు. లేదంటే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే నూతనంగా వచ్చిన మండల వ్యవసాయ అధికారి శాలువతో సన్మానించి ఆహ్వానించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ డీలర్స్ అందరు తప్పకుండా ఫర్టిలైజర్ యాక్ట్ రూల్స్ పాటించాలన్నారు. లేదంటే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ ధర్మేందర్, ఫర్టిలైజర్ డీలర్స్ ప్రెసిడెంట్ అశోక్ శ్రీనివాస్ రెడ్డి శంకర్, జగదీశ్వర్, వెంకటరెడ్డి, సంపత్, రెండు మండలాల డీలర్లు పాల్గొన్నారు.



'ఆగయ్య'కు కార్ల్ మార్క్స్ జాతీయ అవార్డు

డిసెంబర్ 15న ఢిల్లీలో త్రిపుర గవర్నర్‌చే ప్రదానం

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్
ఏటా బహుజన సాహితి అకాడమీ సంస్థ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు కవులు, రచయితలు, దళిత, శ్రామిక హక్కుల కోసం పని చేస్తున్న వ్యక్తులకు పూలే, అం బేద్కర్, కార్ల్ మార్క్స్, మహనీయుల అవార్డులను అందజేస్తున్నారు. సోమవారం హైదరాబాద్ లోని అకాడమీ కార్యాలయంలో అవార్డు ఎంపిక పత్రాలను అందజేశారు. కాగా 40సంవత్సరాలుగా విప్లవ, సామాజిక ఉద్యమ కార్యకర్తగా, పాత్రికేయునిగా, సింగరేణి కార్మిక నాయకునిగా ముఖ్య భూమిక పోషించిన ఏబూసి ఆగయ్యకు కార్ల్‌మార్క్స్ జాతీయ అవార్డుకు ఎంపిక చేసి ఎంపిక పత్రాలను అందజేసినట్టు బహుజన సాహితి అకాడమీ సంస్థ జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణ తెలిపారు. ఈ అవార్డును డిసెంబర్ 15న ఢిల్లీలో త్రిపుర గవర్నర్ ఇంద్రసేన రెడ్డిచే అందజేయడం జరుగుతుందని అన్నారు. ఆగయ్యకు 2016లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రమ శక్తి అవార్డు అందజేసింది. తనకు కార్ల్ మార్క్స్ జాతీయ అవార్డుకు ఎంపిక చేసిన రాధాకృష్ణకు ఐలయ్యకు, ఎంపిక కమిటి సభ్యులకు ఆగయ్య కృతజ్ఞతలు తెలిపారు.

కోట గుళ్లలో హైదరాబాద్ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-గణపురం
కార్తీకమాస ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం ఘనపసముద్రం సరస్సు కట్టపై కొలువైన దక్షిణముఖ ఆంజనేయ స్వామి ఆలయంను హైదరాబాద్ నార్కోటిక్ బ్యూరో ఎస్పి పోతరాజు సాయి చైతన్య సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్లలోని గణపతి నందీశ్వరుడు గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించారు. కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు కలిసి సాయి చైతన్యను ఘనంగా సన్మానిం చారు. దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు గోవర్ధన వేణుగోపాలాచార్యులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

మాజీ జెడ్పీటీసీ పరామర్శ



నవతెలంగాణ-చిట్యాల
వివిధ కారణాలతో ఇటీవల మరణించిన మృతుల కుటుంబాలను మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీం దర్ మంగళవారం పరామర్శించారు. మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి (సి) గ్రామంలో ఇటీవల మరణించిన ఉమ్మగని రాజేశ్వరి ,ఏలేటి రామయ్య పల్లి గ్రామంలో గొర్రె మల్లయ్య కొత్తూరి రాంరెడ్డి కుటుంబాలను పరామర్శించి, బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్తూరు రాజిరెడ్డి, మండల నాయకులు పిట్ట సురేష్, పాండ్రాల వీరస్వామి, ఏలేటి రాజు, నరికే అశోక్, ఏలేటి వెంకన్న, మర్రి నరేష్, తదితరులు ఉన్నారు.

సీఎం సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-టేకుమట్ల
కాంగ్రెస్ పాలన ఏడాది పాలన పూర్తైన సందర్భంగా కాంగ్రెస్ ప్ర భుత్వం మంగళవారం వరంగల్ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. టేకుమట్ల మండలం నుంచి సుమారు 500మందితో మండల శ్రేణులు తరలివెళ్లినట్టు కాంగ్రెస్ టేకుమట్ల మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం జిల్లా వీవర్స్ సెల్ అధ్యక్షులు ఆడేపు సంపత్, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, జిల్లా నాయకులు కత్తి సంపత్, గట్టయ్య, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు సంగీ రవి, మండల నాయకులు కోయల చిరంజీవి, వంగ నరేష్, టౌన్ అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతి, యువజనకాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల యశ్వంత్ పాల్గొన్నారు.



అత్యాయత్నం కుట్ర కోణంపై విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-మహదేవపూర్
మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అత్యాయత్న కుట్ర కోణంపై వెంటనే విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు మంగళవారం మహదేవపూర్ పోలిస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మంత్రి శ్రీధర్ బాబు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్‌ను పట్టుబెట్టాలని ప్రోత్సహించినట్లు కాటారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్ల నారాయణరెడ్డి సోషల్ మీడియాలో విడుదల చేసిన వీడియోపై అయన స్పందించారు. తమ నాయకుడు పుట్ట మధుకర్‌కు మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీను బాబు తో ప్రాణహాని ఉందని తగిన రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు అలీమ్ ఖాన్, నాయకులు ఆన్కారి ప్రకాష్, పెండ్యాల మనోహర్, తడకల రమేష్, కడార్ల శంకర్, మంథని నియోజక వర్గ బీసీ మహిళా నాయకురాలు కేదారి గీతాబాయి, పార్టీ మండల అధ్యక్షురాలు ఓడేటి స్వప్న నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజ్ మహాసభ కమిటీలు ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు
రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బండ ప్రకాష్ ఆదేశాల మేరకు మండలంలో ముదిరాజ్ మహాసభ మండల కమిటీ, యువజన కమిటీ,గ్రామ కమిటీలు ఏకగ్రీవంగా నియామకం చేసినట్లుగా ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు అక్కినేని సమ్మయ్య ముదిరాజ్, జిల్లా యువత ఉపాధ్యక్షులు ముద్రవేణి సురేష్ ముదిరాజ్ మంగళవారం తెలిపారు. ముదిరాజ్ మహాసభ మండల ప్రధాన కార్యదర్శి చొప్పరి రాజు ముదిరాజ్ ఉపాధ్యక్షులుగా కుంట సదానందం ముదిరాజ్, జోడు సది ముదిరాజ్ ,కార్యదర్శి ఇండ్ల మహేందర్,ప్రచార కార్యదర్శిగా బోనగిరి లక్ష్మణ్, సహకార కార్యదర్శిగా జోడు శ్రీను ముఖ్య సలహాదారుడుగా జోడి చంద్రయ్య ముదిరాజ్, మహాసభ యువత మండల అధ్యక్షులుగ ఆకుల సతీష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా కొంతం దేవేందర్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శిగా దుండి రమేష్‌ముదిరాజ్, ప్రచార కార్యదర్శిగా పేయల సురేష్ ముఖ్య సలహాదారుడుగా ఆకుల నరేష్, కోశాధికారిగా కుంట సతీష్‌ముదిరాజ్, మహాసభ తాడిచర్ల గ్రామ కమిటీ అధ్యక్షులుగా బొంతల శంకర్,ఉపాధ్యక్షులుగా కుంట భూమయ్య, చిగిరి శ్రీను, ప్రధాన కార్యదర్శిగా చిగిరి సది, కోశాధికారిగా చిగురు కాంతి కుమార్, ప్రచార కార్యదర్శిగా ఆకుల సదానందం, సహాయక కార్యదర్శిగా ఆకుల సది ముదిరాజ్, మహాసభ తాడిచర్ల యువత అధ్యక్షులుగా ముద్రవేణి నితిన్, ఉపాధ్యక్షులుగా గంగుల శ్రావణ్, ప్రధాన కార్యదర్శి గోస్కుల ప్రశాంత్, కోశాధికారిగా ఆకుల మహేష్ ,ప్రచార కార్యదర్శిగా ఆకుల ఓంకార్, సహాయక కార్యదర్శిగా చొప్పరి రాకేష్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఆకుల పర్వతాలు ఆకుల నర్సింగం, కారుపాకుల శంకర్, గోస్కుల లక్ష్మయ్య సొసైటీ డైరెక్టర్ బోనగిరి ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

ఒడిపిలవంచ యాదవ సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు
అఖిల భారత యాదవ మహాసభ కాటారం డివిజన్ హడక్ కమిటీ ఆధ్వర్యంలో కాటారం మండలంలోని ఒడిలవంచ గ్రామ యాదవ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. గౌరవ అధ్యక్షుడుగా మొగిలి ఓదన్న యాదవ్, అధ్యక్షుడుగా వేముల రమేష్‌యాదవ్, ఉపాధ్యక్షుడుగా మొగలి రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఎలవేనరాజేందర్ యాదవ్, కోశాధికారిబీ వేముల శీను యాదవ్, సహాయ కార్యదర్శిగా ఎలవేన మహేందర్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ హడక్ కమిటీ సభ్యులు గడ్డం చంద్రయ్య యాదవ్, అబ్బినేని ఐలయ్యయాదవ్, గడవేని దేవేందర్‌యాదవ్, తొట్ల శ్రీశైలంయాదవ్ పాల్గొన్నారు.

బీసీ సంఘం జిల్లా అధ్యక్షునిగా పత్తిపాక రాము



నవతెలంగాణ-మంగపేట
మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన పత్తిపాక రాము బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షునిగా నియామకమైనట్లు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లోని బీసీ సం క్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్ తనను బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందించినట్లు తెలిపారు. రాష్ట్ర కార్యవర్గం ఆశయాలకు అనుగుణంగా బీసీల హక్కుల కోసం సంక్షేమం కోసం పనిచేస్తానని రాము తెలిపారు.



ముఖ్యమంత్రి సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్
వరంగల్‌లో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన విజయోత్సవ వేడుకల సభకు కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. మంగళ వారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీ 29వ వార్డు ఇన్చార్జి పుల్ల మహేష్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళ శక్తి సభ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో 29వార్డ్ ఇంచార్జి మహేష్ దేవి, వార్డు అధ్యక్షులు కుర్రి రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ లక్ష్మి,సంధ్య, సుమలత, రామ, పవన్, రఘువీర్, బాబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



విలువలతో కూడిన జర్నలిజం చేయాలి

ములుగు డీఎస్పీ నలువాల రవీందర్

నవతెలంగాణ -ములుగు
నేటి సమాజంలో విలేకరులు విలువలతో కూడిన జర్నలిజం చేయాలని ములుగు డీఎస్పీ నలువాల రవీందర్ అన్నారు. మంగళవారం ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బానోతు వెంకన్న, గౌరవ అధ్యక్షుడు భూక్య సునీల్ డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేయాలని, వార్త కథనాలు ప్రచురించే సమయంలో ఒకటికి రెండుసార్లు విషయాలను తెలుసుకొని అధికారులను సంప్రదించి వార్తలను ప్రచురించాలని సూచించారు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి తోడ్పాటందించాలని అన్నారు. వారితో పాటు టియుడబ్ల్యూజే(ఐజేయు) దాడుల నివారణ కమిటీ అధ్యక్షుడు జాలిగాపు శ్రీనివాస్, ఐజేయు నాయకులు బిక్కనూరు సుమన్ ఉన్నారు.



విద్యుత్ తీగలు అమరిస్తే చర్యలు

ఎస్ఐ అచ్చా కమలాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట
అడవులలో పంట పొలాల చుట్టు విద్యుత్తు వైర్లు అమర్చి మనుషులకు జంతువులకు ప్రమాదాలు కలిగిస్తే చర్యలు తప్పవని పస్రా ఎస్ఐ ఏ కమలాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని పస్రా పోలీస్ స్టేషన్‌లో గతంలో విద్యుత్ వైర్లు అమర్చి ప్రమాదాలకు పాల్పడిన వారితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కొందరు వ్యక్తులు తమ పంట పొలాలకు రక్షణ నిమిత్తం, మరికొంతమంది వన్యప్రాణులను వేటాడేందుకు కరెంట్ తీగలు , ఉచ్చులు అమరుస్తున్నారన్నారు. వీటితో మనుషుల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని అన్నారు. కరెంట్ తీగలకు బదులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నిబంధనలు బేఖాతర్ చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

మంత్రి సీతక్కకు ఆదివాసీ సంఘం నాయకుల వినతి

నవతెలంగాణ - ములుగు
గిరిజన శాఖలో కాంట్రాక్టు పద్ధతిపై ఉద్యోగం చేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్‌నాయక్ కోరారు. మంగళవారం ములుగు ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో మంత్రి ధనసరి సీతక్కకు వినతి పత్రాన్ని అందజేశారు. 25 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిపై విధులు నిర్వహిస్తున్న గత పాలకులు మోసం చేశారని వివరించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో 1804 కాంట్రాక్టు ఉపాధ్యాయులు గిరిజన సంక్షేమ గురుకులలో 491 కాంట్రాక్టు బోధనేతర ఉద్యోగులు, గిరిజన సహకార సంస్థలలో 94 మంది కాంట్రాక్టు ఉద్యోగులు ఉన్నారని అన్నారు. ఉద్యోగ భద్రత లేక ఇబ్బంది పడుతున్నారని వివరించారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి(తుడుం దెబ్బ)ముఖ్య సలహాదారు పొదుగు శ్రీనాథ్, ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చల ఎర్రయ్య కాంట్రాక్టు ఉపాధ్యాయులు అజ్మీరా మంజు నాయక్, బి రాజు నాయక్, బి బాలాజీ దాస్ బి రాజు నాయక్ పాల్గొన్నారు.



విద్య, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి అందించాలి

ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్యాల మనోహర్

నవతెలంగాణ -తాడ్వాయి
పేద ప్రజలకు విద్యా, వైద్యం ఉపాధి ఇల్లు భూమి అన్ని ఉచితంగా అందించాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్యాల మనోహర్ అన్నారు. మంగళవారం ధర్మ సమాజ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు, రాష్ట్ర నాయకులు మల్యాల మనోహర్ స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజానీకానికి కనీస అవసరాలు అయిన కూడు, గుడ్డ, గూడు, వైద్యం, భూమి అందించడం ప్రభుత్వాల కనీస బాధ్యత అని అన్నారు. ప్రభుత్వం స్పందించి పేద ప్రజలకు నిత్యవసర సరుకులతోపాటు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ధర్మసమాజ్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-గణపురం
రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ ఈబీసీల సమస్యలు పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేసింది. మంగళవారం స్థానిక తహసీల్దార్ మధురకవి సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కుర్రి స్వామినాదన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కోటి మంది ప్రజలకు విద్యా, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూసమస్యలు ఎ దుర్కొం టున్నారని అన్నారు. ప్రజలందరికీ కేజీ టు పీజీ విద్య అందించాలని, నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించాలన్నారు.ప్రతి గ్రామంలో ఆధునిక ఆసుపత్రిని నిర్మిం చాలన్నారు. ప్రజలందరికీ ఉపాధిని కల్పించాలన్నారు. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యం ఎకరం భూమిని ఇవ్వాలన్నారు. అర్హులైన వారందరికీ 200 వందల గజాలు నాలుగు గదులు ఇల్లు నిర్మించాలన్నారు. ఐదు పథకాలకు మహాత్మ పూలే, అంబేడ్కర్, సాహు మహారాజ్, కాన్షీరామ్ మహనీయుల పేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసినప్పుడు మాత్రమే పేద ప్రజల జీవితాల్లో సామాజిక సాంస్కృతిక ఆర్థిక మార్పును తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, మండల కమిటీ సభ్యులు ఇంజపెల్లి విక్రం, వడ్డేపల్లి శ్రీనివాస్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలి : గుండ్ల ఓంకార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్
రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈ బీసీ వర్గాలైన 90 శాతం ప్రజల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని ధర్మ సమాజ్ పార్టీ భూపాలపల్లి మండలం కన్వీనర్ గుండ్ల ఓంకార్ అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ గుండ్ల ఓంకార్ మాట్లాడుతూ... ప్రజలందరికీ కేజీ టూ పీజీ విద్య, మెరుగైన వైద్యం అందించి అర్హతలను బట్టి ఉపాధి కల్పించాలన్నారు. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం వ్యవసాయ భూమి, రెండు వందల గజాల స్థలంతో నాలుగు గదుల నివాస గృహం నిర్మించివ్వాలన్నారు. పొన్నగంటి రత్నాకర్, దాసారపు రఘుపతి,గుండ్ల రంజిత్, ఎర్రం రాజకుమార్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : డీఎస్‌పీ

నవతెలంగాణ-చిట్యాల
పేద మధ్య తరగతి వర్గాలైన బీసీ, ఎస్సీ ఎస్టీ ఈ బీసీ పేద బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలని ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ రాజుకు వినతిపత్రాన్ని అందజేశారు. ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు పర్లపల్లి కుమార్ హాజరై మాట్లాడారు. తమ ఐదు డిమాండ్లు పరిష్కరించకుంటే దశలవారీగా రిలే నిరాహార దీక్షలు, అమర నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. మండల వైస్ ప్రెసిడెంట్ పుల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి నెరేళ్ల రమేష్, కోశాధికారి రత్న రమేష్, కార్యదర్శి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అమరుల గుర్తుగా 'వెలిశాల ఉద్యమశాల' గీతం

నవతెలంగాణ-టేకుమట్ల
గ్రామం నుండి ఉద్యమ ఒడిలోకి వెళ్లి బతుకు దారి విడిచి అజ్ఞాత వాసులుగా బతుకు సాగించిన వీరుల చరిత్ర, ప్రజలకు స్వేచ్ఛాయుత జీవితం అందించాలనే ఆకాంక్షతో కుటుంబం నుంచి దూరమై అజ్ఞాత జీవితం గడుపుకుంటూ అలుపెరుగని పోరాటాలు చేసిన విప్లవ యోధులను కన్న గడ్డ వెలిశాల గ్రామం. గ్రామంలోని వీరుల నెత్తుటి మరకల సాక్షిగా ప్రజలకు గుర్తుండిపోయేలా మొగుళ్లపల్లి మండలం ఆకినపెల్లి గ్రామానికి చెందిన వర్ధమాన గేయ రచయిత శ్రీపతి రాముగౌడ్ వెలిశాల ఉద్యమ గీతాన్ని రచించారు. త్వరలో విడుదల చేయడానికి సన్నాహాలు సిద్ధం చేశారు. ఆ ఉద్యమ గీతానికి సహకార సంగీతం అందించిన కిట్టు వెలిశాల ఉద్యమ శాల అనే పేరుతో ప్రోమో పాటను మంగళవారం రిలీజ్ చేశారు.ఉద్యమ నేపథ్య గీతానికి స్వరం అందించిన గాయకులు జూపాక శివ, పుల్యాల నరేష్, రామంచ రాజేందర్, సంధ్య, శ్వేత, గౌతమి, రోజా, విష్ణు, అనిల్, కర్ణ, కేతపాక ప్రసాద్, పాలాటి రాజు, రేలా కుమార్, రామంచ సుమన్, భరత్, ఉమ్మడి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

నవతెలంగాణ-చిట్యాల
భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదు త్వరగా పూర్తి చేయాలని బీజేపీ జిల్లా ఎన్నికల రిటర్న్ అధికారి నంద కుమార్ యాదవ్ అన్నారు. మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన పార్టీ సంస్థాగత ఎన్నికల వర్క్ షాప్ మంగళవారం నిర్వహించారు. బూత్ కమిటీలను వేయాలని, ప్రతి బూత్ కు 100 సభ్యత్వాలు కచ్చితంగా చేయాలని కార్యకర్తలకు నాయకులకు ఆయన సూచించారు. క్రియాశీల సభ్యత్వం కోసం వ్యక్తిగతంగా 100 సభ్యతలు చేయాలని అన్నారు. ఈనెల 25 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గాలిఫ్, యువ మోర్చ మండల అధ్యక్షుడు మైదామ్ శ్రీకాంత్, ఓబీసీ మోర్చ జిల్లా కార్యదర్శి వల్లాల ప్రవీణ్, శక్తి కేంద్రం ఇన్‌చార్జి రాజేందర్ పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయట్లేదు

ఎన్ఎఫ్ఐడబ్ల్యూ



నవతెలంగాణ - ములుగు
చట్టసభలలో మహిళా రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయడం లేదని ఎన్ ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షురాలు మంథ సదాలక్ష్మి అన్నారు. ములుగు జిల్లా ప్రథమ మహసభ వెంకటాపూర్(రామప్ప) మండల కేంద్రంలో జనగాం రజిత అధ్యక్షతన మంగళవారం జరిగింది. సదాలక్ష్మి హాజరై మాట్లా డుతూ నేటి సమాజంలో సైతం మహిళలు వివక్షతకు, అనచివేతకు గురౌతున్నా రని అన్నారు. మహిళలను చైతన్యవంతం చేయడానికి ఈనెల 23న హైదరా బాద్‌లో రాష్ట్ర మహాసభ నిర్వహిస్తున్నామని, జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ ములుగు జిల్లా సహయ కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడు తూ మహిళా పోరాటాలకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. వెంకటా పూర్ గ్రామానికి చెందిన మహిళా రైతులు అనేక సంవత్సరాలుగా సర్వే నంబర్ 545లో సాగులో ఉన్నప్పటికీ అటవీశాఖ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రెవెన్యూ, అటవీశాఖ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించే వరకు సాగును అడ్డుకోవద్దన్నారు. వితంతు పింఛన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం 15మందితో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దేశిని విజయ, అధ్యక్షులు గా,దాసరి సరోజన, ప్రధాన కార్యదర్శిగా జనగాం రజిత, కోశాధికారిగా యండి ఫర్వీణ,ఉపాధ్యక్షులుగా కొయ్యడ లక్ష్మి, సామల రమ, కార్యదర్శులుగా బందెల జ్యోతి, జనగాం క్రిష్ణవేణి, కార్యవర్గ సభ్యులుగా జనగాం శోభ, టి సరోజిని, బొల్లె వెంకటలక్ష్మి,కురుసం నీల, జనగాం రాజేశ్వరి, భూతం లక్ష్మి,భైరం శోభను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వెంకటాపూర్ మండల కార్యదర్శి బండి నర్సయ్య, రామస్వామి, సమ్మక్క, పోశమ్మ, సరిత, రమ, లక్ష్మి, తిరుమల, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
భూపాలపల్లి-ములుగు
బుధవారం నవంబర్ 20, 2024

రేగొండ ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-రేగొండ



రేగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళ వారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపా ధ్యాయులు కృష్ణకుమారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అందరూ పాల్గొనగా ఉదయం విద్యార్థుల బోధనతో గడిచిపోయింది. మధ్యాహ్నం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థుల అనుభవాలను, బోధన ప్రాధాన్యతను గుర్తించి, ఉపాధ్యాయ వృత్తిని కొనియాడారు. పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి రాజేందర్ పాఠశాల పని తీరును పరిశీలించి మాట్లా డారు. విద్యార్థులు కష్టపడి బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. విద్యార్థి ఉపాధ్యాయుల బోధనను పరిశీలించడానికి న్యాయ నిర్ణేతలుగా గీతా, హరిత భాను, విజిత, శారద సునీత , సంధ్యారాణి వ్యవహరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సెక్టోరియల్ అధికారి రాజగోపాల్, మండల విద్యాధికారి ప్రభాకర్, పాఠశాల ఉపాధ్యాయులు వైనాల దేవేందర్, రాధాకృష్ణ, రంజాన్, అనసూయ పాల్గొన్నారు.

పెద్దపులి ఆచూకీ లభించలేదు

నవతెలంగాణ-మహదేవపూర్

పలిమెల మండలంలోని కామనపల్లి ముకునూరు మధ్య కిష్టా పురం అడివిలో సోమవారం రాత్రి ఒక కారులో వెళ్తున్న ప్రయా ణికుడు పెద్దపులి చూసినట్టు ఫోటో తీసి సెటప్ పెట్టడంతో స్థానికులు ఉలికిపడ్డారు. మంగళవారం స్పందించిన వరంగల్ సిసిఎఫ్ డాక్టర్ ప్రభాకర్, భూపాలపల్లి డిఎఫ్ఓ నాగవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మహాముత్తారం పలిమెల మహాదేవపూర్ మండలాల్లోని ఫారెస్ట్ సిబ్బంది చర్యలు చేపట్టారు. పలిమెల, ముకునూరు కిష్టాపు రం, కణుకునూరు సింగంపల్లి, యత్నారంతోపాటు పలిమెల మహ ముత్తారం మండలాల్లో ప్రతి అటవీ గ్రామాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. ఎలాంటి ఆచూకీ లభించలేదని ఫారెస్ట్ అధికారులు తెలి పారు. ఈ గాలింపు చర్యల్లో మహదేవపూర్ రేంజ్ ఆఫీసర్ రవి పలి మెల రేంజ్ ఆఫీసర్ నాగరాజు, మూడు రేంజ్‌ల ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్





మహాదేవపూర్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ సంద ర్శించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట డిసిఎం డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సహకార బ్యాంకు సిఒ రాజా బాబు రైతులు ఉన్నారు.

రైతులకు న్యాయం చేయాలి

తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



గ్రీన్ ఫీల్డ్ హైవే కింద భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం బాధిత రైతులు తహశీల్దార్ సునీతకు వినతి పత్రం అందజేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ హైవే కింద పోతున్న భూములు సంవత్స రానికి మూడు పంటలు పండుతున్న సారవంతమైన నల్లరేగడి భూ ములని అన్నారు. అట్టి భూములను గ్రీన్ ఫీల్డ్ హైవేకు ఇవ్వడానికి సానుకూలంగా లేమన్నారు. భూముల మీద ఆధారపడి వ్యవసాయం చేసుకుంటూ బతుకుతున్నామని భూములు కోల్పోతే ఆత్మహత్యలే శరణ్యమన్నారు. భూములు తీసుకుంటే ఎకరానికి కోటి రూపాయలు చొప్పున చెల్లించాలని అన్నారు. లేదంటే టోల్ రుసుము కింద 75శాతం జీవన భృతి నిరాదరణగా ఇవ్వాలని, కుటుంబంలో చదువు కున్న వారికి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే భూములను ఇవ్వడానికి సిద్ధంగా లేమన్నారు. భూము లను కాపాడుకోవడానికి ప్రాణత్యాగాలకైనా సిద్ధం అన్నారు. రైతులు వీరారావు, రాంరెడ్డి, అన్నారెడ్డి, మహేందర్, పోశాలు, రమేష్, మోహన్ రెడ్డి, లింగారెడ్డి, సుధాకర్ రావు, రాములు, కృష్ణకుమార్, శ్రీనివాస్, సమ్మయ్య తది తరులు పాల్గొన్నారు.

248 కుటుంబాల సర్వే పూర్తి

నవతెలంగాణ- మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని ఎలికేశ్వరం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో సర్వే చేపట్టారు. ఎలికేశ్వరం గ్రామంలో మొత్తం 248 కుటుంబాల సర్వే పూర్తి చేసినట్టు సూపర్వైజర్, ఆ గ్రామ కార్యదర్శి దామరకుంట గాయత్రి తెలిపారు. గ్రామంలో సర్వే పూర్తి అయిన సందర్భంగా ఎవరైనా సర్వే పేరు చెప్పి ఆధార్ కార్డు ఓటిపి ఇతర సమాచారం కోసం వస్తే ఇవ్వకూడదని ఆమె కోరారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి







నవతెలంగాణ-చిట్యాల

మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. మండల అధ్య క్షులు గుట్ల తిరుపతి మాట్లాడుతూ పేదరికం నిర్మూ లించడానికి బ్యాంకులను జాతీయం చేసిందని ఆవె సేవలు కొనియాడారు. దేశ మొదటి మహిళా ప్రధానిగా ఎన్నో సేవలు అందించిన మహనీయురాలు ఇంది రాగాంధీ అని కొనియాడారు. పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పింగిలి జ్యోతి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య, గుండపు రెడ్డి రవీందర్ రెడ్డి, చిట్యాల టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, బీసీ సెల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బొట్ల రవి, వికలాంగుల సంక్షేమసంఘం మం డల అధ్యక్షులు పిట్టల సాంబయ్య, మాజీ ఎంపీటీసీ దెబ్బటి అనిల్ నాయకులు పాల్గొన్నారు.

గణపురం : మండల కేంద్రంలో మంగళవారము ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి క ష? ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. వైస్ ఎంపీపీ వీడిదేనేని అశోక్, మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, నాయ కులు చోటే మియా, మోటపోతుల శివ శంకర్ గౌడ్, నారగాని దేవేందర్‌గౌడ్, దూడపాక దుర్గయ్య, శ్రీనివాస్ రఘుపతి, శ్రీనివాస్, సాంబయ్య, రమేష్, మొగిలి మార్క కుమార , బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో టేకుమట్ల మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఇందిరమ్మ కలలు కన్నా రాజ్యాన్ని తెలం గాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా చేసి చూపెడుతుందని సతీష్‌గౌడ్ అన్నారు. బ్లాక్ కాం గ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం, వీవర్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు అడేపు సంపత్, మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్ గౌడ్,కోశాధికారి శాస్త్రాల కిరణ్.జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, తోటగట్టయ్య,మండల నాయకులు కొయ్యల చిరంజీవి, వంగ నరేష్ ఎలాబోయిన రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి సభకు తరలిన నాయకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

దేశ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రజా ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం హన్మకొండ లో వి జయోత్సవ సభ నిర్వహించారు. మండలంలోని తాడిచెర్ల,పెద్దతూండ్ల గ్రామాల్లో నుంచి మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్‌రావు, తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, కాంగ్రెస్ పార్టీ పెద్దతూండ్ల గ్రామశాఖ అధ్యక్షుడు జక్కు వెంకటస్వామి యాదవ్, అడ్వాల మహేష్ తదితరులు తరలివెళ్లారు.

మహదేవపూర్ : హన్మకొండలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న "ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాల సభకు మహదేవ పూర్ మండలం నుండి నాయకులు తరలివెళ్లారు. 50 మంది స్వయం సహాయక సంఘాల సభ్యు లు, లైజన్ ఆఫీసర్స్, ఒక పోలీస్ మండల సమాఖ్య ఆఫీస్ ఆవరణం నుండి బస్ లో తరలెల్లారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వ ర్లు, మండల సమైఖ్య ఏపిఎం టి రవికుమార్ మహిళా సమైఖ్య అధ్యక్షులు సీసీలు, వీవోలు తదితరులు పాల్గొన్నారు.

చలికాలం జాగ్రత్తలు పాటించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాలరావు

నవతెలంగాణ - ములుగు

జిల్లా ప్రజలు చలికాలం పలు జాగ్రత్తలు పాటించి ఆరో గ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ గోపాల్‌రావు తెలిపారు. మంగళవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ పెరుగుతున్న చలి తీవ్రత వలన వృద్ధులు, చిన్నపిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవా లని అన్నారు. చలి తీవ్రత పెరగడం వల్ల అనారోగ్య సమ స్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరం, శ్వాస సంబంధిత సమస్యలు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. చిన్నారుల ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్ వల్ల నిమోనియా బారినపడతారన్నారు. దీంతో రోగనిరోధక శక్తి తగ్గుతుందని తెలిపారు. చిన్నపిల్లలకు స్వెటర్లు, టోపీ, కాళ్లు చేతులకు గ్లౌస్, సాక్స్ తదితరవి రక్షణగా వినియోగించాలన్నారు. ప్రజలంతా తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు.



ప్రజాపాలనా ?.. అరెస్టుల పాలనా ?..

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో అక్రమ అరెస్టుల పాలన సాగిస్తున్నారని సిఐటియూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ అన్నా రు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన విజయోత్సవ సభ వరంగల్లో పెడితే ములుగులో మమ్మల్ని ఇంటికి వచ్చి అరెస్టు చేయడం హాస్యాస్పద చర్య అని అన్నారు. మేము ఏ విధమైన నిరసన కార్యక్రమాలు తీసుకోలేదని చెప్పినప్పటికీ వినకుండా అరెస్టు చేశారని అన్నారు. పోలీసులు ఇళ్లల్లోకి వచ్చి అరెస్టు చేయడం సబబు కాదని అన్నారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గఫూర్ పాషా

నవతెలంగాణ - ములుగు



సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ ఇండ్ల లోకి మంగళవారం పోలీసులు వచ్చి అక్రమ అరెస్ట్ చేయడం సమంజసం కాదని సీపీఐ(ఎం) జిల్లా కమి టీ సభ్యులు ఎండీ గఫూర్ పాషా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనా విజయోత్సవసభ హన్మకొండలో పెడితే సీఐటీయూ, డివైఎఫ్ఐ నాయకులను ఇంటికి వెళ్లి అరెస్ట్ చేయడం సమంజసం కాదని అన్నారు. ఇదేనా ప్రజా పాలనా లో ఇందిరమ్మ రాజ్యం అని అన్నారు. తక్షణమే ప్రజల కు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, రైతు రుణమాఫీ పూర్తి గా చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయక పోతే పోరాటాలు తీవ్రతరం చేస్తామని అన్నారు.

అక్రమ అరెస్టులు తగవు : చిట్టిమల్ల సమ్మయ్య

నవతెలంగాణ-మంగపేట

వరగల్ లో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులను, దళితబంధు లబ్దిదారులను ముందస్తు అరెస్టులంటూ అక్రమంగా నిర్బంధించడం ఎంత వరకు న్యాయమని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు చిట్టిమల్ల సమ్మయ్య ప్రశ్నిం చారు. మంగళవారం సమ్మయ్య విలేకరులతో మాట్లాడుతూ తనతో పాటు బిఆర్ఎస్, దళితబంధు లబ్దిదారులు నిమ్మగడ్డ ప్రవీణ్ బియ్యని శ్రీను, రాజమల్ల సుకుమార్, పూజారి సతీష్‌ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు. ప్రజా పాలనంటూనే అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందన్నారు. ప్రభుత్వ అసమర్థతను, అన్యాయాన్ని ప్రశ్నించే వారిని ముందస్తుగా అరెస్టు చేయడమే ప్రజాపాలనా అని ఆయన ప్రశ్నించారు.

మహిళా పోలీసులకు సన్మానం

నవతెలంగాణ -కోల్ బెల్ట్



ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ భూపాలపల్లి ఏరియా ఇన్‌చార్జి పెద్ది పృథ్వీ ఆధ్వర్యంలో మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మహిళా పోలీసులను ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదినాన్ని పురస్కరించుకొని సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై దాసరి సుధాకర్, భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్వామి వివేక నంద ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు గూడూరు నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిల్లా రాజిరెడ్డి, ఆచార్య జయశంకర్ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు లట్ట వెంకటేష్, మహర్షి ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు పాత రాజేష్, దివ్వెల రాజేష్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం | నవంబర్ 20, 2024 | www.navatelangana.com

రవాణా అవసరాలకు డ్రైవిక్స్ మొబైల్ యాప్ ఎంతో ఉపయోగకరం

నవతెలంగాణ-సుబేదారి



రవాణా అవసరాలకు డ్రైవిక్స్ మొబైల్ యాప్ ఎంతో ఉపయోగకరమని ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీఎం అసోసియేషన్ ప్రెసిడెంట్ సాయంపు నాగేశ్వరరావు అన్నారు. రవాణా అవసరాలకు తగిన విధం గ రూపొందించబడిన డ్రైవిక్స్ మొబైల్ యాప్ ను ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీఎం అసోసియేషన్ ప్రెసిడెంట్ సాయంపు నాగేశ్వరరావు హన్మకొండ డీసీఎం అడ్డా వద్ద ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ యాప్‌ను ఉపయోగించుకోవడం ద్వారా మీ లాజిస్టిక్స్ వ్యాపారం కొత్త మలుపు తీసుకుంటుందని అన్నారు. వాహన యజమానులు ,ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలకు ఇది ఎంతో ఉపయోగ కరం గా ఉంటుందని పేర్కొన్నారు. అందరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రారంభోత్సవం లో డ్రైవిక్స్ యాప్ వ్యవస్థాపకులు ధర్మేంద్ర వీరమచినేని, పిచ్చయ్య చౌదరి గోగినేని , పలువురు డీసీఎం యజమానులు పాల్గొన్నారు.

మంద సంపత్‌ను వెంటనే విడుదల చేయాలి

కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఒరుగంటి సాంబయ్య డిమాండ్

నవతెలంగాణ-నయీంనగర్



ముఖ్యమంత్రి రే వంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించిన కేవీపీ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్‌ను ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే విడుదల చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఒరుగంటి సాంబయ్య డిమాండ్ చేశారు. అరెస్టును ఖండిస్తూ రాంనగర్ లోని జిల్లా ఆఫీసులో ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ హనుమకొండ అంబేద్కర్ నగర్లో 594, న్యూ శాయంపేటలోని 1500 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు, భూములు కోల్పోయిన దళితులకు పంచాలని కెవిపిఎస్ ప్రధానంగా డిమాండ్ చేయగా, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా నిర్బంధించి వివిధ పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇది పోలీసుల యొక్క నిర్బంధకాండ ప్రభుత్వం పిరికిపంద చర్య అని అన్నారు. ప్రజా సంఘాల నాయకులు వెంకట్, ఎర్ర చంద్రమౌళి, రఘు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ ను తక్షణమే విడుదల చేయాలని, కెవిపిఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఈ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. లేనిచో కెవిపిఎస్ ఆధ్వర్యంలో అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కూడెపాక సదానందం, ఆలకుంట యాకయ్య, జంపాల రమేష్, ఆలకుంట మల్లయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-ఆత్మకూరు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన సంఘటన ఆత్మకూరు మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. ఎస్సై పరమేశ్వర్ కథనం ప్రకారం ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఇప్ప రాజు (39) గుడెప్పహాడ్ గ్రామం నుండి ఆత్మకూరు గ్రామానికి రోడ్డు వెంబడి కాలినడకన వస్తుండగా మార్గమధ్యలో బీరన్న గుడి వద్ద ద్విచక్ర వాహనం అజాగ్రత్తతో అతివేగంగా నడుపుతూ ఇప్ప రాజును ఢీ కొట్టడం జరిగింది. దీంతో రాజు కు తలకు, కాళ్ల చేతులకు బలంగా గాయలయ్యాయి. స్థానికులు గమనించి య108 వాహనాన్ని రప్పించి ప్రైవేటు హాస్పిటల్ కు తరలించారు. రాజు ప్రమాదానికి కారణమైన ద్విచక్ర వాహన దారుడు ఎండి దిల్ బాబు పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని రాజు తమ్ముడు ఇప్ప శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. మంగళవారం సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం గడ్డం రాజనర్సు అధ్యక్షత వహించగా కర్రె బిక్షపతి హాజరై మాట్లాడారు .మండలంలోని సూరారంలో భూ పోరాటాన్ని ఉధృతం చేసి ఇల్లు లేని నిరుపేదలకు గుడిసెలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు, లక్ష్మణ్, కామర వెంకటరమణ, మర్రి శ్రీనివాస్, శనిగరపు రాజకుమా ర్, నిమ్మల మనోహర్, తండా మొండయ్య, మర్రి విజయ్, గడ్డం లలిత, మరిపెల్లి తిరుమల పోచయ్య, ఆరెపల్లి చంద్రమౌళిలు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌లంటే భయం ఎందుకు ?

నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా మాజీ సర్పంచులను ఉగ్రవాదులను అరెస్టు చేసినట్లు ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేయడంపై గ్రామసర్పంచ్‌లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాజీ సర్పంచులు అంటే ఈ ప్రభుత్వానికి ఇంత భయం ఎందుకు, లక్షలకు లక్షలు అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేసిన గ్రామ ప్రథమ పౌరులను పదేపదే అక్రమ అరెస్టులు చేయడాన్ని ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం కాలం గడిచిన దాటవేత ధోరణితో అక్రమ అరెస్టులు చేయడంపై నడికూడ సర్పంచుల మండల ఫోరం అధ్యక్షుడు తిప్పర్తి సాంబశివరెడ్డి, నడికూడ సర్పంచ్ ఊర రవీందర్రావు, ముస్త్యాలపల్లి సర్పంచ్ రవీందర్ వివిధ గ్రామాల సర్పంచులు ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేశారు.

ఆత్మకూరు : సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ నేపథ్యంలో ఆత్మకూరు మండలానికి చెందిన పలువురు మాజీ సర్పంచ్ లను సోమవారం రాత్రి ముందస్తు అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా పెద్ద పూర్ మాజీ సర్పంచ్ మాట్లాడుతూ కమల రాజేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నేతలను అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమేనని దీన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పెద్దాపురం మాజీ సర్పంచ్ కమల రాజేశ్వరరావు, నీరు కుళ్ళ మాజీ సర్పంచ్ అర్షం బలరాం, లింగ మడుగు పల్లి మాజీ సర్పంచ్ అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

సీఎం సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు





నవతెలంగాణ-ఆత్మకూరు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో తలపెట్టిన మహిళా శక్తి బహిరంగ సభకు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ నేతలు మహిళలు తరలి వెళ్లారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల నుండి కాంగ్రెస్ అభిమానులు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. నీరుకుళ్ళ గ్రామ ఇంచార్జి మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక-రాజు, స్థానిక ఎంపిటిసి వరుణ్ గాంధీల ఆధ్వర్యంలో 300 మంది కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు నాగెల్లి సామెల్, కంచ రవికుమార్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, బరుపట్ల కిరీటి, గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్య కుమారస్వామి, రేవూరి జైపాల్ రెడ్డి, మత్స్య పారిశ్రామిక సంఘం చైర్మన్ భయ్య తిరుపతి మైనార్టీ నాయకులు ఖాజా యువజన కాంగ్రెస్ నాయకులు తనుగుల సందీప్, గొని రాజు అల్వాల రవి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

దామెర : దామెర మండలం నుండి సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు దామెర, ఊరుగొండ, సింగరాజుపల్లి, పసరుగొండ, దుర్గంపేట, పులుకుర్తి, వెంకటాపూర్, సీతారాంపురం, ముస్తాలపల్లి, దమ్మన్నపేట మొదలైన గ్రామాల నుండి మహిళలు పురుషులు పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. ఒగ్లాపూర్ నుండి రాచమల్ల కిరణ్ ఆధ్వర్యంలో ముస్తాలపల్లి గ్రామం నుండి దండు విజయేందర్ నాయకత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఇందిరా మహిళా శక్తి భారీ బహిరంగ సభకు తరలి వెళ్లారు.

శాయంపేట : వరంగల్ జిల్లాలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొననున్న ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు, ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో 3,000 మంది డిసిఎం వ్యాన్లు, ప్రైవేటు వాహనాలలో తరలి వెళ్లారు. 15 ఆర్టీసీ బస్సులలో డ్వాక్రా మహిళలు ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి, పరకాల ఏఎంసి మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, డైరెక్టర్లు శానం కుమారస్వామి, వైద్యుల వెంకటరాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కొమ్ముల భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరకాల టౌన్ : పరకాల పట్టణంతో పాటుగా పరకాల మండలంలోని అన్ని గ్రామాల నుండి మంగళవారం హనుమ కొండలో జరిగిన ఇందిరా మహిళా శక్తి విజయో త్సవ భారీ బహిరంగ సభకు భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరడం జరిగింది.



ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు శ్రావణ్, ఓబీసీ చైర్మన్ రాజు, శివ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మ కంటి చంద్రమౌళి, బొచ్చు మోహన్, బొచ్చు రవి, బొచ్చు జితేందర్, కోలేపాక సాంబయ్య, అనిల్, కిషన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి

నవతెలంగాణ-ఆత్మకూరు



మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ, ఆమె చూపించిన నాయకత్వం, దేశానికి అందించిన సేవల గురించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు నాగెల్లి సామెల్, కంచ రవికుమార్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, బరుపట్ల కిరీటి, గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్య కుమారస్వామి (నెంబర్) రేవూరి జైపాల్ రెడ్డి, మత్స్య పారిశ్రామిక సంఘం చైర్మన్ భయ్య తిరుపతి మైనార్టీ నాయకులు ఖాజా యువజన కాంగ్రెస్ నాయకులు తనుగుల సందీప్, గౌనిరాజు అల్వాల రవి, రాజయ్య పాల్గొన్నారు.

హౌజుబుజుర్గు కాంగ్రెస్ గ్రామ కార్యదర్శి దామెర రాజు, ఏఎంసీ డైరెక్టర్ షేక్.నవీర్ ఆధ్వ ర్యంలో సభకు 100మంది కాంగ్రెస్, నాయకులు కార్య కర్త లు తరలివెళ్లారు. కార్యక్రమంలో నాయకులు, మండ కుమార్ స్వామి, నాయకులు సారయ్య, దుప్పటి మొగిలి, సదయ్య, రాజు, యుగేందర్ యూత్ నాయకులు ఎస్డి కరీం,షేక్ నైమత్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి: భారతదేశ తొలి మహిళ ప్రధాని ఇంద్ర గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ భారతదేశ ఐక్యత, హరిత విప్లవం పేదరిక నిర్మూలనకై సమగ్రతను కాపాడేందుకు అలుపెరగని పోరాటం చేసిన ఉక్కు మహిళ, భారత రత్న, దేశ తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సంతాజి, గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనీల్ ,మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు, వివిధ గ్రామ అధ్యక్షులు రవీందర్, రాంసింగ్, రాజేందర్, బాబు రావు, పాక రమేష్, అంబాల స్వామి, డాక్టర్ బొల్లె పోగు రమేష్ బాబు, గొడిశాల రాజయ్య గౌడ్, యాదగిరి గౌడ్, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ స్వరూప, యూత్ కాంగ్రెస్ నాయకులు అంబాల శ్రీకాంత్ బక్కి, పాల్గొన్నారు.

శాయంపేట : దేశ సమగ్రతకు తన ప్రాణాలను సైతం అర్పించిన మహనీయురాలు ఇందిరా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ గరీబీ హటావో అనే నినాదంతో నిరుపేదల సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. నేటి తరంలో సుపరిపాలన అంటే ఇందిరమ్మ రాజ్యం అనే నినాదం చొచ్చుకుపోయిందని అన్నారు. ఇందిరాగాంధీ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ఇందిరా అంటే ఇండియా అనే విధంగా విశ్వ ఖ్యాతిని గడించారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిందం రవి, బాసాని శాంత, మారపల్లి కట్టయ్య, మార్కండేయ, రాజేందర్, వరదరాజు, శంకరాచారి, నరేష్ రెడ్డి రాజు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి: సీఐటీయూ

నవతెలంగాణ-మహబూబాబాద్



ఆర్టీసీ కార్మిక సంఘాల పై ఆంక్షలు ఎత్తివేయాలని తక్షణమే గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించాలని సీఐటీయూ పట్టణ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న కోరారు మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఆర్టీసీ డిపో ముందు ధర్నా నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ పట్టణ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఆంక్షలు ఎత్తివేయాలని లేని ఎడల సీఐటీయూ ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అల్వార్‌చందు, శ్రావణ్, సుధాకర్, ఎండీ.రజాక్, శ్రీను, శ్రీశైలం, అయియ్య, బాబు, రమేష్, సురేష్‌లు పాల్గొన్నారు.

కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

26న జిల్లా కేంద్రంలో భారీ నిరసన ప్రదర్శన

రైతు కార్మిక సంఘాల నాయకుల పిలుపు

నవతెలంగాణ-కాశిబుగ్గ

పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలను, రైతులను కార్మికులను ప్రజలను దోచుకునే పద్ధతులకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని రైతు కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు మంగళవారం నగరంలోని అబ్బనికుంట రైతు భవన్ లో రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని కుసుమ బాబూరావు, గంగుల దయాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ జిల్లా కన్వీనర్లు సోమిడి శ్రీనివాస్, రాచర్ల బాలరాజు కార్మిక సంఘాల జిల్లా బాధ్యులు ముక్కెర రామస్వామి, గన్నారపు రమేష్, నర్ర ప్రతాప్, అక్కెనపల్లి యాదగిరి, గోనె కుమారస్వామి, మొగిలి ప్రతాపరెడ్డి, సుధమల్ల భాస్కర్, ఇంద్రసేనారెడ్డి, ఎంఏ పాషా లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి గుణపాఠం వచ్చేలా ఈనెల 26న దేశవ్యాప్తంగా 500 జిల్లాలలో భారీ నిరసన ప్రదర్శనలు, ఆందోళనలు జరుగుతున్నాయన్నారు. వరంగల్ పట్టణంలో నిర్వహించే భారీ ప్రదర్శన నిరసన కార్యక్రమానికి కార్మికులు, రైతులు, కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈసమావేశంలో కార్మిక రైతు సంఘాల నాయకులు కాసు మాధవి, సుంచు జగదీశ్వర్, మాలోతు సాగర్, అయిత నగేష్, ఓదెలు, హసీనా, యాకూబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

చలికాలంలో జాగ్రత్తలు పాటించాలి

వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు

నవతెలంగాణ-వరంగల్

చలికాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ పెరుగుతున్న చలి తీవ్రత వలన వృద్ధులు చిన్న పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చలి తీవ్రత క్రమంగా పెరగడం ఉష్ణోగ్రతలు పడిపోవడం వలన అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నా రు. ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరం, శ్వాస సంబంధిత సమస్యలు ఏర్పడే ప్రమాదం ఎక్కువ గా ఉంటుంది. ఈ నేపథ్యంలో వృద్ధులు చిన్నారులు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. రాత్రి వేళలో చల్లగాలి రాకుండా ఇంట్లో కిటికీలు తలుపులు మూసివేసి వెచ్చదనం కోసం వేడినిచ్చే ఎక్కువ వోల్టేజ్ బల్బులను వేసుకోవాలి ప్రజలంతా జాగ్రత్తలు పాటించి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు.

యాదగిరిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

అమెరికాలో స్థిరపడిన అందె యాదగిరిని విద్యార్థులు స్ఫూర్తి గా తీసుకోవాలని పాఠశాల హెచ్ఎం జయ, బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ అన్నారు. మండలం లోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రతి సంవత్సరం రూ.పదివేలను క్రీడోత్సవాలు, ఇతర మౌళిక అవసరాలకు ఉప్పరపల్లి ప్రభుత్వ బడిలో చదివి అమెరికాలో ఉన్నత ఉద్యోగంలో స్థిరపడిన అందె యాదగిరి ప్రకటించారు. ఈ సందర్భంగా హెచ్ఎం జయ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి చెందాలంటే ఉపాధ్యాయులు సమాజం కలిసి పనిచేయాలని, పాఠశాల పురోభివృద్ధిలో దాతల సహకారం అవసరమని, ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలకు గతంలో రూ.20వేల విరాళాలను అందె యాదగిరి ఇచ్చారని, నేడు ప్రతి సంవత్సరం రూ.పదివేలు ఇస్తానని ప్రకటించడం అతని ధాతృత్వానికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా దాత యాదగిరి, వారి తండ్రి అందె లక్ష్మయ్యను హెచ్ఎం, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, రాగి శశిధర్, కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీరావు, సిహెచ్ మాధవి, ఎల్. మొగిలి, జి.సుందర్, కె.మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, రమాదేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పార్టీ కార్యదర్శిగా స్వామి ఎన్నిక

నవతెలంగాణ-చెన్నారావుపేట

చెన్నారావుపేట, నెక్కొండ, పర్వతగిరి మండలాల నూతన కమిటీ కార్యదర్శిగా కామ్రేడ్ నమిండ్ల స్వామిని వరంగల్ జిల్లా పార్టీ కార్యదర్శి కామ్రేడ్ చింతమల రంగయ్య ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా 11 మందితో కూడిన కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా పరికి మధుకర్, మొగులోజు శారద, పెరమండ్ల అమరేందర్ రెడ్డి, ఏనుగుతుల నరేష్, మొగిలి జనార్దన్ రెడ్డి, మాదాసి యాకూబ్, జిల్లా రమేష్, బొడ్డు రవి, లింగాల మల్లయ్యలు ఉన్నారు.

సభకు తరలిన నాయకులు

నవతెలంగాణ-ఖానాపురం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు అవుతున్న ప్రజాపాలన విజయోత్సవ సభకు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో సభకు బయలుదేరారు. ఈకార్యక్రమంలో హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్ల జగన్మోహన్ రెడ్డి, వెంకట ప్రసాద్, బొమ్మగాని నవీన్, ఎద్ల భిక్షం రెడ్డి,షేక్ ముస్తఫా, ఎల్లా గౌడ్, పల్సర్ రమేష్, లాల్ పాషా, మోహన్ తో పాటు పలువురు నాయకులు వెళ్లారు

సీఎం సభకు తరలివెళ్లిన మహిళలు

నవతెలంగాణ-సంగెం

ప్రజా పాలనా, ప్రజా విజయోత్సవాలు ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరిగే భారీ బహిరంగ సభకు సంగెం మండలం నుండి స్వయం సహాయక బృందాల మహిళలు మంగళవారం పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ విద్యావతి జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల అధికార పార్టీ నాయకులు, ఎంపీఓ కొమురయ్య, ఏపీఎం కిషన్, సెర్ప్ స్టాఫ్, పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలివెళ్లిన మహిళలు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం నుండి మంగళవారం హనుమకొండ లో జరిగే ఇందిరా మహిళా శక్తి సంబరాలు, ప్రజా విజయోత్సవాల సభకు మహిళా సంఘాల సభ్యులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీ ఓ పాక శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. మండలం నుంచి ఏడు బస్సులలో సుమారు 400 మంది మహిళలను మీటింగ్ కు తీసుకెళుతున్నట్లు ఏపీఎం కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుశీల్ కుమార్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవసభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-నెక్కొండ

వరంగల్ జిల్లాలో తలపెట్టిన ఇందిరా మహిళా శక్తి పథకం, ప్రజా పాలన విజయోత్సవ వేడుకలకు నెక్కొండ మండలంనుండి భారీ సంఖ్యలో నాయకులు తరలివెళ్లారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కి అశోక్ మండలంలోని రెడ్లవాడ, నెక్కొండ, సూరిపల్లి, పెద్దకొర్పోలు, పత్తిపాక, చంద్రుగొండ తదితర గ్రామాలను తరలివెలుతున్న వాహనాల శ్రేణిని పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ఎస్టీసెల్ ఉపాధ్యక్షులు తిరుమల్, నాయకులు సాయిక్రిష్ణ, చెన్నకేశవులు, డైరెక్టర్లు మహిపాల్‌రెడ్డి, సింగం ప్రశాంత్, శిరీషరాము, యాకాంతం, దిలీప్, సూర్యనారాయణ, ప్రవీణ్, సురేష్, లక్ష్మీనారాయణ,అశోక్, కృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ - పర్వతగిరి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడి డిసెంబర్ 7 నాటికి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా హన్మకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో మంగళవారం జరిగిన ఇందిరా మహిళా శక్తి బహిరంగ సభకు మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. పర్వతగిరి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోతు భాస్కర్‌నాయక్ పిలుపుమేరకు గోరుగుట్ట తండా గ్రామపంచాయతీ నుండి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో ఈ సభలో పాల్గొన్నారు.

పంట అవశేషాలపై అవగాహన



నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని బయ్యారం గ్రామంలో పరసా రవి కోసిన వరి పొలంలో మండల వ్యవసాయ అధికారి బానోతు రాంజీ, వ్యవసాయ విస్తరణ అధికారులు సందర్శించి రైతులకు పంట అవశేషాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు వరి, మొక్కజొన్న పంట అవశేషా లను కాల్చొద్దని, కాల్చితే కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. పంటలకు ఉపయోగపడే భూమి పై పొరలో ఉండే కోట్లాను కోట్ల సూక్ష్మజీవులు కాలిపోతాయని, వాతావరణం కాలుష్యం ఏర్పడుతుందని, సూక్ష్మజీవులతో పాటు కర్బనం, మరియు వివిధ రకాల బయోమాస్, పోషక విలువలు చనిపోతాయని తెలిపారు. అదే విధంగా పంట అవశేషాలు కుళ్లింప చేయడం వలన కలిగే లాభాల గురించి వివరించారు. సూక్ష్మజీవులు కొన్ని రకాల పోషకాలు తయారు చేయడంలో ప్రధాన భూమిక పోషిస్తాయని, ఎకరానికి 50 కేజీల ఎస్-ఎస్‌పీ, 10 నుంచి 15 కేజీల యూరియా మొక్కజొన్న, వరి పంట కోసిన తర్వాత కొయ్య కాల మీద చల్లాలని, నీరు తడిచి డికంపోజింగ్ వేగవంతం చేయాలని, దాని తర్వాత పంట అవశేషాలను రోటవేటర్ తో మట్టిలో కలియదున్నాలని సూచించారు. ఈవిధంగా పోషకాలు భూమిలో విడుదలవుతాయని, 20 నుంచి 30 రోజుల్లో కొయ్య కాలు అవశేషాలు పూర్తిగా కుళ్ళిపోతాయని, పూర్తిగా కుళ్లిపోయిన తర్వాత పోషకాలు అందుబాటులోకి రావడం జరుగుతుందన్నారు. తద్వారా ఫాస్ఫరస్, సల్ఫర్ పంటలకు ఉపయోగకరంగా మారుతాయని, మట్టిలో జీవసత్యం పెరిగి ఉత్పాదకత పెరుగుతుందని, రసాయన ఎరువుల పంట అవశేషాలు వాడకం తగ్గుతుందని, పంట విశేషాలు దహనాన్ని తగ్గించడం ద్వారా కాలుష్యం తగ్గుతుందదన్నారు. ఉదాహరణకు వాతావరణంలో ఉండే నైట్రోజన్ 78 శాతం నైట్రోజన్ని గాలి ద్వారా పత్ర హరితం ద్వారా తీసుకొని కొన్ని రకాల పంటల వేర్లలో నైట్రోజన్ ని బోడిపిల్ల రూపంలో తయారు చేసుకొని భూమికి అందిస్తుందని, రైతు సోదరులు అందరూ భవిష్యత్ తరాల గురించి ఆలోచించి సారవంతమైన భూమిని, కాలుష్య రహిత వాతావరణాన్ని అందిస్తారని చిరు ప్రయత్నంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.

గిరిజనుల అక్రమ అరెస్టులను ఆపాలి

లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ గిరిజన సెల్ ఖండన

నవతెలంగాణ -మరిపెడ



వికారాబాద్ జిల్లాలో ఫార్మసీ కంపెనీ పేరుతో గిరిజనుల భూములను బలవంతంగా లాక్కోవడం అన్యాయమని గిరిజన విభాగం మరిపెడ మండల నాయకులు కాలు నాయక్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ గిరిజన విభాగం నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కాలు నాయక్ మాట్లాడుతూ 1375 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించిందని తెలిపారు. అందులో 600 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా మిగిలిన 600 ఎకరాల భూమిని రైతుల ప్రమేయం లేకుండానే బలవంతంగా గిరిజనుల భూములను లాక్కుంటుందని ఆయన ఆరోపించారు. రైతుల ప్రమేయం లేకుండానే దౌర్జన్యంగా గుంజుకోవడం దుర్మార్గమైన చర్య అని దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. విచారణ కోసం వెళ్లిన అధికారులను అడ్డగించినందుకు ప్రభుత్వం గిరిజనులపై కక్షపూరితమైన చర్యలకు తీసుకోవడం సరైంది కాదన్నారు. గిరిజనులకు సంఘీభావంగా అండగా నిలుస్తున్న గిరిజన సంఘాలు దళిత సంఘాలు సామాజిక వ్యక్తులపై పోలీసులు అక్రమ కేసులు పెట్టడం విడ్డూరమనాౖరు. 300 గిరిజనులతో బలవంతంగా సంతకాలు తీసుకున్నట్లు వారు ఆరోపించారు. ఈచర్య తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. లగచర్లలో జరుగుతున్న వాస్తవాలను బయటపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులను ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ గిరిజన విభాగం నాయకులు తేజావత్ రవీందర్‌నాయక్, అజ్మీర హరినాయక్, పానుగోత్ వెంకన్న, గూగులోత్ లాల్ సింగ్, నారాయణ నాయక్, బాలాజీ నాయక్, రెడ్డి, బోడ కిషన్‌నాయక్, గణేష్ నాయక్, హతీరామ్ నాయక్, రెడ్యానాయక్, పాండు నాయక్, హరినాయక్, ప్రవీణ్ నాయక్, తదితరులు ఉన్నారు.

దివ్యాంగులకు ఆటల పోటీలు

నవతెలంగాణ-మహబూబాబాద్

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం- 2024 పురస్కరించుకొని దివ్యాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలు ఈనెల 23న ఎన్‌టీఆర్ స్టేడియం మహబూబాబాద్ నందు దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె.శిరీష తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగే ఆటల పోటీలలో పాల్గొనే దివ్యాంగులు జూనియర్ విభాగం వయస్సు వారు 10-17 సంవత్సరాలు, సీనియర్ విభాగంలో 18-54 సంవత్సరాలు వారికి షాట్‌పుట్, చెస్, క్యారమ్ పోటీలు, బాల బాలికలకు విడివిడిగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ఈపోటీలలో స్పెషల్ స్కూల్ పిల్లలు, దివ్యాంగులు పాల్గొని జిల్లా స్థాయి ఆటల పోటీలను దిగ్విజయం చేయవలసిందిగా కోరారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో ఉన్న వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపబడునని తెలిపారు. మరిన్ని 9133415312 మొబైల్ నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో సేయింట్‌జాన్స్ విద్యార్థులకు తృతీయస్థానం..

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలంలోని సేయింట్ జాన్స్ హైస్కూల్‌కు నెట్ బాల్ ఈ నెల 8.9.10 తేదీల్లో నిర్మల్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీల్లో తతీయ స్థానంలో దక్కించుకున్న సేయింట్ జాన్స్ హై స్కూల్ విద్యార్థినిలు కె.పవిత్ర, పి.వర్షిణి, ఆర్.రక్షిత, నందినిలకు, సెయింట్ జాన్స్ హై స్కూల్ ఫాథర్, శ్రావణ్ కుమార్ రెడ్డి, బ్రాంజ్ మెడల్‌తో వాళ్ళ ప్రతిభను గుర్తించి వారిని సత్కరించారు.ఈకార్యక్రమంలో ఫాథర్ వినయ్ కుమార్,షో రెడ్డి, లాల్ బహదూర్, పీఈటీలు వెంకటేశ్వర్లు.రాంజీ తదితరులు పాల్గొన్నారు.

సెట్-2024లో క్వాలిఫై అయిన కూటికంటి మధు

నవతెలంగాణ-ఇనుగుర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం-2024 సంవత్సరం సెప్టెంబర్ లో నిర్వహించిన సెట్ (స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్) పరీక్ష ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. ఈఫలితాలలో మండల కేంద్రానికి చెందిన కూటికంటి మధు కెమిస్ట్రీ సబ్జెక్టులో అర్హత సాధించాడు. కెమిస్ట్రీ విభాగం పరీక్షలో 2727 అభ్యర్థులు నమోదు చేసుకోగా 2211 మంది ఉత్తీర్ణత సాధిస్తే రాష్ట్రవ్యాప్తంగా 130 మందిని మాత్రమే అర్హులయ్యారు. అందులో నుండి మధు 5.88 శాతంతో క్వాలీఫై అయ్యాడు.

చిన్ననాటి స్నేహితునికి చేయూత

రూ:30 వేల ఆర్థిక సాయం అందజేత..

నవతెలంగాణ -మరిపెడ



కిడ్నీ సమస్యతో బాధ పడుతూ ఆరోగ్యపరంగా, ఆర్థికంగా చితికిపోయిన చిన్న నాటి స్నేహితుడిని చూసి చలించిపోయిన చిన్ననాటి మిత్రులు వెన్నుదన్నుగా నిలిచారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తాళ్లఊకల్ గ్రామానికి చెందిన పుల్లూరు దేవయ్య మంగళవారం కలుసుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా షుగర్, బీపీ సమస్యతో బాధపడుతున్నాడు. ఇటీవల దానికి తోడు కిడ్నీ సమస్యలతో తోడు కావడంతో వారానికి ఐదుసార్లు డయాలసిస్ చేస్తే తప్ప మనుగడా కొనసాగించాలేని పరిస్థితి ఉంది. నిరుపేద అయిన పుల్లూరి దేవయ్య కుటుంబ పోషణ చేస్తూ మెరుగైన వైద్యం చేయించుకోలేని పరిస్థితులలో ఖమ్మంలోని ప్రభుత్వ దావఖానలో డయాలసిస్ చేయించుకుంటూ వైద్యం పొందుతున్నాడు. ఈక్రమంలో దేవయ్య ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని మిత్రులు చలించి పోయారు. ఈ నేపథ్యంలో చిన్ననాటి స్నేహితులు మరిపెడ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న 1987- 88 ఎస్ఎస్‌సీ బ్యాచ్ క్లాస్‌మెంట్స్ స్పందించి అందరూ కలిసి రూ:30 వేల నగదును దేవయ్య ఇంటికి వెళ్లి అందజేశారు.అండగా ఉంటామని అధైర్య పడద్దని భరోసా కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితుడు కష్టాలలో ఉంటే చూసి తట్టుకోలేకపోయామని తమకు తోచిన విధంగా సాయం చేస్తున్నామని, స్నేహాన్ని మించినది ఏదీ లేదని జీవితాంతం తోడు ఉండేది స్నేహితులు మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కార్లపాటి మధు, గోంద్రాల అంబరీష, వేరమారెడ్డి కరుణాకర్ రెడ్డి, నాతి కష్ణ, అనంతగిరి శ్రీను, ఉరుకొండ శ్రీనివాస్, మహమ్మద్ బషీద్ ఖాన్, మచ్చ శ్రీనివాస్, శీలమంతుల కోటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-బయ్యారం:

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో గల స్వర్గీయ ఇందిరా గాంధీ విగ్రహం వద్ద 117 వ జయంతి సందర్భంగా పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, సొసైటి చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ములుకూరి వీరారెడ్డి, కొండ్రెడ్డి సోమిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, సత్తిరెడ్డి, బోడ రమేష్, దాసరి శ్రీధర్, భూక్యా రవి, రావుల విష్ణు, రామారావు, తాటి జనార్ధన్, కత్తి రాధాకృష్ణ, చల్ల గోవర్ధన్, బండి యాదగిరి, దోమకొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు:

గరీబీ హటావో నినాదంతో దివంగత ప్రధాని ఇందిరాగాంధీ పేదరిక నిర్మూలన కృషి చేశారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి కాంగ్రెస్ నాయకులు ఘన నివాళి అర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మెరుగు మల్లేశంగౌడ్, కిషన్‌యాదవ్, ముద్దసాని సురేష్, వెంకన్న యాదవ్, వెలుగు మహేశ్వరి, బిజ్జాల అనిల్, యశోద తదితరులు పాల్గొన్నారు.

గార్ల:

సంక్షేమం, అభివృద్ధికి మారుపేరుగా నిలిచి అణగారిన వర్గాల ప్రజలకు ఆదర్శ వంతమైన పాలన మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అందించారని మండల కాంగ్రెస్ నాయకులు ధనియాకుల రామారావు అన్నారు. ఇందిరా గాంధీ జయంతిని మంగళవారం స్థానిక నెహ్రూ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి రామారావు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎడ్ల అప్పయ్య, వి.సుందర్, గంగావత్ రామ్‌సింగ్, యాకుబ్ పాషా, వై.రాజశేఖర్, బిరాంసింగ్, శ్రీనివాస్, పర్తియా, బాబు హరి, అశోక్, నరసింహారావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి:

భారతదేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అని కాంగ్రెస్ నేతలు కొనియాడారు. మంగళవారం ఇందిరా గాంధీ 107వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి టౌన్ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు బైరు అశోక్, చిన్నాల కట్టయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్, టౌన్ ఉపాధ్యక్షుడు దేవులపల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శి వల్లముల మురళి, మాజీ ఎంపీటీసీ మీటు నాయక్, గంజి రవీందర్ రెడ్డి, బేత మల్ల వెంకటసోములు, నాగేల్లి సుధీర్, బండి వెంకన్న, నదునూరి ప్రశాంత్, కొట్టం చరణ్, వెంకన్న, కొమురయ్య, వెంకటేశ్వర్లు, అంజి, ఐలయ్య గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిర గాంధీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి దినోత్సవాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట మండలం నల్లబెల్లి కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డే నారాయణ భిక్షపతి, పుల్లయ్య, సోమయ్య , మరిపట్ల సందీప్ , రాకేష్, శ్రీనివాస్, స్వామి, బాబు తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ:

భారతరత్న, భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో నెక్కొండలోని ఇందిరాగాంధీ విగ్రహానికి టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కి అశోక్‌లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, లావుడ్యా తిరుమల్, సాయిక్రిష్ణ, చెన్నకేశవులు, పాపిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, గణేష్, వీరస్వామి, శ్రీకాంత్‌నాయక్, వరుణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.53 వేల వెటర్నరీ డ్రగ్స్ సీజ్

ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన వైనం

గుర్తించి సీజ్ చేసిన డ్రగ్ ఇన్స్‌పెక్టర్ ఉమారాణి

తానంచర్లలో వెలుగు చూసిన వైనం

నవతెలంగాణ- మరిపెడ



ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు రూ.53వేల విలువ గల పశువుల మందులు (వెటర్నరీ డ్రగ్స్) సీజ్ చేశారు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచర్ల గ్రామంలో మంగళవారం వెలుగు చూసిన వైనం నెలకొంది. డ్రగ్ ఇన్స్‌పెక్టర్ కథనం ప్రకారం గతంలో మరిపెడ మండలంలో పశువైద్యాధికారిగా నిమ్మాని కోటయ్య విధులు నిర్వహించి రిటైర్మెంట్ అయ్యాడు. అదే విశ్రాంత ఉద్యోగి అయిన కోటయ్య వరంగల్ నుంచి వచ్చి మండలంలోని తానంచర్ల, తాళ్లఊకల్, గిరిజన తండాల్లో పశువులకు వైద్యం చేస్తున్నాడు. ఈక్రమంలో వెటర్నరీ డ్రగ్స్ పెద్ద మొత్తంలో తెచ్చి తానంచర్ల గ్రామంలోని రాంరెడ్డి అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచాడు. సమాచారం మేరకు సదరు వ్యక్తి ఇంట్లో తనిఖీలు చేయగా పశువులకు చెందిన 13 డ్రగ్స్ బాక్స్‌లు ఫిజిషియన్ శాంపిల్స్-3, ప్రభుత్వానికి చెందిన శాంపిల్స్-3, ఎక్స్‌పేర్ అయిన-1 లభించాయి. వీటి విలువ సుమారు రూ.53 వేలు ఉంటుంది. కోటయ్య అనే విశ్రాంత పశు వైద్యాధికారి ఈ డ్రగ్స్‌ను ఎలాంటి లైసెన్స్ లేకుండా కొంత కాలంగా విక్రయిస్తున్నాట్లు గుర్తించి సీజ్ చేసినట్లు మహబూబాబాద్ జిల్లా డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్ ఉమారాణి తెలిపారు. ఈ తనిఖీల్లో ఖమ్మం డ్రగ్ ఇన్స్‌పెక్టర్ అనిల్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

విభజన హామీలను అమలు చేయాలి

సీపీఐ మరిపెడ మండల కార్యదర్శి మారాగాని బాలకృష్ణ

నవతెలంగాణ -మరిపెడ



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విభజన హామీలను అమలు చేయాలని ఈ నేపథ్యంలో బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని నిర్మించాలని సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరిపెడ మండల కేంద్రంలో స్థానిక సీపీఐ పార్టీ ఆఫీస్ ఆవరణంలో మంగళవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టం శ్రీకృష్ణ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారంగా బయ్యారంలో ఉక్కు కర్మాగారాన్ని నిర్మిస్తామని, 2014 ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్,కాంగ్రెస్ వాగ్దానాలు చేశాయని, హామీలను అమలు చేయకుండా కేంద్రంలో బిజెపి పదేళ్ల కాలంలో బీఆర్ఎస్, మరో సంవత్సరం కాలంగా కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టిందన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్న కమ్యూనిస్టులను ఆదరించాలని, వారిని ప్రజాప్రతినిధులుగా గెలిపించాలని కోరారు. హామీల అమలు వాగ్దానాలు నెరవేర్చని కాంగ్రెస్ విజయోత్సవ సభ జరుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఎండీ.అబ్దుల్ రషీద్, వీరేందర్, మల్లపాక యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

వరి కొయ్యలను కాల్చడం వలన నేలకు ముప్పు

నవతెలంగాణ-గార్ల:

ఎట్టి పరిస్థితి లోను వరి కోత అనంతరం వరి కొయ్యలను కాల్చవద్దని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. పట్టణ సమీపంలో ఉన్న వరి పంటలను మంగళవారం పరిశీలించి రైతులతో మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చడం వలన వాతావరణ కాలుష్యం పెరుగుతుందని, విపరీత మైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుందని చెప్పారు. ఈకార్యక్రమం లో ఎఈవో కిరణ్,రైతులు పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఇనుగుర్తి



ఈనెల 21న ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాష్, జిల్లా నాయకుల ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు మల్లం యాకయ్య ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని కోమటిపల్లి గ్రామంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో కోమటిపల్లి గ్రామ అధ్యక్షుడు నీలంగుడి వెంకన్న, మాజీ సర్పంచ్ నీలం యాకయ్య, అల్లి లక్ష్మీనారాయణ, నీలం చిన్న ఉప్పలయ్య, ఒరా శ్రీను, బుల్లబోయిన వెంకన్న, నీలం ఉప్పలయ్య, పిట్టల రవి, జినుకల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ సభకు తరలిన నాయకులు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

హనుమకొండలో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ సభకు మండలంలోని వెలికట్ట గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. విజయోత్సవ సభకు వెళ్లే వాహనాన్ని కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ప్రతి కంఠం దేవేందర్ రాజు, బీసి సెల్ మండల అధ్యక్షుడు ధీకొండ శ్రీనివాస్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నాయకులు కొమ్ము శ్రీనివాస్, బందు సంజీవ, ధీకొండ యాకన్న, కనుకుంట్ల యాకయ్య, కొమ్ము యాకయ్య, చామకూరి ఉప్పలయ్య, ధీకొండ నరసయ్య, మాలోతు యాకు, కొమ్ము యాకయ్య, కొమ్ము ఎల్లయ్య, ధీకొండ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-పెద్దవంగర:

వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ సభ, ఇందిరా మహిళా శక్తి సభకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డీప్యూటీ సీఎం, మంత్రులు హాజరైన సభకు మండలంలోని పలు గ్రామాల నుండి, మహిళలు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో నాయకులు రంగు మురళీగౌడ్, గద్దల ఉప్పలయ్య, ఎండీ.జాను, బండారి వెంకన్న, రామకృష్ణారెడ్డి, దంతాలపల్లి ఉపేందర్, ఉప్పలయ్య, సుంకరి అంజయ్య అనపురం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంప్..

నవతెలంగాణ-బయ్యారం:



మండలంలోని కొత్తపేట, గంధంపల్లి గ్రామ పంచాయతీలలో మంగళవారం జిల్లా ప్రధాన ఆస్పత్రిలోని సంపూర్ణ సురక్ష కేంద్రం, ఐసీటీసీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందని సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ బి.రమేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో విజయలక్ష్మి హాజరై మాట్లాడుతూ ఇలాంటి హెల్త్ క్యాంప్ నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పేదవారికి ఇంకా మెరుగైన వైద్యం అందాలని కోరారు. సంపూర్ణ సురక్ష కేంద్రం యొక్క కరపత్రాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సూపరింటెండెంట్ డైవాందిన్, ఐసిటిసి కౌన్సిలర్ కుసుమా రమేష్, ఎంఎల్‌హెచ్‌పీ పవన్, సెక్రటరీ మహ్మద్ నౌరస్ అలీ, ఎఎన్ఎంలు సరిత, నవీన, ఆశా వర్కర్లు శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.